అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 3-6-2023

సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 9 | సంచిక : 92 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

తెలంగాణ ప్రగతి

ప్రతిరంగంలోనూ యావద్దేశం నివ్వెరపోయేలా ఫలితాలు

దేశానికే దిక్సూచి



- ప్రజా సంక్షేమమే మా ధ్యేయం
- తలసరి ఆదాయం 3.17 లక్షలకు చేరింది
- 5.5 లక్షల కోట్ల నుంచి 12.93 లక్షల కోట్లకు జీఎస్‌డీపీ
- నాలో సత్తువ ఉన్నంతవరకు సర్వతోముఖాభివృద్ధికి శ్రమిస్తా
- దశాబ్ది ఉత్సవాల వేడుకలో సీఎం కేసీఆర్

తెలంగాణ ప్రగతి దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చెప్పారు. తొమ్మిదేండ్ల కాలంలో కరోనాతో దాదాపు మూడేండ్ల కాలం వృథా అయినా ఆరేండ్లల్లోనే ప్రతి రంగంలోనూ యావద్దేశం నివ్వెరపోయేలా ఫలితాలు సాధించామన్నారు. రాష్ట్రం ప్రగతిపథంలో పరుగులు పెడుతున్నదన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడ చూసినా, ఏ నోట విన్నా తెలంగాణ మోడల్ అనే మాట మార్మోగిపోతున్నదని చెప్పారు. రాష్ట్రం చేరుకోవాల్సిన గమ్యాలు, అందుకోవాల్సిన అత్యున్నత శిఖరాలు మరెన్నో ఉన్నాయనీ, ప్రజలందరీ దీవెనలతో తనలో సత్తువ ఉన్నంత వరకూ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి కోసం పరిశ్రమిస్తూనే ఉంటానని ప్రజలకు మాటిచ్చారు.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఏయే రంగాల్లో ధ్వంసం చేయబడిందో ఆ రంగాలన్నింటినీ మళ్లీ చక్కదిద్ది సమాజాన్ని అభివృద్ధి పథకంలో నడిపించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీగా చేపట్టిందని సీఎం కేసీఆర్ వివరించారు. అటు తెలంగాణ ఉద్యమంలోనూ, ఇటు ప్రగతి ప్రయాణంలోనూ ఉద్యోగులు, ప్రజలు ప్రదర్శించిన స్ఫూర్తినీ, అమరుల ఆశయాలను, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని మననం చేసుకోవాల్సిన తరుణం ఆసన్నమైనదన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నేటి నుంచి 21 రోజుల పాటు నిర్వహిస్తున్నామనీ, ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో గల గన్‌పార్కులోని అమరవీరుల స్థూపానికి సీఎం కేసీఆర్ నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో దశాబ్ది ఉత్సవాలను జాతీయ జెండాను ఎగురవేసి ప్రారంభించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మలిదశ ఉద్యమాన్ని, అమరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. తెలంగాణలో జరిగిన ప్రగతి ప్రస్థానాన్ని వివరించారు. సచివాలయం పక్కనే 125 అడుగుల ఎత్తు ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇంకెక్కడి తెలంగాణ అని ప్రజల్లో నిర్వేదం అలుముకున్న సమయంలో ఆ నిర్వేదాన్నీ, నిస్పృహని బద్దలు కొడుతూ 2001లో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపండిందని గుర్తుచేశారు. ఆ ఉద్యమానికి నాయకత్వం వహించే చారిత్రాత్మక పాత్ర తనకు లభించడంతో తన జీవితం ధన్యమైందన్నారు. తమది ఎంప్లాయీ ఫ్రెండ్లీ ప్రభుత్వమన్నారు. ఉద్యోగుల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామనీ, కరోనా కాలంలోనూ గత పీఆర్సీలో 30 శాతం పిట్‌మెంట్ ఇచ్చామన్నారు. అంగన్‌వాడీలు, ఆశాల గౌరవ వేతనాలు పెంచామన్నారు. వీఆర్‌ఏల క్రమబద్ధీకరణ ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పాలనా సంస్కరణలు తీసుకొచ్చామనీ, కొత్తజిల్లాలు, మండలాలు, గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. తెలంగాణకు హరితహారం ద్వారా రాష్ట్రంలో పచ్చదనం 27 శాతానికి పెరిగిందని చెప్పారు. ఐటీరంగంలో అద్భుతమైన ప్రగతి జరిగిందన్నారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి, నిరంతరాయ విద్యుత్, మెరుగైన శాంతిభద్రతలతో అనేక ఐటీ పరిశ్రమలు తెలంగాణకు వస్తున్నాయన్నారు. 2014కు ముందు 3.2 లక్షల మంది ఐటీ ఉద్యోగులుంటే...ఇప్పుడు రాష్ట్రంలో వారి సంఖ్య 8,27,124కి పెరిగిందన్నారు.

సంపదను పెంచుదాం....ప్రజలకు పంచుదాం

'తెలంగాణను పునరన్వేషించుకోవాలి..తెలంగాణను పునర్నిర్మించుకోవాలి' అనే నినాదంతో ముందడుగు వేసి నేడు దేశానికే స్ఫూర్తినిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని సీఎం కేసీఆర్ చెప్పారు. సంపద పెంచుదాం..ప్రజలకు పంచుదాం అనే నినాదం తెలంగాణ సంక్షేమంలో స్వర్ణయుగాన్ని ఆవిష్కరించిందన్నారు. 2014లో తలసరి ఆదాయం రూ.1,24,104 కోట్లుంటే..రాష్ట్రం సాధించిన ప్రగతితో రూ.3,17,115 రూపాయలకు పెరిగిందని వివరించారు. రాష్ట్ర జీఎస్‌డీపీ ...2లో



ఉత్సవాలు సరే.. హామీల మాటేమిటి...?

విభజన అంశాల ఊసెత్తని బీజేపీ

- రైల్వే కోచ్, యూనివర్సిటీల ప్రస్తావనే లేని వైనం
- నిధులు, ఆర్థిక సాయాలపై నోరు మెదపని మంత్రి కిషన్‌రెడ్డి
- రాష్ట్రాన్ని విస్మరించిన 'గోల్కొండ కోట' ఉత్సవాలు


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'పైన పటారం.. లోన లొటారం...' అన్నట్టుగా ఉంది బీజేపీ నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వానికి ధీటుగా హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో ఉత్సవాలను నిర్వహిస్తామంటూ ప్రగల్భాలు పలికిన కమలం పార్టీ...'ఆత్మస్తుతి, పరనింద' అనే టైపులోనే వ్యవహరించింది తప్ప వాటి వల్ల రాష్ట్రానికి, ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంతా తానై అన్నట్టు వ్యవహరించిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోడీనీ, బీజేపీని పొగుడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాన్నీ, ...5లో

లైంగిక వాంఛ తీర్చాలి

మహిళా రెజ్లర్లపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ అనుచిత ప్రవర్తన

- ఛాతీపై చేతులు వేశారు
- కౌగిలించుకునేందుకు ప్రయత్నించారు
- ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు





న్యూఢిల్లీ : తన లైంగిక వాంఛ తీర్చాలంటూ మహిళా రెజ్లర్లపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ ఒత్తిడి చేశారని ఆరోపణలు నమోదయ్యాయి. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై రెండు ఎఫ్ఐఆర్ (ప్రాథమిక సమాచార నివేదిక)లను, పది ఫిర్యాదులను నమోదు చేశారు. రెజ్లర్లతో అసభ్య పదజాలాన్ని ఉపయోగించి సంభాషించడం వంటివి చేసేవారని బాధితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తన లైంగిక వాంఛ తీర్చాలని ఆయన మహిళా రెజ్లర్లను డిమాండ్ చేశారని ఆరోపణలు నమోదు చేశారు. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌లో వీటిని నమోదు చేశారు. బ్రిజ్ భూషణ్ ...5లో



ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదు..

- తెలంగాణ అభివృద్ధి అంటే హైదరాబాద్ అభివృద్ధే కాదు..
- ఫలాలు మారుమూల ప్రాంతాలకు చేరినపుడే సార్థకత : ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గవర్నర్ తమిళిసై

వివరాలు 2లో..

గూడ్స్ రైలును ఢీకొట్టిన కోరమాండల్

- ఏడు బోగీలు బోల్తా...50 మందికిపైగా మృతి
- 350 మందికిపైగా గాయాలు




బాలేశ్వర్: ఒడిశాలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టిన ఘటనలో 50 మందికిపైగా మతిచెందగా.. దాదాపు 350మంది గాయపడినట్టు తెలుస్తున్నది. గాయపడినవారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తు న్నాయి. కోరమాండల్ ...2లో

రాజద్రోహం కొనసాగాల్సిందే

- శిక్ష కూడా పెరగాలి
- లా కమిషన్ రిపోర్టు

న్యూఢిల్లీ : రాజద్రోహాన్ని నేరంగా పరిగణించడం కొనసాగించాలని, అంతేకాకుండా శిక్షా కాలాన్ని మూడేండ్ల నుంచి ఏడేండ్లకు పెంచాలని, అయితే కొన్ని సవరణలు అవసరమని లా కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని సెక్షన్ 124ఏను కొన్ని సవరణలతో కొనసాగించాలని తెలిపింది. విశ్రాంత కర్నాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రితు రాజ్ అవస్థి నేతృత్వంలోని కమిషన్ ఈ సిఫారసు చేసింది.



రాజద్రోహాన్ని నేరంగా పరిగణించే ఐపీసీ సెక్షన్ 124ఏను కొన్ని సవరణలతో కొనసాగించాలని, ఈ సెక్షన్ క్రింద నేరస్థులకు మూడేండ్ల ...5లో

ఎన్నికల కసరత్తు

- తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియ
- ఐదు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కీలక ఆదేశాలు జారీ



న్యూఢిల్లీ : తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రారంభించింది. ఈ మేరకు శుక్రవారం 5 రాష్ట్రాల (తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం)ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ రాష్ట్రాల్లో మూడేండ్లు దాటిన ప్రభుత్వ అధికారులను బదిలీ చేయాలని ...5లో

ఎన్‌ఈపీకి కర్నాటక చెల్లుచీటీ?



బెంగళూరు : కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యా విధానాన్ని (ఎన్‌ఈపీ) రద్దు చేయాలని కర్నాటక ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రానికి ప్రత్యేకంగా విద్యా విధానాన్ని రూపొందించాలని భావిస్తోంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకంగా విద్యా విధానాన్ని రూపొందిస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చామని గుర్తు చేశారు. 'నాగపూర్ విద్యా విధానం' తమకు అవసరం లేదని చెప్పారు. దీనిపై కూలంకషంగా చర్చిస్తామని తెలిపారు. నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ కార్యాలయం స్ఫూర్తితో కేంద్రం విద్యా విధానాన్ని రూపొందించిందని విమర్శించారు. పలు విద్యా సంస్థలు ఉన్న తనకే ఎన్‌ఈపీ ...5లో

వెలుగు జిలుగుల తెలంగాణ

విద్యుత్ సరఫరాలో నెంబర్‌వన్... 18,453 మెగావాట్లకు పెరిగిన విద్యుత్ స్థాపిత సామర్థ్యం



- 5,741 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి
- మరో మూడేండ్లలో అదనంగా 12,677 మెగావాట్లు
- కేంద్ర ప్రభుత్వం కుట్రలను, విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించాం
- తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణతో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో గణనీయమైన పురోగాభివృద్ధి సాధించిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ విలేకరి ఎస్‌కె.జహంగీర్‌కు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్ర విభజన తర్వాత నుంచి వెలుగు జిలుగుల రాష్ట్రంగా తెలంగాణ కీర్తి నేడు దశ దిశలా వ్యాపించిందని అన్నారు. 2014కు ముందు విద్యుత్ కోతలతో సహా రాష్ట్రం అనేక సమస్యలను ఎదుర్కోగా..నేడు మిగులు విద్యుత్ దశకు రాష్ట్రం చేరుకున్నదని అన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగానికి సబ్సిడీ కింద ప్రభుత్వం రూ.36,890 కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 26.96 లక్షల వరకు ఉన్నాయని... దేశంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నది తెలంగాణ రాష్ట్రం ఒక్కటేనని సంతోషం వ్యక్తం చేశారు. కరెంటు కోతలు, పవర్ హాలీడేలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం శాశ్వత ముగింపు ఇచ్చిందని తెలిపారు.

18,453 మెగావాట్లకు పెరిగిన విద్యుత్ స్థాపిత సామర్థ్యం

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను కూడా మెరుగుపర్చిందని జగదీశ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర విభజన నాటికి రాష్ట్రంలో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,778 మెగావాట్లు మాత్రమే ఉండేదని, ఇప్పుడు స్థాపిత సామర్థ్యం 18,453 మెగావాట్లకు పెరిగిందని వెల్లడించారు. ఇప్పుడు 16 వేల మెగావాట్లకు పైగా అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ వేసవిలో 15 వేల మెగావాట్లకు పైగా డిమాండ్ వచ్చినా విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూశామని చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పరిశ్రమలు, కంపెనీలు పూర్తి సామర్థ్యంతో పని చేస్తుండటం వల్ల కార్మికులు నిరంతరం ఉపాధి పొందుతున్నారని అన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలను మెరుగుపర్చడం కోసం ప్రభుత్వం ...5లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదు..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. హైదరాబాద్ ఒక్కటే అభివృద్ధి చెందితే రాష్ట్రమంతా అభివృద్ధి చెందినట్టు కాదని స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు మారుమూల ప్రాంతాల ప్రజలకు దక్కినప్పుడే నిజమైన సార్థకత అని అన్నారు. రాష్ట్రావిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాజ్ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. అదే సమయంలో ఆమె జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం గవర్నర్ మాట్లాడుతూ కొంత మంది ఉన్నత పదవుల్లో ఉన్న వారు అభివద్ధి చెందితే అది అందరూ అభివృద్ధి చెందినట్టుగా భావించలేమని తెలిపారు. రాష్ట్రం ఏర్పడి పదేండ్లు అయిన రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ వారికి శుభాకాంక్షలు తెలిపారు. స్ఫూర్తిదాయక పోరాటానికి తెలంగాణ పోరాటం ప్రతిరూపమనీ, పూర్తిగా అహింసాయుతంగా ఉద్యమం జరిగిందని గుర్తుచేశారు. అన్ని రంగాల్లో తెలంగాణ ఎదగాలనీ, స్వరాష్ట్ర ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటూ విద్యార్థులు, యువకులతో పాటు ఎందరో ఆత్మబలిదానాలు చేశారని స్మరించుకున్నారు. 1969 తొలి దశ ఉద్యమంలో 300 మందికిపైగా ప్రాణాలర్పిస్తే, తుది దశ ఉద్యమంలో 85 లక్షల కుటుంబాల్లో ప్రతి ఒక్కరు పాల్గొన్నారని తెలిపారు. విదేశాల్లో ఉన్న తెలంగాణ వారు సైతం పాల్గొన్న అద్భుత ఉద్యమమంటూ అభివర్ణించారు. హైదరాబాద్ ఐటీ, లైఫ్‌సైన్సెస్ తదితర రంగాల్లో సహజసిద్ధంగా ఎదిగి అంతర్జాతీయ నగరంగా పేరుగాంచిందని తెలిపారు. ఇక్కడి నీళ్లు, నియామకాలు, నిధులు తెలంగాణ వారికే చెందాలని ఉద్యమించారనీ, కానీ అది పూర్తిగా నెరవేర లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం అంతర్జాతీయంగా ఉన్న ప్రవాస తెలంగాణీయులు మరింత చురుగ్గా భాగస్వాములు కావాలని ఆమె కోరారు. విద్యారంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు జీ-20, వై-20 వంటి కార్యక్రమాలను ఉపయోగించుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమగ్ర, సమతుల్య అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. జై తెలంగాణ ఒక నినాదం మాత్రమే కాదనీ, అది ఒక ఆత్మగౌరవ నినాదమంటూ అమరవీరులకు జోహార్లు తెలిపారు.

నా జీవితం ప్రజలకు అంకితం

తన జీవితంలోని ప్రతి నిమిషం ప్రజల కోసమేనని గవర్నర్ స్పష్టం చేశారు. తెలంగాణకు గవర్నర్‌గా రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ప్రజల పురోగతిలో తన పాత్ర కూడా ఉందని గుర్తుచేశారు. తాను ప్రజలతో ఉన్నాననీ, ప్రజలు తనతో ఉన్నారని గవర్నర్ తెలిపారు.వేడుకల సందర్భంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ విద్యార్థులతో కలిసి కొంత సేపు నృత్యం చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్రాంచీలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 1969 తెలంగాణ ఉద్యమకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్జున్ మిశ్రా, ఏపీవీఎస్ శర్మ, ఎ.కె.మొహంతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రగతి దేశానికే దిక్సూచి

(మొదటిపేజీ తరువాయి)

విలువ రూ.5,05,849 కోట్ల నుంచి 12,93,469 కోట్లకు చేరిందని సగర్వంగా చెప్పారు. రాష్ట్రంలో 155 శాతం వృద్ధిరేటు నమోదైందన్నారు. ఈ రోజు రాష్ట్రంలో కరెంటు కోతలు లేవనీ, వరి కోతలే కనిపిస్తున్నాయని అన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని వెల్లడించారు. ఎత్తిపోతలతో తరలించిన నదీజలాలతో తెలంగాణ బీడు భూములన్నీ తరిభూములయ్యాయని చెప్పారు. మిషన్ కాకతీయతో చెరువులకు మళ్లీ జల వచ్చిందనీ, మిషన్ భగీరథతో తాగునీటి వ్యథలకు చరమగీతం పాడామని వివరించారు. వృత్తిపనుల వారికి ఆర్థిక ప్రేరణ ఇవ్వడంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పరిపుష్టి చేకూరిందని తెలిపారు.

పోడు భూములకూ పట్టాలు, రైతుబంధు

దశాబ్ది వేడుకల వేళ ఈ నెల 24 నుంచి ఆదివాసీ, గిరిజనులకు పోడు పట్టాలను అందజేస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు. అటవీ భూములపై ఆధారపడిన 1.50 లక్షల మంది ఆదివాసీ, గిరిజనులకు నాలుగు లక్షల ఎకరాల పోడు భూములపై యాజమాన్య హక్కులు కల్పించబోతున్నామని ప్రకటించారు. ఆ భూములకు రైతు బంధు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతున్నదన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు...జూలైలో గృహలక్ష్మి పథకం

రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే సేకరించి ఉన్న ప్రభుత్వ భూముల్లో దశాబ్ది వేడుకల్లో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాల పంపిణీ చేపట్టనున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించారు. సొంత స్థలముండి ఇండ్లు కట్టుకోలేని పేదలకు గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షల ఆర్థికసహాయాన్ని ప్రభుత్వం నుంచి అందిస్తామనీ, ఆ పథకాన్ని జూలైలో ప్రారంభిస్తామని ప్రకటించారు. అయితే, ఆ సహాయాన్ని మూడు దశల్లో ఇస్తామని తెలిపారు. పేదలకు ఉచితంగా రెండు పడకల గదుల ఇండ్లను నిర్మించి ఇచ్చే పథకం దేశంలో మరెక్కడా లేదన్నారు. పేదలకు గృహనిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అనీ, దాన్ని కొనసాగిస్తామని నొక్కి చెప్పారు.

వృత్తిపనుల వారికి ఆర్థిక ప్రేరణ..
రెండో విడత గొర్రెల పంపిణీ

దశాబ్ది వేడుకల్లో బీసీ కుల వృత్తుల కుటుంబాలకు ఆర్థిక సహాయం కింద రూ.లక్ష సాయం చేస్తామని సీఎం కేసీఆర్ తెలిపారు. రజక, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, కుమ్మరి, మేదరి కుటుంబాలకు దీనివల్ల ప్రయోజనం చేకూరుతుందన్నారు. అదే విధంగా గొల్లకురుమలకు రెండో విడతలో భాగంగా రూ.5 వేల కోట్లతో 3.38 లక్షల మందికి గొర్రెల పంపిణీ చేస్తామని మరోమారు చెప్పారు.

ఉద్యమంలా దళితబంధు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బోధనలే శిరోధార్యంగా భావించిన రాష్ట్ర ప్రభుత్వం దళితులు స్వశక్తితో, స్వావలంబనతో జీవించాలన్న ఆశయంతో విప్లవాత్మకమైన దళిత బంధు పథకం తీసుకొచ్చామని సీఎం కేసీఆర్ అన్నారు. 118 నియోజకవర్గాల్లో 1.30 లక్షల మందికి దళిత బంధు పథకం అందిస్తున్నామని వివరించారు. విదేశాల్లో చదివే దళిత విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. దళితుల గృహఅవసరాల కోసం 101 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు.

ఇంటింటికీ సురక్షిత తాగునీటి సరఫరా ఒక్క తెలంగాణలోనే

ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా నూటికి నూరు శాతం గృహాలకు నల్లాల ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని సీఎం కేసీఆర్ నొక్కి చెప్పారు. ఇంటింటికీ నీళ్లివ్వకపోతే ఓట్లు అడగనని తొలినాళ్లలోనే ప్రతిజ్ఞ చేసి దాన్ని నిలబెట్టుకున్నానన్నారు. ఒక్క తెలంగాణలోనే 99.95 శాతం నల్లా నీళ్లలో కలుషిత కారకాలు లేవని కేంద్ర జలశక్తి శాఖ 'వాటర్ క్వాలిటీ ఇన్ఫర్మేషన్ నివేదిక' ద్వారా చెప్పడం గర్వకారణంగా ఉందనీ, నేషనల్ వాటర్ మిషన్ అవార్డు, జల్‌జీవన్ అవార్డులతో సహా అనేక ప్రశంసలు మిషన్ భగీరథకు దక్కాయన్నారు.

ఆశ్చర్యపోయేలా స్థానికసంస్థల అభివృద్ధి

నేడు తెలంగాణ గ్రామాలను చూసిన వారెవ్వరైనా ఇవి ఒకప్పటి గ్రామాలేనా? ఎంతలో ఎంత మార్పు? అని ఆశ్చర్యపోయేలా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరిగిందని సీఎం కేసీఆర్ చెప్పారు. ప్రతి ఊరికీ పంచాయతీ కార్యదర్శిని నియమించామన్నారు. పల్లెప్రగతి ద్వారా గ్రామాల్లోని అన్ని సమస్యలనూ పరిష్కరిస్తున్నామని చెప్పారు. 12,769 గ్రామాలుంటే అన్నింటినీ ఓడీఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చిదిద్ది దేశంలోనే టాప్ ర్యాంకును మన రాష్ట్రం సాధించిందనీ, ఇటీవల జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మన పల్లెలకు 13 జాతీయ అవార్డులు లభించగా సర్పంచులు రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డులు అందుకున్నారని వివరించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2022 అవార్డుల్లో రాష్ట్రంలోని 23 పట్టణ స్థానిక సంస్థలకు అవార్డులు రావడం గొప్ప విషయమన్నారు. నేడు పల్లెలు, పట్టణాలు మౌలిక వసతులతో, పరిశుభ్రతతో, పచ్చదనంతో ఆహ్లాదకరంగా రూపుదిద్దుకున్నాయని చెప్పారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్థానిక ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ విజయం

తెలంగాణ రాష్ట్రమొస్తే అంధకారమవుతుందనీ, తీగల మీద బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని ఎద్దేవా చేసిన వారి అంచనాలను తలక్రిందులు చేశామనీ, అన్ని రంగాలకు 24 గంటల పాటు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ కీర్తి దేశనలుమూలలా వ్యాపించిందని సీఎం కేసీఆర్ వివరించారు. విద్యుత్ రంగాన్ని తీర్చిదిద్దడం కోసం త్రిముఖ వ్యూహాన్ని అనుసరించామని తెలిపారు.

సాగునీటి రంగంలో స్వర్ణయుగం

'తలాపునా పారుతుంది గోదారి..మను చేను, మనచెలుకా ఎడారీ' అని పాటలు పాడుకోవడం ఇంకెన్నాళ్లు అని సాగునీటి రంగంలో సాధించాల్సిన లక్ష్యాలను ఉద్యమ సమయంలో స్పష్టంగా నిర్దేశించుకున్నామనీ, దాన్ని అమల్లో తీసుకొచ్చి నేడు సాగునీటి రంగంలో స్వర్ణయుగం సాధించామని సీఎం కేసీఆర్ చెప్పారు. కాళేశ్వరం పూర్తయిందనీ, ఆ ప్రాజెక్టు నిర్మాణం దేశ చరిత్రలోనే ఒక అపూర్వ ఘట్టమని అన్నారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు 80 శాతానికిపైగా పూర్తయిందని చెప్పారు. అనేక పెండింగ్ ప్రాజెక్టులను వడివడిగా పూర్తిచేసుకునే దిశగా ప్రయాణిస్తున్నామన్నారు. ప్రాజెక్టులపూర్తి, మిషన్ కాకతీయతో చెరువుల పూడిక తీత, కాల్వల ద్వారా చెరువులు నింపడం వంటి చర్యలతో రాష్ట్రంలో భూగర్భజలాలు పెరిగాయన్నారు. గతంలో పొట్టచేతబట్టుకుని వలసెళ్లిన జనం తిరిగి సొంతూర్లకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు పనులు తుది దశకు చేరాయని వివరించారు. రాష్ట్రంలో 75 లక్షలకు సాగునీటి వసతి ఏర్పడిందనీ, రెండు,మూడేండ్లలో మరో 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీనిచ్చారు.

పండుగలా సాగు..భూమి బరువయ్యేలా దిగుబడి

సమైక్యరాష్ట్రంలో తెలంగాణ రైతుబిడ్డది తీరని దు:ఖమనీ, పాలకులు సాయం అందక రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, తెలంగాణ ఏర్పడ్డాక వ్యవసాయ రంగంలో అద్భుత పరివర్తన వచ్చిందన్నారు. సాగు సరిగ్గా సాగాలంటే నీళ్లొక్కటే సరిపోవని గుర్తించే రైతు పెట్టుబడి కష్టాలు తీర్చేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చామని వివరించారు. 65 లక్షల మంది ఖాతాలో 65వేల కోట్ల రూపాయలకుపైగానగదు జమచేయడం ఎవరైనా ఊహిస్తారా? అని అడిగారు. రైతుబంధు పథకం కేంద్ర పాలకుల కండ్ల సైతం తెరిపించిందన్నారు. ఏ కారణంచేతనైనా రైతు మరణిస్తే ఆదుకునేందుకు తీసుకొచ్చిన రైతుబీమా పథకం కింద బాధిత కుటుంబాలకు పదిరోజుల్లోపే రూ.5 లక్షల రూపాయలు అందజేస్తున్నామని తెలిపారు. ఏడువేల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఊర్లలోనే పంటను మద్దతు ధరతో కొంటున్నామని చెప్పారు. కేంద్రం నిరాకరించినా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కోటీ 21 లక్షల కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు.

ప్రజాసంక్షేమే పరమావధిగా..

రాష్ట్రంలో ప్రజాసంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నామని సీఎం కేసీఆర్ చెప్పారు. గురుకుల విద్యలో తెలంగాణకు సాటిరాగల రాష్ట్రమే లేదన్నారు. తొమ్మిదేండ్లలో 1002 గురుకుల జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో 5.59 లక్షల మంది విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా నాణ్యమైన వసతులతో విద్యను అందిస్తున్నామన్నారు. అంపశయ్యమీద ఉన్న ఆరోగ్యరంగాన్ని గాడిలో పెట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూస్తున్నామన్నారు. హైదరాబాద్ చుట్టూ నాలుగు కార్పొరేట్ స్థాయి ఆస్పత్రులను కడుతున్నామని తెలిపారు. నిమ్స్, వరంగల్ ఆస్పత్రులను విస్తరిస్తున్నా మన్నారు. బస్తీదవాఖాలను తీసుకొచ్చామన్నారు. మెరుగైన వసతుల కారణంగా ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల రేటు 30 శాతం నుంచి 62 శాతానికి పెరిగిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఆసరా పింఛన్లను రూ.200 నుంచి రూ.2,016కి పెంచామన్నారు. రాష్ట్రంలో ఆసరా ద్వారా 44లక్షలకుపైగా లబ్ధిపొందుతున్నారని వివరించారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లీలకు సహాయం కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా 11వేల కోట్ల రూపాయలను ఖర్చుచేశామని తెలిపారు. చేనేత కార్మికులకు చేనేత మిత్ర పథకం ద్వారా నూలు, రంగులపై 40 శాతం సబ్సిడీ ఇస్తున్నామని వివరించారు. వారికి పావల వడ్డీకే రుణాలిస్తున్నామని చెప్పారు. వారికి లక్ష రూపాయల వరకకు రుణమాఫీ చేశామన్నారు. నేతలకు మరింత ఉపాధి చూపెట్టేలా బతుకమ్మ చీరల తయారీని వారికే అప్పగిస్తున్నామన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.500 కోట్లు ఖర్చుచేశామని తెలిపారు. గీతకార్మికులకు చెట్ల పన్నును రద్దుచేశామనీ, వైన్‌షాపుల్లో 15 శాతం రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. గీతకార్మికులకు పింఛన్ల కింద ఇప్పటిదాకా రూ.800 కోట్లను ప్రభుత్వం అందించిందన్నారు. మైనార్టీలు, బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఎంతో చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్, ఎంపీలు కె.కేశవరావు, జోగినపల్లి సంతోష్ కుమార్, నామా నాగేశ్వర్ రావు, దీవకొండ దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, బడుగులు లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్సీలు కవిత, శేరి సుభాష్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, గోరేటి వెంకన్న రవీందర్ రావు, విఠల్, పాడి కౌశిక్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, వివేకానంద గౌడ్, ఎల్విస్ స్టీవెన్ సన్, ప్రభుత్వ సలహాదారులు ఏకేఖాన్, రాజీవ్ శర్మ అనురాగ్ శర్మ, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు సోమేష్ కుమార్, సీఎం సెక్రటరీలు స్మితా సభర్వాల్, భూపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఆకుల లలిత, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పోరేషన్ల ఛైర్మన్లు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పలువురు అధికారులు, ప్రముఖ క్రీడాకారిణి సానియా మీర్జా, సీఎం మనవడు హిమాన్షు తదితరులు పాల్గొన్నారు.

గూడ్స్ రైలును ఢీకొట్టిన కోరమాండల్

(మొదటిపేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్ కోల్‌కతాలోని షాలిమార్ నుంచి చెన్నై వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బాలేశ్వర్ జిల్లా బహనాగ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో ఏడు బోగీలు బోల్తా పడ్డాయి. సహాయక సిబ్బంది క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రులకు తరలిస్తున్నారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు సహాయ సిబ్బంది శ్రమిస్తున్నారు. దాదాపు రాత్రి 7.15 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ఘటనపై ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ విచారం వ్యక్తంచేశారు. ఈ ఘటన చాలా విషాదకరమన్నారు.

శనివారం ఉదయం ఘటనా స్థలానికి వెళ్లనున్నట్టు తెలిపారు. క్షతగాత్రులను తరలించేందుకు పెద్ద సంఖ్యలో అంబులెన్స్‌లను తరలించారు. బాలేశ్వర్‌లో ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌ను రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. బాధితుల సమాచారం కోసం ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ నంబర్ 06782262286కు ఫోన్ చేయాలని అధికారులు తెలిపారు. సహాయక చర్యలను మరింత ముమ్మరం చేసేందుకు మూడు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు, నాలుగు రాష్ట్ర సహాయక బందాలను రంగంలోకి దించారు. దాదాపు 60 అంబులెన్సులను ఘటనా స్థలానికి తరలించినట్టు సమాచారం. అలాగే, బాలేశ్వర్‌లోని వైద్య కళాశాలలు, ఆస్పత్రులను అధికారులు అప్రమత్తం చేశారు.

ప్రజల జీవితాల్లో మార్పు కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు కాంగ్రెస్‌తోనే సాధ్యమని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ చెప్పారు. తొమ్మిదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజల బాధలు తీరలేదని చెప్పారు. ప్రజలకు అభివృద్ధి ఫలాలు దక్కాలంటే, కాంగ్రెస్ రావడం అనివార్యమని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల బాధ అర్థం చేసుకున్న సోనియాకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ప్రకటించారు. తెలంగాణ ప్రజలను అందరూ మోసం చేశారనీ, వారి సమస్య ఎవరూ వినలేదన్నారు. సోనియా మాత్రమే తెలంగాణ ప్రజలను అర్థం చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన మీరాకుమార్... శుక్రవారం గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా జై తెలంగాణ అంటూ నినదించారు. అక్కడి నుంచి బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత నిజాం కళాశాల మీదుగా మోహింజాయ్ మార్కెట్ నుంచి గాంధీభవన్‌కు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని మీరాకుమార్ ప్రారంభించారు. అనంతరం టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మీరాకుమార్ మాట్లాడారు. తెలంగాణ ప్రజల బాధలు చూసి రాష్ట్ర ఏర్పాటు చేశామన్నారు. రాజ్యాంగ పరిధిలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిదేండ్ల గడిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పరిస్థితులు మారనందుకు బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి కాస్త పక్కకి వెళ్లి చూస్తే తెలంగాణలో ఉన్న పరిస్థితులు తెలిసాయన్నారు. ఇక్కడి ప్రజల బాధలను మార్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోందని చెప్పారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు రావాలని ఆకాంక్షించారు. అందు కోసం ఎప్పుడు పిలిచినా రాష్ట్రానికి వస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగా దేశంలో రాష్ట్రం నెంబర్‌వన్‌గా ఉండాలంటే, కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరముందన్నారు. 'నాకు తెలుగులో మాట్లాడాలని ఉంది. తెలుగు భాష చాలా అందంగా ఉంటుంది. మా నాన్న ఇక్కడికి వచ్చేవారు. అప్పటి నుండే నాకు తెలుగుతో అనుబంధం ఉంది. ఈ వేదికపై విప్లవకారులు కూర్చున్నందుకు ఈ వేదిక వెలిగిపోతోంది' అని చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే మాట్లాడుతూ తెలంగాణలో యువత ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. రైతులు పలు సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని 10వ ఏట అడుగుపెడుతున్న తెలంగాణ ప్రజలకు ఆయన దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాష్ట్రంలో అంత సులువుగా ఏర్పడ్డ రాష్ట్రం కాదన్నారు. 60 ఏండ్లపాటు రగిలిన ఉద్యమ అగ్నిగోళం అని తెలిపారు. 1200 మంది ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిందన్నారు. తెలంగాణ ఇచ్చిపదేండ్లు అవుతున్నా...మన బతుకులు మారలేదని తెలిపారు. మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ అసమానతలు ఉన్న ప్రాంతాల్లో తిరుగుబాటు వస్తుందన్నారు. తెలంగాణ ఏర్పాటు నిర్ణయం వెనక సోనియాగాంధీ కృషి ఎంతో ఉందని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకత గురించి గంట పాటు సోనియా గాంధీకి వివరించినట్టు గుర్తు చేశారు. బహిరంగ సభలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మెన్ దామోదర్ రాజానర్సింహ, మాజీ ఎంపీలు అంజన్‌కుమార్ యాదవ్, బలరాం నాయక్, పొన్నంప్రభాకర్, సిరిసిల్ల రాజయ్య, సురేష్ షెట్కార్, ఏఐసీసీ కార్యదర్శులు చిన్నారెడ్డి, నదీమ్ జావిద్, రోహిత్ చౌదరి, జి. నిరంజన్, సంగిశెట్టి జగదీశ్వర్ తదితరులు. పాల్గొన్నారు. సభ ప్రారంభంలో ప్రజాగాయకుడు గద్దర్ తెలంగాణ పాట పాడి ఉత్సాహాన్ని నింపారు. మీరాకుమార్ బోనం ఎత్తారు. అనంతరం పలువురు తెలంగాణ ఉద్యమకారులను ఆమె సన్మానించారు.

తెలంగాణ ప్రభుత్వం
గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ

నిట్ నెం.ఎస్ఇ/టిడబ్ల్యు/హెచ్‌వైడి/170 నుండి 175/2023-24, తేది: 31.05.2023

పని పేరు: సబ్ సెంటర్లు మరియు జిసిసి డిఆర్ డిపోల నిర్మాణం. పనుల సంఖ్య: 6 ప్యాకేజ్ పనులు. 6 ప్యాకేజ్ పనుల పూర్తి విలువ రూ.168.00 లక్షలు. బిడ్ సమర్పణ ప్రారంభ తేది: 05.06.2023న సా.5.00గం.లకు. ముగింపు తేది: 20.06.2023న మ.3.00గం.లకు. తదుపరి వివరాలను http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. తదుపరి వివరాలకు సంప్రదించండి: 9492770365.

సం/- పర్యవేక్షక ఇంజనీరు, గిరిజన సంక్షేమం, హైదరాబాద్

DIPR. R.O.No. 579-DPICL/ADVT/1/2023-24, Dt.02-06-2023

తెలంగాణ ప్రభుత్వం
నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీరు వారి కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్, చేవెళ్ల

టెండరు ప్రకటన

నెం.01& 03/2023-24, తేది:22.05.2023

పని పేరు: 1) మహబూబ్‌నగర్ జిల్లా, మహమ్మదాబాద్ (మం), చౌదర్‌పల్లి (గ్రా) వద్ద వెంకటమ్మ చెరువు యొక్క మరమ్మత్తు మరియు రిస్టోరేషన్ పని కొరకు ఓ& ఎం అంచనా. 2) మహబూబ్‌నగర్ జిల్లా, మహమ్మదాబాద్ (మం), చౌదర్‌పల్లి (గ్రా) వద్ద గోపయ్య కుంట (సంద్యానాయక్ కుంట) యొక్క మరమ్మత్తు మరియు రిస్టోరేషన్ పని కొరకు ఓ& ఎం అంచనా.**మొత్తం రూ.లక్షల్లో:** 1) 15.15 2) 17.50. టెండరు ప్రారంభ తేది: చివరి తేది: 03.06.2023. ముగింపు తేది: 12.06.2023. తెరుచు తేది: 12.06.2023 పూర్తి వ్యవధి నెలల్లో: 9 నెలలు. రిమార్కులు: రెండవ పిలుపు.

సం/- పర్యవేక్షక ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్, చేవెళ్ల

DIPR. R.O.No. 2662-PP/CL/ADVT/1/2023-24, Dt.02-06-2023

తెలంగాణ ప్రభుత్వం
కలెక్టర్ & డి.ఇ.ఓ వారి కార్యాలయం, రాజన్న సిరిసిల్ల

టెండరు ప్రకటన

ఎల్ఆర్ నెం.ఇ/2357/2022, తేది: 02.06.2023

సంబంధిత వస్తువుల సరఫరా కొరకు అనగా ఫుడ్ ఐటంలు, స్టేషనరీ, ఎలక్ట్రికల్ ఐటంలు, వీడియోగ్రాఫర్, ఫోటోగ్రాఫర్, ప్రింటింగ్ ఫ్లెక్సీ, ఐడి కార్డులు, జిరాక్స్ &వాహనాల అద్దె మొదల వాటి కోసం ప్రముఖ సంస్థల నుండి సీల్డు టెండర్లను కోరుతున్నారు, 06.06.2023న మ.3.00గం.లకు లేదా ముందుగా క్రింది సంతకందారుని సమర్పించాలి. టెండరు ఫారంలోని వివరాలు కలెక్టరేట్ ఎలక్షన్ వింగ్, రాజన్న సిరిసిల్ల నుండి పొందవచ్చును. టెండర్లు 06.06. 2023న మ.3.00గం.ల తరువాత క్రింది సంతకందారునిచే తెరువబడును మరియు రేట్లకు ఫైనలైజ్ చేయుటకు సంప్రదింపులు నిర్వహించబడును. తదుపరి నోటీసు లేకుండానే టెండరు రద్దుచేయు అధికారం క్రింది సంతకందారుని ఉంటుంది. సఫలీకృత టెండరుదారులు పేర్కొన్న స్పెసిఫికేషన్స్ ప్రకారం మంచి నాణ్యతతో వస్తువులను సరఫరాచేయాలి.

DIPR. R.O.No. 2676-PP/CL/ADVT/1/2023-24, Dt.02-06-2023 సం/- అదనపు కలెక్టర్, రాజన్న సిరిసిల్ల

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 యొక్క ఉప-సెక్షన్ (1)క్రింద)

శ్రీ పోరెడ్డి చంద్రశేఖర రెడ్డి యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

సంబంధిత వివరాలు

1	వ్యక్తిగత/ పర్సనల్ గ్యారెంటర్ పేరు	శ్రీ పోరెడ్డి చంద్రశేఖర రెడ్డి
2	తండ్రి పేరు	శ్రీ పాపిరెడ్డి
3	వ్యక్తిగత/ పర్సనల్ గ్యారెంటర్ చిరునామా	ఇ.నెం.1-6-44/14, ప్లాట్ నెం.14, అనుపురం, ఎఐ కొ-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, కాప్రా మున్సిపాలిటీ, కీసర మండలం, హైదరాబాద్-500062, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా.
4	ఐబీసిలోని సెక్షన్ 95 క్రింద చేసిన ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ దరఖాస్తు తేది (ఇంటెరిమ్ మారటోరియం ప్రారంభమయ్యే తేది)	08/04/2022
5	పర్సనల్ గ్యారంటర్‌పై ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రారంభించు ఉత్తర్వుల వివరాలు	సిపి(ఐబి)నెం.165/95/హెచ్‌డిబి/2022 తేది.29.05.2023 (కాపీ 02.06.2023 నుండి ఆర్‌పికి అందుబాటులో కలదు)
6	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	శ్రీ.మురళీ మోహన్ చెవుటూరి IBBI/IPA-003/00307/2020-2021/13464
7	బోర్డుతో నమోదుచేసుకొన్నట్టు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారి చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.201, డ్రీమ్ హోమ్ వసిస్టా, ప్లాట్ నెం.9, బరాఖ్ బాగ్ కాలనీ, లోయర్ ట్యాంక్‌బండ్, హైదరాబాద్-500029. mohan.chevuturi@gmail.com
8	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారితో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల	ఫ్లాట్ నెం.201, డ్రీమ్ హోమ్ వసిస్టా, ప్లాట్ నెం.9, బరాఖ్ బాగ్ కాలనీ, లోయర్ ట్యాంక్‌బండ్, హైదరాబాద్-500029. mohan.chevuturi@gmail.com
9	క్లైయింలు దాఖలు చేయుటకు చివరి తేది	24/06/2023
10	(ఎ) సంబంధిత ఫారాలు ఇక్కడ లభించును (బి) అధీకృత ప్రతినిధుల వివరములు ఇక్కడ లభించును.	a) వెబ్ లింక్: https://www.ibbi.gov.in/home/downloads b) వర్తించదు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా **29.05.2023**న శ్రీపోరెడ్డి చంద్రశేఖర రెడ్డి యొక్క వ్యక్తిగత ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి), హైదరాబాద్ బెంచ్-1 ఆదేశించింది.

శ్రీ పోరెడ్డి చంద్రశేఖర రెడ్డి యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లైయింలను **24-06-2023**న లేదా ముందుగా ఎంట్రీ నెం.8లో పేర్కొన్న చిరునామాలో రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది. క్రెడిటర్లు రుజువులతోవారి క్లైయింలను నేరుగా, పోస్టుద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి.

సం/- మురళీ మోహన్ చెవుటూరి
రిజొల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-003/00307/2020-2021/13464

తేది: 03-06-2023
ప్రదేశం: హైదరాబాద్


వెలువడినవి



రూత్ ఫస్ట్
ఏరిన రచనలు
పేజీలు:72, వెల:₹80/-

"రూత్ ఫస్టను హత్య చేయాలని తెల్లజాతి దురహంకార ప్రభుత్వం ఇచ్చిన ఆదేశం యొక్క ఫలితాన్ని ఇప్పటికీ మేము అనుభవిస్తున్నాం. ఆమె బ్రతికి ఉంటే ఆమె విశ్లేషణాత్మకమైన ఆలోచనా జ్ఞానం విముక్తి ఉద్యమం లోపలా, బయటా జాతీయ చర్చను ఎంతగానో సుసంపన్నం చేసి ఉండేది, ముందడుగు ఎలా వేయాలో తెలుసుకోదానికి మాకు సహకరించి ఉండేది. కామ్రేడ్ రూత్ ఫస్ట్ అసాధారణమైన వ్యక్తి. ఎందుకంటే 'తత్వవేత్తలు ఇప్పటి వరకు ప్రపంచాన్ని పరిపరి విధాలా వర్ణించారు. కానీ కావలసింది దాన్ని మార్చడం' అని కారల్ మార్క్స్ ఫ్యూయర్బాఖ్ సూత్రీకరణలో ఏదైతే చెప్పాడో ఆమె దాన్ని మనసా వాచా కర్మణా అమలు చేశారు."

అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన మార్క్సిస్టు మేధావి, ప్రొఫెసర్ ఐజాజ్ అహ్మద్ తన సహజశైలిలో రాసిన రెండు సుదీర్ఘవ్యాసాలు, పలు వర్తమాన అంశాలపై అయనతో జిప్సన్ జాన్, జితీష్ పిఎం లు జరిపిన ఇంటర్వ్యూ ఉన్నాయి. నేడు భారత దేశంలో హిందుత్వ మతోన్మాదం ఎంత ప్రమాదకరంగా మారి నెత్తినెక్కి కూర్చుందో మనందరం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. ఇలాంటి అతిముఖ్యమైన పరిణామాన్ని ఐజాజ్ అహ్మద్ స్పష్టంగా అత్యంత ప్రతిభావంతంగా వివరిస్తారు. ఈ పుస్తకాన్ని అధ్యయనం చేయడం ద్వారా ' సమకాలీన రాజకీయాలను అర్థం చేసుకోవడమే కాకుండా, అసలు రాజకీయ పరిణామాలను ఎలా పరిశీలించాలో పాఠకులు తెలుసుకుంటారు.



భారతదేశం
ఉదార ప్రజాస్వామ్యం-తీవ్ర మితవాదం
ఐజాజ్ అహ్మద్
పేజీలు:128, వెల: ₹125/-

ప్రతులకు: **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
సెల్: 9490099437, 063
బ్రాంచీలు : హైదరాబాద్ - చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి (ఎస్.వి.కె), వరంగల్, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్
For Online Purchase : Flipkart
website : www.navatelanganabooks.com
Fb Page : navatelanganapublishinghouse

kotak
కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 27బికెసి, సి 27, జి బ్లాక్, బంద్రా కుర్ల కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కొటక్ ఇన్ఫినిటీ, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జెనరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్ (ఈస్ట్), ముంబయి-400097. www.kotak.com

వేలం- ప్రకటన

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/లు దిగువ సూచించినట్లు బంగారు ఆభరణాలు/వస్తువుల హామీపై బంగారు రుణ సదుపాయం పొందియున్నారు. రుణగ్రహీత/లు వాయిదాలు మరియు బాకీయున్న బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు ఫలితంగా ఏదైతే బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/లను కోరుతూ బ్యాంకు నోటీసులను జారీచేసింది. అయితే, రుణగ్రహీత/లు వారి బాకీయున్న బకాయిలను తిరిగిచెల్లించుట/క్లియర్ చేయుటలో విఫలం చెందియున్నందున, బ్యాంకుపేరున తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను బ్యాంకు వేలం వేస్తుంది. దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం దిగువ ఇచ్చిన ప్రదేశాల వద్ద నిర్వహించబడును.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం ఇచ్చట నిర్వహించబడును: తేది: 13-జూన్-2023 & 14-జూన్-2023 & 15-జూన్-2023 & 16-జూన్-2023 సమయం: ఉ.11.00 గం.లు, ప్రదేశం: సంబంధిత బ్రాంచి ఆవరణలలో

ApplApac	వినియోగదారుని పేరు	రాష్ట్రం	సబ్ లొకేషన్	బ్రాంచి పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2213287	అదిముల్ల హుస్సేన్	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	29.20	14-06-23
GLN2474973	అంగోత్ సురేష్	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	22.80	15-06-23
GLN2461814	అనిరుద్రము గొంగుల	తెలంగాణ	హైదరాబాద్	ఏఎస్‌రావునగర్	138.00	15-06-23
GLN2196809	అశోక్ వర్ధన్ వి	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	75.20	14-06-23
GLN2360167	అశోక్ వర్ధన్ వి	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	73.60	14-06-23
GLN2464426	బి. పద్మ	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	50.80	16-06-23
GLN2528890	బండారి కవిత	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	46.80	13-06-23
GLN2251976	బంగారిగళ్ళ సైదులు	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	27.10	14-06-23
GLN2364118	బదావత్ మోహన్	తెలంగాణ	హైదరాబాద్	అత్తాపూర్	19.30	16-06-23
GLN2548969	బొగరాజు చంద్రయ్య	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	24.90	14-06-23
GLN1766536	బొజ్జ రవి	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	80.00	14-06-23
GLN2419580	బొల్లెపోగు బాలు	తెలంగాణ	హైదరాబాద్	బోయిన్‌పల్లి	10.10	15-06-23
GLN2192380	బొమ్మకంటి రఘుపతి	తెలంగాణ	హైదరాబాద్	హన్మకొండ	15.20	16-06-23
GLN2554244	చల్లా పరమేశ్	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	33.60	16-06-23
GLN2489782	చామర్తి శ్రీనివాస్	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	40.10	16-06-23
GLN2489778	చామర్తి శ్రీనివాస్	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	120.70	16-06-23
GLN2190109	చంచల్ రావు ఉమామహేశ్వర్‌రావు యారాలగడ్డ	తెలంగాణ	హైదరాబాద్	కావేరిహిల్స్	72.20	13-06-23
GLN2217648	చంచల్ రావు ఉమామహేశ్వర్‌రావు యారాలగడ్డ	తెలంగాణ	హైదరాబాద్	చంద్రలోక్	51.60	13-06-23
GLN1841449	చెన్నెల్ల రవికాంత్	తెలంగాణ	హైదరాబాద్	బోయిన్‌పల్లి	78.60	15-06-23
GLN2508393	దేసల చందు	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	28.50	14-06-23
GLN2551000	దేవారం కీర్తిరమ్య	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	13.50	13-06-23
GLN2395811	దురిమెట్ల వరదస్వామి	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	9.80	16-06-23
GLN2437270	జి. శ్రీలత	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	24.00	14-06-23
GLN2316729	గద్దల ఇందిరమ్మ	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	30.30	16-06-23
GLN2151967	గాజుల మాధవి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	98.00	13-06-23
GLN2375463	గుబ్బల శివ	తెలంగాణ	హైదరాబాద్	అక్స్‌ఫర్డ్ ప్లాజా	13.90	15-06-23
GLN2283083	జ్యోతి	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	10.20	14-06-23
GLN2118215	కె. మురళీబాబు	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	77.20	14-06-23
GLN2351690	కుబావత్ శరత్‌కుమార్	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	44.00	15-06-23
GLN1806399	కసుగంటి సంపత్	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	30.20	15-06-23
GLN2103912	కరణంపొన్న చక్రధర్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	16.40	14-06-23
GLN2541142	కరుకరి రవీందర్	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	110.60	15-06-23
GLN2412661	కట్రావత్ శ్రీను	తెలంగాణ	హైదరాబాద్	ఏఎస్‌రావు నగర్	20.40	15-06-23
GLN2443208	కోడిగూటి మాలవిక	తెలంగాణ	హైదరాబాద్	బోయిన్‌పల్లి	30.10	15-06-23
GLN2239124	కొండాపురం కనకయ్య	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	48.40	16-06-23
GLN2504853	కోలే మహేష్	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	20.00	15-06-23
GLN2459393	కురపాటి రాకేష్	తెలంగాణ	హైదరాబాద్	ఏఎస్‌రావు నగర్	21.30	15-06-23
GLN2320465	లంక శ్రీనివాస గౌతమ్	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	15.90	13-06-23
GLN2244639	ఎం. మల్లికార్జునం	తెలంగాణ	హైదరాబాద్	ఏఎస్‌రావు నగర్	138.40	15-06-23
GLN1705360	ఎం. శ్యాంసుందర్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	40.00	14-06-23
GLN2336984	మహేంద్రా కుమార్‌శర్మ	తెలంగాణ	హైదరాబాద్	బోయిన్‌పల్లి	37.60	15-06-23
GLN2506170	మందడి గిరి	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	34.60	16-06-23
GLN2361770	మేడిపల్లి రామకృష్ణ	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	37.30	14-06-23
GLN2233485	మెర్గిపాక రాము	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	11.30	15-06-23
GLN2268362	మహ్మద్ సమీర్	తెలంగాణ	హైదరాబాద్	అక్స్‌ఫర్డ్ ప్లాజా	32.90	15-06-23
GLN2387507	మహ్మద్ గఫూర్	తెలంగాణ	హైదరాబాద్	మలక్‌పేట్	17.50	14-06-23
GLN2397755	ముదావత్ బాల్‌రాజు	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	20.00	14-06-23
GLN2512371	మునిపాటి నాగేశులు	తెలంగాణ	హైదరాబాద్	మలక్‌పేట్	24.10	14-06-23
GLN2487236	నాందేడ్ అనిల్‌కుమార్	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	25.40	14-06-23
GLN1863239	నరేందర్ పాలేటి	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	16.40	14-06-23
GLN2492659	నిట్టల సాయిశ్రీ	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	19.90	14-06-23
GLN2527996	.నూకల పద్మశ్రీ	తెలంగాణ	హైదరాబాద్	చంద్రలోక్	46.40	13-06-23
GLN2195566	పి. శ్రీనివాస రామకుమార్	తెలంగాణ	హైదరాబాద్	ఏఎస్‌రావు నగర్	8.10	15-06-23
GLN2351150	పదాల అజయ్	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	62.30	14-06-23
GLN2466094	పసులోటి శోభ	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	30.80	14-06-23
GLN2321712	పఠాన్ రహీంఖాన్	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజిగిరి	23.40	15-06-23
GLN1836011	పెద్దిరెడ్డి కనకదుర్గరావు	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	15.00	15-06-23
GLN2353669	పోతినేని శ్రీలత	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	24.20	14-06-23
GLN2519098	ప్రభాకర్ బజారు	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	20.20	16-06-23
GLN2498490	పూడి మురళీకృష్ణ	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	29.50	13-06-23
GLN2288763	ప్యాట్ల రామకృష్ణ	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	23.50	14-06-23
GLN1820181	రాధ శ్రీ	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజిగిరి	77.90	15-06-23
GLN1753415	రహీద్ రషీద్ సయ్యద్	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	15.40	14-06-23
GLN2267227	రహీద్ రషీద్ సయ్యద్	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	15.30	14-06-23
GLN2543612	రాజకుమారి కల్లి	తెలంగాణ	హైదరాబాద్	కొత్తగూడెం	6.33	16-06-23
GLN2265654	రాకేష్ కుమావత్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	21.30	14-06-23
GLN2489219	రవికుమార్ శర్మ	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	31.50	13-06-23
GLN2375482	రెడ్డెబోతు స్వాతిరత్న	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	98.50	13-06-23
GLN2520219	సాదు పాండురంగ	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజిగిరి	26.50	15-06-23
GLN2416405	సమీర అబ్దుల్ ఖదీర్	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	68.10	14-06-23
GLN2296856	శబానా బేగం	తెలంగాణ	హైదరాబాద్	బోయిన్‌పల్లి	9.80	15-06-23
GLN2347636	శేక్ అఫ్రోజ్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	7.70	13-06-23
GLN2346409	శివలింగం గణేష్	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	11.80	15-06-23
GLN2377017	సిరిపురపు విశాలి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	78.80	13-06-23
GLN2309564	సీత గొర్రెన	తెలంగాణ	హైదరాబాద్	అక్స్‌ఫర్డ్ ప్లాజా	14.80	15-06-23
GLN2016131	శ్రీనివాస్‌రెడ్డి పిశాటి	తెలంగాణ	హైదరాబాద్	హిమాయత్‌నగర్	29.30	15-06-23
GLN2493009	సయ్యద్ మునావర్	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	24.50	15-06-23
GLN2531299	సయ్యద్ మునావర్	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	41.70	15-06-23
GLN2515321	సయ్యద్ జావేద్	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	71.60	13-06-23
GLN2527606	సైద అఫ్రీన్‌సుల్తానా	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	28.20	14-06-23
GLN2556246	తాళ్లపల్లి శివకుమార్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	66.60	16-06-23
GLN2239350	తలుగ శ్రీను	తెలంగాణ	హైదరాబాద్	ఏఎస్‌రావునగర్	32.30	15-06-23
GLN2378596	తాలమంచి పెద్దమల్లి	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	63.50	13-06-23
GLN2525937	తౌరం వివి మణికంఠ స్వామి	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	53.10	14-06-23
GLN2195378	వి. అనిల్‌కుమార్	తెలంగాణ	హైదరాబాద్	బోయిన్‌పల్లి	138.80	15-06-23
GLN2441620	వడ్డె ఎల్లస్వామి	తెలంగాణ	హైదరాబాద్	సరూర్‌నగర్	29.97	14-06-23
GLN1836590	వద్దెపు ఈశ్వరి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	34.00	14-06-23
GLN2547673	వల్లెపు జగదీశ్వర్	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	10.60	14-06-23
GLN2352822	వరికుప్పల శ్రీశైలం	తెలంగాణ	హైదరాబాద్	ఏఎస్‌రావునగర్	60.40	15-06-23
GLN2281357	వేణు	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	16.20	14-06-23
GLN2511086	వినకోటి అంబిక ప్రసన్న దాస్ కిషోర్	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	27.00	13-06-23
GLN2489112	విస్లావత్ లక్ష్మి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	139.10	14-06-23
GLN1780329	ఎలగందుల వెంకటేశ్వర్లు	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	60.20	14-06-23
GLN2554708	ఎన్‌రాతి మురళీకృష్ణ	తెలంగాణ	హైదరాబాద్	బోయిన్‌పల్లి	35.80	15-06-23
GLN2350386	ఎల్లు సంతోష్‌రెడ్డి				35.50	15-06-23

వేలం రోజున రెండు ఇటీవలి ఫోటోగ్రాఫులతోపాటు వెరిఫికేషన్ కొరకు వారి ఒరిజినల్‌తోపాటు వారి ఫోటో-గుర్తింపు, సంతకం మరియు నివాస రుజువు యొక్క కాపీని దాఖలు చేయవలసిందిగా బిడ్డరుదారులను కోరబడుచున్నది. బిడ్డరుదారులకు ఏ విధమైన నోటీసు ఇవ్వకుండానే వేలం నిర్వహింపు యొక్క వేదిక/ తేది/ సమయం మార్పుచేయు లేదా రద్దుచేయు అధికారాలను బ్యాంకు కలిగియుంటుంది.

వేలం ప్రక్రియ యొక్క ఖర్చును వినియోగదారుని ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. ఖాతా మొత్తానికి బిడ్ మొత్తం సరిపోని విషయంలో మిగతా మొత్తాన్ని వినియోగదారుని నుండి రికవరీచేయు అధికారాలు బ్యాంకు కలిగియుంటుంది.

వేలం యొక్క నియమ & నిబంధనలకు సంబంధించి ఏవేని తదుపరి వివరాల కొరకు, మీరు దిగువ పేర్కొన్న వ్యక్తి/లను సంప్రదించవలసిందిగా కోరబడుచున్నది.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, ఫోన్: 9700699936

డబ్బులు ఇవ్వట్లే..!

- ధాన్యం నగదు కోసం రైతుల అష్టకష్టాలు
- ఖరీఫ్ విత్తనాలకూ లేవని ఆవేదన
- రాష్ట్రవ్యాప్తంగా 50లక్షల మెట్రిక్ క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు
- ఖమ్మం జిల్లాలోనే 80 శాతం చెల్లింపులు పెండింగ్
- వెంటనే చెల్లిస్తున్నామంటున్న పౌరసరఫరాల మంత్రి

"ధాన్యం రైతుల తిప్పలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఓవైపు అకాలవర్షాలు.. మరోవైపు కొనుగోళ్లలో జాప్యం.. తరుగు పేరుతో మిల్లర్ల దగా.. ఇవి చాలవన్నట్టు నెలల తరబడి చెల్లింపులు లేక పోవడంతో అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు విక్రయించిన వారం రోజుల్లో డబ్బులు జమ చేస్తామన్న అధికారులు 40 రోజులైనా డబ్బులు ఇవ్వకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ పెట్టుబడుల కోసం డబ్బులు లేవని.. త్వరగా ఇచ్చేలా చూడాలని కోరుతున్నారు."



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో రైతులు సొసైటీ కార్యాలయం నుంచి సీఈవో, సిబ్బందిని బయటకు పంపించి ధర్నా చేశారు. ధాన్యం డబ్బులు చెల్లించాకే పచ్చిరొట్ట విత్తనాలు విక్రయించాలని అడ్డుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అధికారులు, మిల్లుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొనుగోలు పూర్తయిన వెంటనే రైతుల అకౌంట్లో ఆన్‌లైన్ ద్వారా నేరుగా డబ్బులు జమ చేస్తున్నట్టు ప్రభుత్వం చెబుతున్నది. కానీ ఇంకా 60 శాతం పైగా రైతులకు ధాన్యం డబ్బులు అందలేదు.

డబ్బుల సంగతేంటి..?

దేశంలోనే రికార్డు స్థాయిలో ఇప్పటి వరకు 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ చెబుతున్నారు. 8 లక్షల మంది రైతుల నుంచి రూ.10,200 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని సేకరించామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడువేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇప్పటికే 1,400 కేంద్రాల్లో వడ్ల సేకరణ పూర్తవడంతో వాటిని మూసివేసినట్టు చెబుతున్నారు. దీనిలో ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో సగానికి పైగా కేంద్రాలను మూసివేసినట్టు మంత్రి వెల్లడించారు. కానీ పలుకేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి నెలరోజులైనా డబ్బులు అకౌంట్లలో పడలేదని తెలుస్తోంది. రూ.10,200 కోట్లలో ఇంకా సగం మంది రైతులకు డబ్బులు చెల్లించాల్సి ఉందని అధికారిక వర్గాల సమాచారం.

ఖమ్మం జిల్లాలో 80 శాతం రైతుల ఎదురుచూపు

ఖమ్మం జిల్లాలో 80 శాతం మంది రైతులు వడ్ల నగదు కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ప్రస్తుతం 198 కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నారు. కొనుగోళ్లు పూర్తవడంతో 38 కేంద్రాలను మూసివేశారు. ఏప్రిల్ రెండోవారంలో తెరుచుకున్న ఈ కేంద్రాల్లో ఇప్పటి వరకు 15,298 మంది రైతులు 1.23 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విక్రయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 90కి పైగా రైస్‌మిల్లులకు ధాన్యం కేటాయించారు. ఖమ్మంలో 50కి పైగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 35కు పైగా మిల్లుల్లో ధాన్యం తీసుకుంటున్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతులకు రూ.253 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు 2,247 మంది రైతులకు రూ.31 కోట్లకు పైగా డబ్బులు మాత్రమే అకౌంట్లలో జమ చేశారు. తిరుమలాయపాలెం, తల్లాడ, కూసుమంచి, నేలకొండపల్లి, కామేపల్లి మండలాల్లోని పలుకేంద్రాల పరిధిలోని రైతులు వడ్లు విక్రయించి 40 రోజులవుతున్నా నేటికీ రూపాయి అందలేదని వాపోతున్నారు.

48 రోజులైనా డబ్బులు జమకాలేదు..



945 టిక్కీల ధాన్యం కాంటా వేసి బుధవారం నాటికి సరిగ్గా 48 రోజులైంది. వరి కోత మిషినోళ్లు, కాంటాలు వేసినోళ్లు, పురుగుమందుల కొట్టోళ్లు.. అందరూ ఇంటి చుట్టూ డబ్బుల కోసం తిరుగుతున్నారు. రేపు, ఎల్లుండి అని చెప్పుకుంటా వస్తున్నా. కాంటాలు పెట్టిన వారంలోపు ఇస్తామన్న డబ్బులు సుమారు.. నెలన్నర అయినా ఇవ్వకపోతే మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి. వర్షాలు పడుతున్నాయి. మళ్లీ విత్తనాలు, ఎరువుల కోసం డబ్బులు ఎవరిని అడగాలి. అందుకే ఆందోళన చేశాం.

- బొగ్గుల పుల్లారెడ్డి, కృష్ణాపురం, తల్లాడ

సకాలంలో కొనట్లేదు.. కొన్నా డబ్బులు ఇవ్వట్లేదు..



ప్రతి గింజా కొంటామన్న ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. ఏర్పాటు చేసినా వివిధ కారణాలతో కాంటాలు సకాలంలో వేయలేదు. వేసినా.. ధాన్యం డబ్బులు వారంలో ఇస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఇవ్వట్లేదు. ఎన్నోసార్లు ఆందోళన చేస్తే కలకోటలో ధాన్యాన్ని కొనుగోలు చేశారు. కుర్నవల్లిలో ఇంకా కాంటాలు కాలేదు. ఓవైపు వర్షాలు వస్తున్నాయి. విత్తనాలు, ఎరువుల కోసం పెట్టుబడులకు డబ్బులు కావాలి. కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదు.

- తాతా భాస్కర్‌రావు, తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు

మృగశిర ముంచుకొస్తున్నా పూర్తికాని ధాన్యం సేకరణ

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 11లక్షల ఎకరాల్లో వరి సాగవ్వగా.. సుమారు 20లక్షల మేరకు ధాన్యం దిగుబడి వస్తుందని తొలుత అధికారులు అంచనా వేశారు. తీరా పంట కోత సమయానికి కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానతో ధాన్యమంతా నేలపాలైంది. అందులో మిగిలిన ధాన్యం, కోసిన పంటను అంచనా గట్టి సుమారు 11.81లక్షల మెట్రిక్ ధాన్యం సేకరణ లక్ష్యంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు మళ్లీ లక్ష్యాలు నిర్దేశించింది. అందులో ఇప్పటి వరకు 80శాతం మాత్రమే కొనుగోలు చేశారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే.. కరీంనగర్ జిల్లాలో 2.23లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యానికిగాను 2.41లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారు. జగిత్యాల జిల్లాలో 4.55లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యానికిగాను, 3లక్షల మెట్రిక్ టన్నులే సేకరించారు. పెద్దపల్లి జిల్లాలో 3.4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యానికిగాను 2.30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు.

రాజన్నసిరిసిల్ల జిల్లాలో 1.88లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యానికిగాను 1.71లక్షల ధాన్యం సేకరించారు. మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1.40లక్షల మంది రైతుల నుంచి 9.58లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరించారు. ఇంకా 2.20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది.

అసలే అకాల వర్షాలకు రావాల్సిన దిగుబడిలో సగమే చేతికి వచ్చినా.. ప్రభుత్వం మాత్రం మృగశిర కార్తె ముంచుకొస్తున్నా.. ఇంకా పూర్తి చేయకపోవడం గమనార్హం.

నిమ్స్‌లో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

- వాస్క్యులర్ సర్జరీ ద్వారా కడుపులో పెద్ద రక్తనాళంకు సర్జరీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అరుదైన వ్యాధికి నిమ్స్ వైద్యులు ఆధునిక వైద్య చికిత్స అందించారు. అత్యంత ప్రమాదకరమైన అయోర్టా (కడుపులో పెద్ద రక్త నాళం ఉబ్బటం) వ్యాధికి సంబంధించి వాస్క్యులర్ శస్త్ర చికిత్సను నిమ్స్ వైద్యులు విజయవంతంగా పూర్తి చేసి రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడారు. వివరాల్లోకెళ్తే.. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన చింతగుంట్ల గమానియేలు 20 ఏండ్లుగా హైదరాబాద్‌లో చెప్పుల షాపు పెట్టుకుని జీవిస్తున్నాడు. అతనికి గతేడాది డిసెంబర్‌లో జ్వరం రాగా స్వగ్రామం రేపల్లె వెళ్లి పలు ఆస్పత్రుల్లో చూపించుకున్నాడు. ఎక్కడా జ్వరం తగ్గకపోవడంతో మంగళగిరి ఎస్ఆర్ఐకు వెళ్ళాడు. అక్కడి వైద్యులు అన్ని పరీక్షలు చేసి కడుపులో నరం ఇన్‌ఫెక్షన్‌కు గురైందని, వెంటనే హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్‌కు వెళ్లాలని సూచించారు. హైదరాబాద్‌లోని ఒక కార్పొరేట్ ఆస్పత్రి వైద్యులు ఆపరేషన్‌కు రూ.10 లక్షలు ఖర్చవుతుందని చెప్పారు. దాంతో అతను పలువురు విలేకరుల చొరవతో నిమ్స్ హాస్పిటల్‌కు వెళ్లారు. అక్కడ డాక్టర్ రమేష్, డాక్టర్ సంకీర్తన అన్ని పరీక్షలు చేయించి వాస్క్యులర్ సర్జరీకి రిఫర్ చేశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వాస్క్యులర్ సర్జరీ హెడ్ డాక్టర్ సందీప్ మహాపాత్ర, వైద్యులు, డాక్టర్ అనూష, డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ పవన్, డాక్టర్ వెంకట్ వైద్య బృందం 13 గంటలపాటు శ్రమించి రోగి కడుపులో ఇన్‌ఫెక్షన్లకు గురై ఉబ్బిపోయిన పెద్ద రక్తనాళంను శుభ్రం చేసి బైపాస్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. కేవలం రూ. 2 లక్షల ఖర్చుతో సర్జరీని నిమ్స్‌లో ఆరోగ్యశ్రీ కింద చేసినట్టు డాక్టర్ సందీప్ మహాపాత్ర శుక్రవారం తెలిపారు. ఈ మేరకు రోగి బంధువులు నిమ్స్ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీతోనే తెలంగాణ ఆవిర్భావం

- అవతరణ దినోత్సవంలో కాసాని



నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం ఒక చరిత్ర అనీ, టీడీపీ నిర్ణయమే తెలంగాణ సాకారం కావడంలో కీలకమని ఆపార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ విద్యార్థులు, యువత, అమరవీరులు కలలుగన్న సమ సమాజం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాసాని జ్ఞానేశ్వర్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ జెండాను ఎగురవేశారు. టీడీపీ పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో రాష్ట్రం ఏర్పడిందన్నారు. 1969 తెలంగాణ ఉద్యమ సందర్భంలో మేము యువకులుగా ఉన్నాం. ఆనాడు యువత, విద్యార్థులు తుపాకులకు ఎదురొడ్డి పోరాటం చేసి అమరులయ్యారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం రావడం లేదంటూ అదే యువత, విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు. పోలీస్ కిష్టయ్య, శ్రీకాంతాచారి తదితరులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్నది ఏమిటి అనేది అందరూ ఆలోచించాలి. ప్రతి వ్యక్తి కోరుకున్నది కడుపునిండా అన్నం, ప్రతి ఇంటికి ఉద్యోగం, ఆర్థికంగా బాగుండాలని పోరాటం చేశారు. వారి కలలు నెరవేరలేదని కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జక్కలి ఐలయ్య యాదవ్, అజ్మీరా రాజునాయక్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధులు నెల్లూరి దుర్గాప్రసాద్, సూర్యదేవర లత, మీడియా వ్యవహారాల కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, కార్యనిర్వాహక కార్యదర్శులు సాయి తులసి, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు షకీలారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పోలంపల్లి అశోక్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు పొగాకు జయరామచందర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్ పాల్గొన్నారు.

రవాణా పోరాటానికి సిద్ధంకండి

- కార్మికులకు ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య పిలుపు
- నవంబర్‌లో చలో పార్లమెంట్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రవాణారంగ కార్మికులు సుదీర్ఘంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మరో సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని డీసీఎమ్ ట్రాలీ యూనియన్ అడ్డాలో శుక్రవారంనాడాయన ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులు హరిస్తూ, అన్ని రంగాల్ని విచ్ఛిన్నం చేస్తున్నదని విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించకుండా రవాణా నిర్వహణపై పెను ఆర్థికభారాన్ని మోపుతున్నదని విమర్శించారు. ఊబర్, ఓలా పేరుతో అంతర్జాతీయ సంస్థలు దేశంలోని రవాణారంగ కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని చెప్పారు.

ఆ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా కేరళ ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. ఇదే తరహాలో కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక రవాణారంగ యాప్‌ను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ యాప్ తయారీ కోసం ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ తీవ్రంగా కృషి చేస్తున్నదనీ, ఈ ఏడాది జులైలో జరిగే సమావేశాల్లో దీనిపై అందరి అభిప్రాయాలు స్వీకరించి, కేంద్ర ప్రభుత్వానికి ఆ ప్రతిపాదనలు సమర్పిస్తామన్నారు.

దీనిపై దేశవ్యాప్తంగా ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు ప్రచారం నిర్వహిస్తామన్నారు. ప్రత్యామ్నాయ యాప్ అమలు, ఇతర రవాణారంగ సమస్యల పరిష్కారం కోసం కేంద్రంపై వత్తిడి తెచ్చేందుకు నవంబర్‌లో చలో పార్లమెంట్ ఆందోళనా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో రవాణారంగ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి ఫెడరేషన్ నగర కార్యదర్శి అజయ్‌బాబు అధ్యక్షత వహించారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు రమేష్, రాములు, ఎమ్‌డీ ఫాజిల్, మొయిద్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల నుంచి తప్పుకోవాలనుకుంటున్నా....

- ఇష్టాగోష్టిలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గత ఎన్నికల నుంచి రాజకీయాలు చాలా కమర్షియల్‌గా మారాయని ఎంపీ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాజకీయాల నుంచి తప్పుకుంటే గౌరవంగా ఉంటుందని అనుకుంటున్నట్టు వెల్లడించారు. 30 ఏండ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నాను కాబట్టి అక్టోబర్‌లోనో, నవంబర్‌లోనో రాజకీయాల్లో నుంచి తప్పుకుంటే బాగుంటుందని అనుకుంటున్నట్టు వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తనను కలిసి విలేకర్లతో ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లోకి వస్తుందో, లేదో తనకు తెలియదన్నారు. కాంగ్రెస్ నుంచి ఎవరో పెద్ద నాయకులు షర్మిలతో మాట్లాడినట్టు అనిపిస్తున్నదని వివరించారు. బీజేపీ ఊపు తగ్గుతున్నదని చెప్పారు. బీజేపీలో ఎవరు మాట్లాడినా సీరియస్‌గా ఆ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని తెలిపారు. బీజేపీలో ఇన్ సైడర్స్ వర్సెస్ అవుట్ సైడర్స్ నడుస్తున్నదని చెప్పారు. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోడీ అపహాస్యం చేశారని విమర్శించారు. పార్లమెంట్ తలుపులు మూసేసి తెలంగాణ ఇచ్చారనీ పార్లమెంట్‌లో మోడీ ఆరోపించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటుపై ఆనాడు హోంమంత్రితో రెండు సార్లు చర్చించానని తెలిపారు. అప్పటి లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్ ఎంతో ధైర్యంతో తెలంగాణ బిల్లును పాస్ చేశారని పేర్కొన్నారు. మీరాకుమార్ ధైర్యం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఇప్పుడు ఏలుతున్న వారు తపస్సు చేసినా తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఉద్యోగాలకు సంబంధించి తెలంగాణకు అన్యాయం జరుగుతున్నదన్నారు. 1200 మంది బలిదానాలు చేశారని గుర్తుచేశారు.

కేజీబీవీ బదిలీలకూ పైరవీల బెడద

పలువురు రాజకీయ నాయకుల జోక్యం

- లోపించిన పారదర్శకత
- ఖాళీలను దాచిన ఎస్పీడీ కార్యాలయం
- ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయ బదిలీలు పైరవీలతో దొడ్డిదారిన జరుగుతాయి. కొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులు, కొన్ని ఉపాధ్యాయ సంఘాలు పైరవీ చేసి ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాలతో అధికారులు చేపడతారు. అయితే కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో పనిచేసే ఉపాధ్యాయుల బదిలీలకూ పైరవీ బెడద తప్పడం లేదు. సుదూరంగా చాలీచాలని వేతనంతో దశాబ్దాలుగా ఒకే చోట పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులు పదే పదే ప్రభుత్వాన్ని కోరిన మేరకు ఎట్టకేలకు బదిలీలకు అనుమతించింది. బదిలీల పారదర్శకతకు ప్రభుత్వం పాతరేసినట్టుగా విమర్శలు వస్తున్నాయి. అస్మదీయులకు అర్హత లేకున్నా, దరఖాస్తు చేయకున్నా, అనుకూలమైన స్థానాలను కట్టబెట్టేందుకు కొందరు పైరవీలకు తెరలేపినట్టు తెలుస్తున్నది. ఆన్‌లైన్ బదిలీలను కూడా ఎలా దుర్వినియోగం చేయొచ్చో విద్యాశాఖను చూసి నేర్చుకోవాల్సిందేనని ఉపాధ్యాయులు విమర్శిస్తున్నారు. వ్యక్తిగత అవసరాలు, భార్యాభర్తలు ఉద్యోగులు, అనారోగ్యం తదితర కారణాలతో అనుకూలమైన ఖాళీకి బదిలీ కోరుకుందామని దరఖాస్తు చేసిన ఉపాధ్యాయులకు ఆప్షన్లు ఇచ్చుకునే సమయానికి వారు కోరుకున్న స్థానం కనపడకపోయేసరికి ఆందోళన చెందుతున్నారు. ఎప్పటినుంచో ఖాళీగా ఉండి బదిలీలకు ముందు డీఈవో కార్యాలయం ప్రకటించిన ఖాళీల జాబితాలో ఆప్షన్లు ఇచ్చుకునే సమయానికి అవి మాయమైపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొందరు ఉద్యోగులు ఆ ఖాళీలను ఎందుకు చూపడం లేదంటూ ఎస్పీడీని సంప్రదిస్తే, అవునా... అలాగా...ఉన్నవాటిల్లో ఆప్షన్ ఇవ్వండి అని హేళనగా మాట్లాడినట్టు కేజీబీవీ ఉపాధ్యాయులు వాపోతున్నారు. సంఘ నాయకులు అడిగినప్పుడు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు గట్టిగా నిలదీస్తే పైవారి ఆదేశాలమేరకే కొన్ని ఖాళీలను బ్లాక్ చేశామంటూ అధికారులు సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారు. అయితే ఆన్‌లైన్‌లో వారు కోరుకున్న స్థానాలు దక్కవనుకున్న కొందరు ఉద్యోగులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఖాళీలను బ్లాక్ చేయించుకున్నారని, ఇదే అదనుగా రాష్ట్ర కార్యాలయం స్థాయిలో మరికొన్ని ఖాళీలను బ్లాక్ చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ప్రహసనంలో పెద్ద ఎత్తున నగదు కూడా చేతులు మారినట్టు విమర్శలొస్తున్నాయి.

పారదర్శకంగా బదిలీలు నిర్వహించాలి : టీఎస్‌యూటీఎఫ్

కేజీబీవీ బదిలీలకు సంబంధించి బ్లాక్ చేసిన ఖాళీలన్నింటినీ ఓపెన్ చేయాలని. పారదర్శకంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో అక్రమ బదిలీలు ఒక ఆనవాయితీగా వస్తున్నదని శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కేజీబీవీ బదిలీల్లో అక్రమాలను అరికట్టకుంటే వాటిలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుంచి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

కేజీబీవీల్లో ఖాళీ ఉన్నా చూపించని పలు పోస్టులు

- ఉదా: వరంగల్ జిల్లాలోని పర్వతగిరి లో పనిచేసే ఎస్వో మాధవి అక్కడ నుంచి బదిలీ కాకుండానే ఆ పోస్ట్ ఖాళీగా చూపిస్తున్నారు. హన్మకొండ జిల్లాలో ఖాళీగా ఉన్న ధర్మసాగర్ ఎస్వో పోస్ట్‌ను బ్లాక్ చేశారు. ధర్మసాగర్ స్థానానికి బదిలీ కావాలనుకున్న పలువురు ఎస్వోలు అది ఖాళీ కనిపించక ఆందోళన చెందుతున్నారు.
- రంగారెడ్డి జిల్లా కొత్తూరు కేజీబీవీలో పీజీసీఆర్టీ సివిక్స్ పోస్ట్ ఖాళీగా ఉన్నది. కానీ ఆప్షన్ ఇచ్చేటపుడు ఆ పోస్టు ఖాళీగా చూపించడం లేదు.
- మంచాల మండలం పీజీసీఆర్టీ ఎకనామిక్స్ ఖాళీ ఉన్నా కనిపించడం లేదు.
- వరంగల్ జిల్లా పర్వతగిరిలో ఉన్న సీఆర్టీ తెలుగు నల్లబెల్లికి అలాట్ కావడం జరిగింది. కానీ అది ఖాళీగా చూపించడం లేదు.
- మహబూబ్‌నగర్ జిల్లాలోని కేజీబీవీ గండ్వీడ్‌లో పీజీసీఆర్టీ (నర్సింగ్) పోస్టు ఖాళీగా ఉన్నప్పటికీ దాన్ని చూపించడం లేదు.
- వరంగల్ జిల్లా వర్ధన్నపేట కేజీబీవీలో పీజీసీఆర్టి బాటనీ పోస్టును ఖాళీ చూపించడం లేదు.
- రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో సీఆర్టీ సోషల్ పోస్టు ఖాళీ అయినా అరైసింగ్ వేకెన్సీగా చూపించడం లేదు.
- నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు కేజీబీవీ ఎస్వో ఖాళీగా ఉన్నా చూపించడం లేదు.

ఇవే కాకుండా ఇంకా పలు ఖాళీలను అధికారులు బ్లాక్ చేసినట్టుగా తెలుస్తున్నది.

ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఉద్యమిద్దాం.. : ప్రొఫెసర్ కోదండరామ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదనీ, తమ సమస్యలపై గొంతెత్తితే..అణచి వేస్తున్నారనీ, దోపిడీ, దౌర్జన్యాలకు నిలయంగా తెలంగాణ మారిందనీ, అందుకే ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తమ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. నగర కార్యదర్శి నర్సయ్య అధ్యక్షతన జరిగిన సభలో కోదండరామ్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల పోరాటం ఫలితంగా తెలంగాణ ఏర్పడిందని చెప్పారు. అమరుల త్యాగాల పునాదులమీద రాష్ట్రం అవిర్భవించిందన్నారు. కొందరు తామొక్కరమే..ఈ తెలంగాణ తెచ్చినట్టు చెప్పుకోవటం శోచనీయమని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలతో పాటు తమ అస్థిత్వం కోసం జరిగిన పోరాటమని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో నాయకులు పై నుండి ఊడిపడలేదనీ, వారు ప్రజల నుంచే వచ్చారని చెప్పారు. పాట ప్రముఖ పాత్ర పోషించిందని తెలిపారు. ఆనాటి ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారందరినీ పక్కకు నెట్టి.. రాష్ట్రాన్ని ఒక కుటుంబం తమ చేతిలో బంధీగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌కు స్వార్థ ప్రయోజనాలు తప్ప..ప్రజల ప్రయోజనాలు ఏ మాత్రం లేవని విమర్శించారు. ఆధిపత్యం, దోపిడి, నియంతృత్వం లేని తెలంగాణ కోసం తిరిగి కొట్లాడుదామని పిలుపిచ్చారు. మన తోవ అయిపోలేదని భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి నరేశ్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినంక కూడా పోరాటం చేయాల్సి వస్తదని ఆనాడే ప్రొఫెసర్ జయశంకర్ చెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిమాండ్ నోటీసు

ఏదైతే, **అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్** (ఇకమీదట "ఆర్సిల్"గా పేర్కొనబడును) యొక్క అధీకృత అధికారి, కంపెనీల చట్టం, 1956 క్రింద ఇన్‌కార్పొరేట్ చేయబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ అండ్‌రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట తరువాత "చట్టం"గా పేర్కొనబడును) యొక్క సెక్షన్ 3 క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాతో రిజిస్టర్డు చేసుకొని, మరియు ఏదైతే, దిగువ పేర్కొన్న చార్టు యొక్క కాలంనెం.2లో పేర్కొన్నట్టుగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** నుండి రుణం పొందియున్నారు మరియు ఏదైతే, **ఆర్సిల్** దిగువ పేర్కొన్న చార్టు యొక్క కాలం నెం.2లో పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించి ఫైనాన్షియల్ అసెట్స్ సేకరించింది మరియు ఏదైతే **ఆర్సిల్**, చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్‌గా, మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదువబడే సదరుచట్టం సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని డిమాండ్ నోటీసు జారీచేసి, కాలంనెం.2లో పేర్కొన్నట్టుగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు నోటీసు తేది నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను దానిపై తదుపరి వడ్డీతో తిరిగిచెల్లించవలసిందిగా కోరినారు, కాని వివిధ కారణాలతోఅందులోని కొన్ని నోటీసులుబట్వాడా కాలేదు.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెం.	బాకీపడిన మొత్తం రూ.లో/ గడువు తేది	13(2) నోటీసు తేది
1.	రజిత తిరుపతి, విష్ణు వర్ధన్/ SHLHKMNG0000541	Rs.1479222.00	02-May-23
	సెక్యూర్డు అసెట్స్: జయంతి టవర్స్, శ్రీనివాస థియేటర్ ఎదురుగా, పద్మశాలి స్ట్రీట్, కరీంనగర్ వద్దగల 25చ.అ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతో 783చ.అ.ల నిర్మితమైన ఏరియా విస్తీర్ణంతో డోర్ నెం.1-3-118/21, 3వ అంతస్తు, నివాసిత ఫ్లాట్ నెం.302 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు ప్రీమైసెస్, దక్షిణం: ఫ్లాట్ నెం.303, తూర్పు: ఓపెన్ టు ప్రీమైసెస్, పడమర: 6అ.వెడల్పు కారిడార్.		
2.	కె. మల్లేష్, కె రత్నాదేవి/ / SBTHKMNG0000463 / STUHKMNG0000464	Rs.1998914.00 as on 30-Apr-23	02-May-23
	సెక్యూర్డు అసెట్స్: ముబారక్ నగర్ గ్రామపంచాయతీ లిమిట్స్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ (పత్రం నెం.6511/2008, తేది.05.11.2008) వద్దగల 181.66చ.గ.లు లేదా 151.88చ.మీ.ల విస్తీర్ణపు ముబారక్‌నగర్ గ్రామ శివారు, బి.సి.కాలనీ, ప్రభుత్వ హై స్కూల్ ఎదురుగా, మండలం & జిల్లా నిజామాబాద్ వద్దగల ఎల్.పి.నెం.10/1989 ప్రకారం సర్వేనెం.63, 64, & 66లోనిగల ఓపెన్ ప్లాట్ నెం.27పై నిర్మించిన ఇ.నెం.2-94/సి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం:రాములు ఖాళీ స్థలం, దక్షిణం: 25'-0 వెడల్పు రోడ్, తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం.28 & 29.		

ఇందుమూలంగా కాలం నెం.2లో పేర్కొన్నట్లుగా, రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం నెం.3లో చూపిబడిన తేదీ నాటికి సంబంధిత రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు సంబంధించిన చెల్లింపులు కనుగొనబడిన సదరు మొత్తాలుగా ఈ ప్రకటన ప్రచురించబడిన 60 రోజుల్లోగా కాలంనెం.3లో చూపినట్లుగా నరానరిమొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరబడినది. చెల్లింపులు చేయు తేదీ వరకు ఏదైతే, చెల్లింపులు చేయాల్సిన సరాసరి మొత్తంతోపాటు తదుపరి వడ్డీ మరియు ఇతర మొత్తాలు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ చెల్లించకుంటే, **ఆర్సిల్** వారు కాలమ్ నెం.4లో వివరించినట్లుగా ఆస్తులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్‌కు తగినచర్య తీసుకొంటుంది. చట్టం క్రింద మరియు దాని క్రింద నిర్దేశించిన ఇతర విధానాల్లో నోటీసు పంపించుటకు కూడా చర్యలు తీసుకోబడుతున్నాయి.

ప్రదేశం: కరీంనగర్
తేది: 03-06-2023

సం/- అధీకృత అధికారి
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
రిజిస్టర్డు ఆఫీసు: ది రూబీ, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028. టెలి: +91 2266581300. www.arcil.co.in
బ్రాంచి చిరునామా: యూనిట్/ ఆఫీస్ నెం.1008, 11వ అంతస్తు, వెస్టెండ్ మాల్, జనక్‌పురి జిల్లా సెంటర్, జనక్‌పురి వెస్ట్, న్యూ ఢిల్లీ-110058. టెలి: 011-46370406.
CIN-U65999MH2002PLC134884

సంపాదకీయం

ఐక్య ప్రతిఘటన

ఢిల్లీ పాలనా వ్యవహారాల్లో అంతిమ నిర్ణయాధికారాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి)కు దఖలు పరుస్తూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నిరంకుశ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాల మద్దతు అంతకంతకూ విస్తరిస్తుండటం మంచి పరిణామం. ఆర్డినెన్స్‌కు చట్ట రూపం ఇచ్చేందుకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు దానికి వ్యతిరేకంగా ఓటు వేస్తామని మంగళవారంనాడు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మధ్య జరిగిన భేటీ అనంతరం ఏచూరి ప్రకటించారు. మిగతా అన్ని విపక్ష పార్టీలూ ఏకతాటిపైకొచ్చి ఆర్డినెన్స్‌ను తిప్పికొట్టాలని పిలుపునిచ్చాయి. ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ఓటు వేసి రోల్‌బ్యాక్ చేయాలంటూ కేజ్రీవాల్ కొన్ని రోజులుగా ప్రతిపక్ష నాయకులను స్వయంగా కలుసుకొని మద్దతు సమీకరణ చేపట్టగా, పలు పార్టీల నుంచి సానుకూల స్పందన వ్యక్తం కావడం విశేషం. ప్రస్తుతం బీజేపీకి రాజ్యసభలో తగినంత బలం లేదు. కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలన్నీ సమన్వయంతో వ్యవహరించి రాజ్యాంగ విరుద్ధ ఆర్డినెన్స్‌ను వెనక్కికొట్టగలిగితే, రాజ్యాంగాన్ని, సమాఖ్య వ్యవస్థను, తుదకు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతున్న మోడీ ప్రభుత్వ దూకుడుకు కొంతైనా కళ్లెం పడుతుంది.

> ఈ పూర్వరంగంలో ఢిల్లీ అధికారాల్లో కేంద్ర పెత్తనం కోసం మోడీ సర్కారు తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కేవలం ఆ రాష్ట్రానికే పరిమితం కాదు. రేపొద్దున ఏ రాష్ట్రానికైనా రావొచ్చు. 'మనదాకా రాలేదు కదా అనుకుంటే మనదాకా వచ్చాక మనల్ని రక్షించడానికి ఎవరూ ఉండరన్న' హిట్లర్ కాలంనాటి జర్మనీ నానుడిని ప్రతిపక్షాలు మననం చేసుకోవాలి. బీజేపీ పట్ల అవకాశవాదంతో వ్యవహరించే వైసిపి, టిడిపి, జనసేన వంటి పార్టీలు ఆలోచించుకోవాల్సిన సమయం. 'ఢిల్లీ' ఆర్డినెన్స్‌ను పార్లమెంట్‌లో తిప్పికొట్టి రాజ్యాంగ, సమాఖ్య వ్యవస్థలను కాపాడుకోవాలి.



ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను కబ్జా చేసేందుకు మోడీ ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చింది. అధికారుల నియామకాలు, బదిలీలపై అధికారం ప్రజలతో ఎన్నికైన ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విస్పష్టంగా తీర్పు చెప్పినప్పటికీ, అధికారాలను ఎల్‌జికి అప్పగిస్తూ ఆర్డినెన్స్ తేవడం దౌర్జన్యపూరితం. కోర్టు ధిక్కారంతో పాటు న్యాయవ్యవస్థకు సవాల్ విసరడమే. పార్లమెంట్‌నూ పక్కనపెట్టింది మోడీ సర్కారు. ఏదైనా ప్రధాన అంశం ముందుకొచ్చినప్పుడు పార్లమెంట్‌లో కూలంకషంగా చర్చించి, అన్ని పక్షాల అభిప్రాయం తీసుకొని, బిల్లు ఆమోదింపజేసుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి. ఢిల్లీ ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీం తీర్పు వచ్చిన వెనువెంటనే, అదేదో కొంపలు మునిగిపోయినట్లు అత్యయిక ఉత్తర్వు తెచ్చింది మోడీ ప్రభుత్వం. అందుకు జాతి ప్రయోజనాలంటూ వక్ర భాష్యం లంకించుకుంది. జాతి ప్రయోజనాలు సుప్రీం రాజ్యాంగ ధర్మాసనానికి తెలీదని న్యాయస్థానంపైనే అభాండాలు మోపింది. ఆప్ ప్రభుత్వంపై కక్ష సాధింపు, తనకు సుప్రీంలో బెడిసికొట్టిందన్న బాధ తప్ప ఆర్డినెన్స్ తేవడానికి మరే కారణం కనిపించదు. మోడీ ప్రభుత్వ తొలినాళ్లల్లో ఆర్డినెన్స్‌ల వెల్లువపై నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ బహిరంగంగానే అసహనం తెలిపారు. కాబట్టి తాను అనుకున్నది రాజ్యాంగ విరుద్ధమైనా, కోర్టుధిక్కరణ అయినా ఏకపక్షంగా అమలు చేయడమే బీజేపీ ఎంచుకున్న బాట.

రాజ్యాంగం మన వ్యవస్థను ఫెడరల్ వ్యవస్థగా నిర్దేశించింది. కేంద్రం, రాష్ట్రాల అధికారాలను నిర్వచించింది. విభిన్న జాతుల, సంస్కృతుల, ప్రాంతాల సమాహారంగా ఉన్న దేశం మనుగడ సాగించాలంటే లౌకిక, సమాఖ్య స్ఫూర్తే అత్యుత్తమ పరిష్కారంగా భావించింది. కాగా ఆర్‌ఎస్‌ఎస్ మార్గదర్శకత్వంలో నడుస్తున్న మోడీ ప్రభుత్వం కేంద్రం వద్ద అధికారాలు కేంద్రీకరించేందుకు, రాష్ట్రాల హక్కుల్లోకి బలవంతంగా చొరబడేందుకు అన్ని విధాలా బరి తెగిస్తోంది. జిఎస్‌టి, మూడు వ్యవసాయ చట్టాలు, సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటు, వంటి విషయాల్లో రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకోవట్లేదు. విద్యుత్ సంస్కరణలపైనా అదే ధోరణి. ఈ పూర్వరంగంలో ఢిల్లీ అధికారాల్లో కేంద్ర పెత్తనం కోసం మోడీ సర్కారు తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కేవలం ఆ రాష్ట్రానికే పరిమితం కాదు. రేపొద్దున ఏ రాష్ట్రానికైనా రావొచ్చు. 'మనదాకా రాలేదు కదా అనుకుంటే మనదాకా వచ్చాక మనల్ని రక్షించడానికి ఎవరూ ఉండరన్న' హిట్లర్ కాలంనాటి జర్మనీ నానుడిని ప్రతిపక్షాలు మననం చేసుకోవాలి. బీజేపీ పట్ల అవకాశవాదంతో వ్యవహరించే వైసిపి, టిడిపి, జనసేన వంటి పార్టీలు ఆలోచించుకోవాల్సిన సమయం. 'ఢిల్లీ' ఆర్డినెన్స్‌ను పార్లమెంట్‌లో తిప్పికొట్టి రాజ్యాంగ, సమాఖ్య వ్యవస్థలను కాపాడుకోవాలి.

ప్లాస్టిక్‌తో పర్యావరణ సంక్షోభం



ప్రపంచం 50ఏండ్లుగా ప్రపంచ పర్యావరణ దినాన్ని జరుపు కుంటున్నది. పర్యావరణ చైతన్యాన్ని ప్రజల్లో నింపే కార్యక్రమ 50వ వార్షికోత్సవాన్ని జూన్ 5న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో కోట్ డెల్‌వాయిర్‌లో జరుపుకోబోతున్నాం. పుడమి, పర్యావరణాన్ని కాపాడుకోవాలన్న లక్ష్యంతో మొదలైన ఈ చైతన్యయాత్ర గత 50ఏండ్లలో ఏం సాధించిందీ, పర్యావరణం ఏ మేరకు మెరుగైందీ సమీక్షించుకునే సందర్భం కూడా ఇది. మెరుగుదల మాట అటుంచి పర్యావరణం పెనం మీది నుండి పొయ్యిలోకి పడినట్టుగా తయారయింది. ప్రపంచం ఇప్పుడు మూడు సంక్షోభాల మధ్య కొట్టుమిట్టాడుతోంది. వాతావరణ మార్పు పెను సంక్షోభానికి తోడు ప్రకృతి జీవవైవిధ్యం కనుమరుగు కావటం, కాలుష్యం - వ్యర్థాలు పడగవిప్పటంతో చావోరేవో తేల్చుకోవలసిన పరిస్థితి తలెత్తింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుగా ఐక్యరాజ్యసమితి పేర్కొన్న ఏ ఒక్క లక్ష్యమూ గడపదాటని స్థితి. భూగోళం ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్న వాతావరణ మార్పును నిరోధించే కీలక 'క్లైమేట్ చర్యలు' తీసుకోవడానికి మీనమేషాలు లెక్కపెడుతున్నాయి. ప్రపంచ దేశాలు మరీ ముఖ్యం గా కాలుష్యపు పొగబెట్టి ప్రపంచాన్ని ప్రమాదపు అంచున నిలబెట్టిన అమెరికా వంటి ధనికదేశాలు వాతావరణ మార్పునకు కారణమైన హరిత గృహ వాయువుల నియంత్రణకు పెట్రోలు ఉత్పత్తుల వినియోగానికి అడ్డుకట్టవేయడానికి అంగీక రించడం లేదు. ఈ నేపథ్యంలో తక్షణం పర్యావరణాన్ని కాపాడే క్లైమేట్ చర్యలు' చేపట్టాలనే అత్యవసర డిమాండ్‌తో ఈ పర్యావరణ దినం జరుపుకోవలసి ఉంది.

ప్లాస్టిక్ కాలుష్యానికి స్వస్తి చెప్పేందుకు కాలుష్య నివారణ మార్గాలపై కేంద్రీకరించాలని పిలుపునిచ్చింది ఐక్యరాజ్యసమితి. ప్లాస్టిక్ కాలుష్యానికీ వాతావరణ మార్పుకూ మధ్య విడదీయలేని బంధం ఉంది. ప్రధానంగా ప్లాస్టిక్ పెట్రోలియం ఉత్పత్తి. ఇది పెట్రోలియం సహజవాయువుల నుండి తయారవుతుంది అంటే ప్లాస్టిక్ ఉత్పత్తి వాతావరణ మార్పును మరింత వేగిర పరుస్తుంది. ప్లాస్టిక్‌ను కాల్చటం వలన ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఈ భూమ్మీద ప్రతి మనిషి రోజుకు 50వేలకు పైగా ప్లాస్టిక్ రేణువులను తెలియకుండానే తినేస్తున్నాడు. ఇంకా ఎన్ని శ్వాసిస్తున్నాడో అంచనా లేదు. ఇదంతా ప్రధానంగా మనం ఒకేసారి వాడిపడేసే ప్లాస్టిక్ తెస్తున్న అనర్థం. వాడిపడేసే ప్లాస్టిక్ సంచులు మొదలు వాటితో చెరువులు, నదులతో పాటు సముద్రాలు కూడా కాలుష్య కాసారాలయ్యాయి. ఇదిలాగే పెచ్చుమీరితే 2050 నాటికి మన సముద్రాల్లో చేపలకు బదులు ప్లాస్టిక్ వ్యర్థాలుంటాయని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పును అదుపులో పెట్టడంలో సముద్రాలు మనకు సహజ మిత్రులు. భూ ఉపరితలం నుండి వెలువడే సీఓ2ను తనలో ఇముడ్చుకునే శక్తి సముద్రాలకుంది. సముద్రాల్లో నివసించే మొక్కలు, జంతువులకు ప్లాస్టిక్ వ్యర్థాలు మరణశాసనం రాస్తున్నాయి. ప్రపంచంలోనే అన్నింటికంటే ఎత్తైన పర్వతం ఎవరెస్టు సముద్రంలో అత్యంతలైతన ప్రాంతం మరియానా ట్రెంచ్ అని కూడా తెలిసిందే. ఇక్కడికి చేరుకోవటం ఎంత కష్టమో చెప్పనవసరం లేదు. కాని ఇక్కడ కూడా చిన్న ప్లాస్టిక్ ముక్కలున్నాయంటే ఆశ్చర్యంగా ఉంది కదూ! కాని ఇది వాస్తవం. కాలుష్య రక్కసి విశ్వరూపానికి ఇవి కొన్ని ఉదాహరణలు. మన మారుమూల పల్లెల్లో నుంచి నీళ్లు దొరకవేమో గాని కోకోకోలా, పెప్సికోలా వంటి శీతల పానీయాలు తేలిగ్గా దొరుకుతాయి. ఒక్క కోకోకోలా కంపెనీకే నిముషానికి రెండు లక్షల ప్లాస్టిక్ సీసాలు తయారు చేస్తోందంటే దీని తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ప్లాస్టిక్ కాలుష్యం గురించి మరీ ఇంతగా భయపడటమెందుకంటే ఇవి మట్టిలో కలిసిపోవు. వందల సంవత్సరాలు ఏ జీవికీ లొంగకుండా నేలపొరల్లో నిలిచిపోతాయి. ఒక ప్లాస్టిక్ కప్పు 50 సంవత్సరాలు వాడేసి ప్లాస్టిక్ రుమాలు 450 సంవత్సరాలు కరగదంటే నమ్మగలరా! సముద్ర ఆవరణ వ్యవస్థ మరో ఇరవై సంవత్సరాలలో కుప్పకూలిపోతుందని గ్లోబల్ సముద్ర పర్యావరణ సర్వే అంచనా వేసింది. ప్లాస్టిక్ ఉత్పత్తిని 55శాతానికి తగ్గించాలని నిపుణుల సూచన. వాడిన వాటిని తిరిగి వినియోగంలోకి తెచ్చే పనికి ఆయా కంపెనీలు బాధ్యత వహించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టటం అవసరం. వాడిన ప్లాస్టిక్‌ను తిరిగి ఇస్తే వారికి డబ్బిస్తామంటే కొన్నవాళ్లే జాగ్రత్తగా తిరిగి ఇస్తారు. మనదేశంలో ఉత్పత్తి అయిన ప్లాస్టిక్‌లో స్వల్ప భాగమే పునర్వినియోగానికి వచ్చి దాదాపు 85శాతం వ్యర్థాలుగా పర్యావరణంలోకి చేరుకుంటున్నది. అన్ని పరిశ్రమలు 2030 నాటికి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను కాలుష్య రహితంగా, విషపదార్థలు విడుదల చేయకుండా రీసైకిల్ చేయాలి. కార్పొరేట్‌ల సామాజిక బాధ్యత అంటే అదే కదా! ఇన్ని అనర్థాలకూ మూలం మనం ఎంచుకున్న అభివృద్ధి నమూనాలోనే ఉంది. సమాజ క్షేమం, భూగోళం ఉనికి కంటే అభివృద్ధి ముఖ్యం కాదు. పర్యావరణ పరిరక్షణ రాజకీయ పార్టీల ఎజెండాలోకి వచ్చేలా పర్యావరణ ఉద్యమాలతో ఒత్తిడి తేవాల్సి ఉంది.



ప్రొ॥ కట్టా సత్యప్రసాద్

మళ్లీ బ్యాంకుల ప్రయివేటీకరణ పల్లవి అందుకున్న నిర్మలమ్మ!

నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మాట్లాడుతూ బ్యాంకుల ప్రయివేటీకరణ షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగుతుందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దేశ విశాల ప్రయోజనాలను పట్టించుకోకుండా ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరించే చర్యలు తీసుకుంటుండడం సమర్థనీయం కాదు!! ఆర్థికమంత్రి ప్రకటన బట్టి ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రయివేటుపరం చేయడం ప్రభుత్వ ప్రాధమ్యంగా మారిందని అర్థం అవుతోంది. 1969కి ముందు అనేక సందర్భాలలో పార్లమెంటులో వామపక్ష పార్లమెంట్ సభ్యులు బ్యాంకులను జాతీయం చేయాలన్న డిమాండును లేవనెత్తుతూ వచ్చారు. దేశంలో ఆదాయాల పంపిణీ ఏ తీరుగా ఉందో అధ్యయనం చేసిన పి.సి.మహల్‌నోబిస్ కమిటీ 1960 నాటికి దేశంలోని పదిశాతం మంది సంపదలో 40శాతం వాటా పొందు తున్నారని తేల్చింది. దేశంలో గుత్తసంస్థల తీరును అధ్యయనం చేసిన మోనోపలీస్ ఎంక్వైరీ కమిషన్ 1964 నాటికి దేశంలోని పరిశ్రమలలో 85శాతం కొద్దిపాటి గుత్తసంస్థల చేతుల్లో ఉన్నాయని తెలిపింది. 1947-1951 మధ్య 205ప్రయివేటు బ్యాంకులు బోర్డులు తిప్పేశాయి. 1951లో 567 ప్రయివేటు బ్యాంకులు ఉంటే 1969 నాటికి అవి కాస్తా 91 అయ్యాయి. ప్రయివేటు బ్యాంకులెంత దివాలా తీశాయో దీనినిబట్టి స్పష్టం అవుతున్నది.



పి. సతీష్
9441797900


> ప్రధాన మంత్రి పేరు మీద ఉన్న జీవన జ్యోతి బీమా యోజన, జనశ్రీ బీమా యోజన పథకాలలో ఎల్ఐసి, ప్రభుత్వ రంగ సాధారణ బీమా సంస్థల భాగస్వామ్యం 96శాతం ఉంటే, ప్రయివేటు బీమా సంస్థల భాగస్వామ్యం కేవలం 4శాతం మాత్రమే. జన్‌ధన్ యోజన పథకంలో ప్రభుత్వరంగ బ్యాంకుల వాటా 97శాతం ఉంటే, ప్రయివేటు బ్యాంకుల వాటా కేవలం 3శాతం. ఇవి ప్రభుత్వ గణాంకాలు!! నష్టాలు వచ్చే సామాజిక పథకాల్లో ప్రయివేటు బ్యాంకులు, బీమా సంస్థల పాత్ర నామమాత్రంగా ఉంది!! అయినా, ప్రభుత్వరంగ బ్యాంకు, బీమా కంపెనీల ప్రయివేటీకరణకు ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగడం తీవ్ర అభ్యంతరకరం.

1969లో బ్యాంకుల జాతీయకరణపై పార్లమెంట్‌లో జరిగిన చర్చలో ఆనాడు యువ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న అటల్ బిహారీ వాజ్‌పేయి పాల్గొని బ్యాంకుల జాతీయకరణను వ్యతిరేకిస్తూ నాలుగు అంశాలు పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయకరణ ఒక వికృతమైన చర్య అని, అవసరం లేనిదనీ అకారణమైనదనీ, అనుచితమని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ రంగ సంస్థల పట్ల బీజేపీ వైఖరికి నిలువెత్తు తార్కాణం. అయితే, ఆనాడు కాంగ్రెస్, వామపక్ష పార్టీలు బ్యాంకు జాతీయకరణకు పట్టుపట్టడం వల్లనే అది సాకారం అయ్యింది. బ్యాంకుల జాతీయకరణ (1969, 1980) జరిగిన నాటి నుండి బ్యాంకింగ్ రంగం గణనీయంగా పురోగతి సాధించింది. 1969లో మన దేశంలో మొత్తం ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లు మొత్తం రూ.5000 కోట్లు కాగా, 2021 నాటికి అవి రూ.157 లక్షల కోట్లకు పెరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో, మారుమూల ప్రాంతాల్లో సైతం పెద్ద ఎత్తున బ్యాంక్ శాఖలు ప్రారంభించిన ఘనత ప్రభుత్వ రంగ బ్యాంకులదే. 1969లో మొత్తం బ్యాంక్ శాఖల సంఖ్య 8000 కాగా, 2021 నాటికి ఆ సంఖ్య 1,18,000కు పెరిగింది. ఆర్థిక వ్యవస్థలో కీలకరంగాలైన వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాలు విశేష ప్రయోజనం పొందడంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు కీలకపాత్ర పోషించాయి.

దేశంలో బ్యాంకింగ్ రంగ చిత్రం 1991 నుండి పెనుమార్పులకు లోనయింది. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల ఒత్తిడికి తలొగ్గిన ప్రభుత్వాలు నయా ఉదారవాద విధానాలను అమలు చేయడం ప్రారంభించాయి. ఎవరికైనా రూ.ఒక కోటికి మించి రుణం ఇవ్వాలంటే రిజర్వుబ్యాంకు నుండి ముందస్తు అనుమతి ఉండాలన్న నిబంధనను తొలగించారు. వ్యవసాయం, సంబంధిత రంగాలకు, బలహీన వర్గాలకు రుణాలు ఇవ్వడం ప్రథమ ప్రాధాన్యతగా ఉండాలన్న విధానాన్ని ఆచరణలో అమలు చేయకుండా నీరుగార్చారు. గుత్తపెట్టుబడుల నిరోధ చట్టం (ఎంఆర్‌టిపి యాక్టు)ను రద్దుచేశారు. క్రమేపీ బ్యాంకింగ్ రంగంలో విదేశీ పెట్టుబడులను 74 శాతానికి పెంచారు. అనేక ప్రభుత్వ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాలను దాదాపు 40శాతం పైగా అమ్మివేశారు. దీంతో బ్యాంకుల ప్రయివేటీకరణకు మార్గం సుగమం అయ్యింది. 2008లో వచ్చిన ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలోనూ వందల సంఖ్యలో ప్రయివేటు బ్యాంకులు దివాలా తీశాయి. 180ఏండ్ల చరిత్ర కలిగిన లెహమాన్ బ్రదర్స్, జేపీ మోర్గాన్ ఛేజ్, గోల్డ్ మ్యాన్ శాక్స్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మోర్గాన్ స్టాన్లీ, మెరిన్ లించ్, లాయిడ్స్, బ్యాంక్ ఆఫ్ స్కాట్లాండ్ వంటి అంతర్జాతీయ బ్యాంకింగ్ దిగ్గజాలు సైతం కేవలం మొండి బకాయిల కారణంగా కుప్పకూలాయి. ఇవన్నీ ప్రభుత్వ ఉద్దీపన ప్యాకేజీ ద్వారా, ప్రజల సొమ్మును వాటిలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మాత్రమే నిలదొక్కుకున్నాయి.

బడాబాబులకు రుణాలు మాఫీ

2008 ఆర్థిక సంక్షోభం నుంచి మన దేశం నిలదొక్కుకొని గట్టెక్కడానికి ప్రభుత్వరంగ బ్యాంకులే ముఖ్య కారణమని ప్రపంచ దేశాలు కొనియాడాయి. మరి మన దేశంలో ప్రయివేటీకరణ తర్వాత మన బ్యాంకులు దివాలా తీస్తే వాటికి జవాబుదారు ఎవరు? ప్రజల సొమ్ముకు ఎవరు బాధ్యత వహిస్తారు? ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రయివేటీకరణ దేశాభివృద్ధిని వెనుక బాట పట్టించడమే గాక, ప్రజల కష్టార్జితాన్ని, విలువైన పొదుపును ప్రయివేటు వారికి, కార్పొరేట్లకు అప్పగించడం అవుతుంది. ప్రయివేటీకరణ సమర్థకులు ప్రభుత్వాల ప్రయివేటీకరణ విధానాలను సమర్థించేందుకు ప్రభుత్వ రంగ బ్యాంకులపై లేనిపోని అభాండాలను మోపుతున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు నష్టాల్లో ఉన్నాయన్న వాదనలు ఈ కోవలోనివే. గత మూడేండ్లుగా ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.2లక్షల కోట్ల నిర్వహణ లాభాలు ఆర్జిస్తున్నాయి. గత పదిహేనేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకులు ఆర్జించిన మొత్తం నిర్వహణ లాభాలు రూ.20,43,278 కోట్లు. ప్రభుత్వ పెద్దల అనుయాయులు బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు భారీగా ఎగ్గొట్టడం వల్ల మాత్రమే, ప్రభుత్వ రంగ బ్యాంకులకు నష్టాలు వస్తున్నాయి. గత ఆరేండ్లలో ప్రభుత్వ బ్యాంకుల 11లక్షల కోట్ల రూపాయల పారు బకాయిలను మాఫీ చేశారు. ప్రభుత్వ బ్యాంకుల పారు బకాయిల్లో 73శాతం హెయిర్ కట్ చేస్తున్నారు. 'హెయిర్ కట్' పేరుతో భారీ బకాయిలు పడిన సంస్థలను అతితక్కువ మొత్తం చెల్లించి బడా గుత్తసంస్థలు చేజిక్కించుకోగలుగుతున్నాయి. ఇది ఉద్దేశ్య పూర్వకంగా బ్యాంక్ రుణాలు ఎగ్గొడుతున్న బడా బాబులపై ప్రభుత్వాల కున్న జాలి, దయ!! రైల్వేల తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించేది ప్రభుత్వ బ్యాంకింగ్ రంగం. దేశంలో పెద్దఎత్తున వ్యవసాయ రంగానికి రుణాలిచ్చి వెన్నుదన్నుగా నిలుస్తున్నది ప్రభుత్వ బ్యాంకులే. చదువుకున్న, వెనుకబడిన, షెడ్యూల్డ్ కులాల వ్యక్తులకు రిజర్వేషన్ల ద్వారా ఉపాధి, ఆర్థిక సాయం కల్పిస్తున్నది ప్రభుత్వ బ్యాంకింగ్ రంగమే. ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పేరుతో 50కోట్లపై చిలుకు 'జన్‌ధన్' ఖాతాలను తెరిచింది ప్రభుత్వ బ్యాంకులే.



కేంద్ర ప్రభుత్వం నిర్వహించమన్న సామాజిక పథకాలను కేవలం ప్రభుత్వ రంగమే నిర్వహిస్తోంది.

ప్రధాన మంత్రి పేరు మీద ఉన్న జీవన జ్యోతి బీమా యోజన, జనశ్రీ బీమా యోజన పథకాలలో ఎల్ఐసి, ప్రభుత్వ రంగ సాధారణ బీమా సంస్థల భాగస్వామ్యం 96శాతం ఉంటే, ప్రయివేటు బీమా సంస్థల భాగస్వామ్యం కేవలం 4శాతం మాత్రమే. జన్‌ధన్ యోజన పథకంలో ప్రభుత్వరంగ బ్యాంకుల వాటా 97శాతం ఉంటే, ప్రయివేటు బ్యాంకుల వాటా కేవలం 3శాతం. ఇవి ప్రభుత్వ గణాంకాలు!! నష్టాలు వచ్చే సామాజిక పథకాల్లో ప్రయివేటు బ్యాంకులు, బీమా సంస్థల పాత్ర నామమాత్రంగా ఉంది!! అయినా, ప్రభుత్వరంగ బ్యాంకు, బీమా కంపెనీల ప్రయివేటీకరణకు ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగడం తీవ్ర అభ్యంతరకరం.

ఉపాధి కల్పనపై ప్రయివేటీకరణ ప్రభావం

బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల నియామకాలు దాదాపు దశాబ్ద కాలంపాటు నిలిపివేయడమేగాక, లక్షలాది మందిని స్వచ్ఛంద పదవీ విరమణ పేరుతో సాగనంపారు. బ్యాంకింగ్‌లో ప్రభుత్వ వాటాలు అమ్మడం మొదలైన తరువాత నుండి ఇప్పటి దాకా దాదాపు 40శాతం పైగా వాటాలను ప్రభుత్వ బ్యాంకుల నుండి ఉపసంహరించడం జరిగింది. ఇప్పటికే 2 సార్లు పైగా స్వచ్ఛంద పదవీ విరమణను బ్యాంకింగ్ రంగంలో ఇవ్వడం జరిగింది. బ్యాంకింగ్ రంగంలో లక్షల్లో ఉద్యోగులు సమీప భవిష్యత్తులో రిటైర్ అవుతుంటే, కేవలం వేల సంఖ్యలో ఖాళీలు నింపుతామని ప్రకటిస్తున్నారు. ఇది యువత అవకాశాలకు గండి కొట్టడమే. రిజర్వ్ బ్యాంకు గణాంకాల ప్రకారం గతంలో 58శాతం గ్రామీణ రూరల్ శాఖలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉంటే, 2021 నాటికి వాటి సంఖ్య 29శాతానికి పడిపోయింది. 2020 ఏప్రిల్ నుంచి ఇప్పటిదాకా అమలు జరిగిన బ్యాంక్ విలీనాల కారణంగా 28 ప్రభుత్వరంగ బ్యాంకుల సంఖ్య నేడు 12కు చేరుకుంది. భవిష్యత్‌లో ఇది 4 లేక 5కు పరిమితం చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఇప్పటికే బ్యాంక్ విలీనాల మూలంగా వందలాది శాఖలు తగ్గించబడ్డాయి. దీని ప్రభావం భవిష్యత్ నియామకాలపై పడింది.

ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గినప్పటికీ, ప్రభుత్వరంగ బ్యాంక్ ఉద్యోగులు పెద్ద ఎత్తున కస్టమర్లకు సేవలు అందిస్తున్నారు. స్టేట్ బ్యాంక్‌లో ఉద్యోగి సగటున 1680మందికి సేవలు అందిస్తుంటే, అదే ప్రయివేటు రంగంలో అగ్రగామి బ్యాంక్ అయిన హెచ్‌డిఎఫ్‌సిలో ఉద్యోగి కేవలం 467 కస్టమర్లకు సేవలు అందిస్తున్నాడు. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇంకా విశేష సేవలు అందించాలంటే, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాఖలు తెరవాలి. ఉద్యోగుల సంఖ్య పెరగాలి. ప్రస్తుతం అమలు జరుగుతున్న ప్రయివేటీకరణ విధానాల వలన ఇది సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ఏ కార్పొరేట్ల వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకులలో భారీగా పారు బకాయిలు పెరుగుతున్నాయో, వారి ప్రయోజనాల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రయివేటీకరించాలని చూడటం, వారికి బ్యాంకులను అప్పగించాలని చర్యలు తీసుకోవడం బాధాకరం ప్రభుత్వ రంగ బ్యాంకులకు సరిపడినంత మూలధనాన్ని పెంచాలని, ఉద్దేశ్యపూర్వకంగా బ్యాంకు అప్పులు ఎగ్గొడుతున్న వారి ముక్కు పిండి బాకీలు వసూలు చేసేలా కఠిన చట్టాలు రూపొందించాలని, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రయివేటీకరణ విడనాడాలని కార్మిక వర్గం, దేశభక్తి కలిగిన ప్రజలు ఉవ్వెత్తున పోరాటాలు నిర్వహించాల్సి ఉంది.

> ప్రస్తుతం అమలు జరుగుతున్న ప్రయివేటీకరణ విధానాల వలన ఇది సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ఏ కార్పొరేట్ల వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకులలో భారీగా పారు బకాయిలు పెరుగుతున్నాయో, వారి ప్రయోజనాల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రయివేటీకరించాలని చూడటం, వారికి బ్యాంకులను అప్పగించాలని చర్యలు తీసుకోవడం బాధాకరం ప్రభుత్వ రంగ బ్యాంకులకు సరిపడినంత మూలధనాన్ని పెంచాలని, ఉద్దేశ్యపూర్వకంగా బ్యాంకు అప్పులు ఎగ్గొడుతున్న వారి ముక్కు పిండి బాకీలు వసూలు చేసేలా కఠిన చట్టాలు రూపొందించాలని, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రయివేటీకరణ విడనాడాలని కార్మిక వర్గం, దేశభక్తి కలిగిన ప్రజలు ఉవ్వెత్తున పోరాటాలు నిర్వహించాల్సి ఉంది.

ఆరోగ్య సర్వేలో వికలాంగులకు స్థానం లేదా?

'మన దేశంలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) ఆరవ రౌండ్‌సర్వే ఈనెలలో ప్రారంభమవుతుంది. వచ్చే సంవత్సరంలోపు సర్వే పూర్తి చేసి రిపోర్ట్ వెల్లడి చేస్తాం. ఆరోగ్యం, జనాభా, లింగ సమానత్వంలో పురోగతిని సర్వే ద్వారా అంచనా వేస్తాం. సర్వే నిర్వహణ కోసం అవసరమైన చర్యలు, ప్రశ్నలు గతంలో జరిగిన సర్వేల మాదిరిగానే ఉంటాయి' ఆరోగ్య పరిశోధన విభాగం కార్యదర్శి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహ్లా ప్రకటన ఇది. అయితే గతంలో ఎన్ఎఫ్‌హెచ్ఎస్ సర్వేలో వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి ఉన్నటువంటి అవకాశాన్ని ఈసారి రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సాంకేతిక పరమైన కారణాలను సాకుగా చూపుతోంది. వికలాంగులు అంటే కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి లెక్కేలేదు. 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' అంటూ దేశమంతా మోడీ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటూనే "సబ్ కా సాత్ వికలాంగులు కాదంటూ" తమ వైఖరిని స్పష్టం చేసింది.

దేశంలో మొదటి సారిగా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 1992-93, రెండవ సర్వే 1998-99, మూడవ సర్వే 2005-06, నాల్గవ సర్వే 2014-15, ఐదవ సర్వే 2018-19లో జరిగింది. ఆరవ రౌండ్ సర్వే ఈ సంవత్సరం ప్రారంభమై 2024లో ముగుస్తుంది. సర్వే కోసం ఖరారు చేసిన ప్రశ్నాపత్రంలో వైకల్యానికి సంబంధించిన ప్రశ్న ఒక్కటీ లేదు. "వైకల్యం అనేది వైద్యుల ధృవీకరణ ఆధారంగా నిర్ణయించబడుతుంది. మా సర్వేయర్లు వైద్యులు కాదు. వారు మెడికల్ సర్టిఫికెట్లను తనిఖీ చేయలేరని ఎన్ఎఫ్‌హెచ్ఎస్ అధికారులు పేర్కొనడం దురదష్టకరం. ఎన్ఎఫ్‌హెచ్ఎస్ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ సర్వే పత్రం నుంచి వికలాంగులకు సంబంధించిన ప్రశ్నను తొలగించమని కోరిందని, అందుకే ప్రశ్నను తొలగించామని అధికారులు చెప్పడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలి. కానీ ఎలాంటి శిక్షణ లేనటువంటి వారితో సర్వే జరిపించి వికలాంగులను సర్వే నుంచి మినహాయించే హక్కు ఎవరికీ లేదు. పైస్థాయిలో ఉన్న వ్యక్తులు తమకు అప్పగించిన ఉద్యోగ బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు పరచడానికి కృషి చేయాలి. అలా కాకుండా నేడు సమాజంలో వైకల్యంపై సమగ్రమైన అవగాహన లేనటువంటి అధికారులు ఉండడం వలన ఇలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. అధికారుల అనాలోచిత నిర్ణయం వలన వికలాంగులకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. భారతదేశంలో వికలాం గులను అన్ని రంగాల్లో భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వాలు ఒకవైపు చట్టాలు చేస్తుంటే మరోవైపు వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి సాంకేతికపరమైన కారణాలు చూపించి నిరాకరించడం ఎంతవరకు సమంజసం?



ఎం. అడివయ్య

సెన్సస్, నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (ఎన్ఎస్ఎస్ఓ), ఎన్ఎఫ్‌హెచ్ఎస్ డేటా ఆధారంగా వికలాంగుల కచ్చితమైన సమాచారం ప్రకటించ కుండా... సర్వే నిర్వహిస్తున్న సంస్థలు వారికి అనుకూలంగా ఉన్న అంశాల ఆధారంగా సర్వే నిర్వహించి వివరాలు నమోదు చేయడం వలన వికలాంగుల కచ్చితమైన సమాచారం రావడం లేదు. వివిధ కారణాల వల్ల 2021 జనాభా గణన



ఆలస్యమైన నేపథ్యంలో, ఇప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2011 జనాభా లెక్కల్లో ప్రకటించిన (ఏడురకాల వైకల్యాలు) సమాచారంపైనే ఆధారపడుతున్నారు. కానీ 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకల్యాల ఆధారంగా వాస్తవమైన గణాంకాలు ఇప్పటివరకు ప్రకటించలేదు. వికలాంగుల జనాభా లెక్కల విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జనాభా లెక్కల ప్రకారం 2011 వికలాంగుల జనాభా 2.21శాతంగా గుర్తించబడింది. ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 దీనిని 1శాతంగా పేర్కొంది. అంటే జనాభా లెక్కలకు ఎన్ఎఫ్‌హెచ్ఎస్ సర్వే వివరాలకు మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. గతంలో చేసిన సర్వేలో జరిగిన పొరపాట్లు ప్రస్తుతం చేస్తున్న సర్వేలో జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్‌పిఆర్‌డితో పాటు అనేక వికలాంగుల సంఘాల ప్రతినిధి బృందం... నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్‌లోని అధికారులను, నోడల్ డిపార్ట్‌మెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజ్‌ఎబిలిటీస్ (డిఇపిడబ్ల్యుడి) అధికారులను కలిసి... ఎన్ఎఫ్‌హెచ్ఎస్ సర్వేలో వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరింది.

కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో, ఎన్ఎఫ్‌హెచ్ఎస్ సర్వేలో వికలాంగులను మినహాయించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం మరింత తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. వికలాంగుల హక్కులపై ఐక్యరాజ్య సమితి కన్వెన్షన్ (యుఎన్‌సిఆర్‌పిడి) చేసిన తీర్మానాల గురించి మాట్లాడటం లేదు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం (ఆర్‌పిడబ్ల్యుడి) చట్టం, యూనిక్ డిస్ఎబిలిటీ ఐడి (యుడిఐడి) ప్రాజెక్ట్ ద్వారా కచ్చితమైన సమాచారం రావడానికి అవకాశం ఉంది. యుడిఐడి వెబ్‌సైట్ ప్రకారం, ఈ ప్రాజెక్ట్ పిడబ్ల్యుడి కోసం జాతీయ డేటాబేస్‌ను రూపొందించడం, వైకల్యం ఉన్న ప్రతి వికలాంగునికి ఒక ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డును జారీ చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పారదర్శకంగా వికలాంగులకు ప్రభుత్వ ప్రయోజనాలను సులభంగా అందించడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా వికలాంగులు అందరూ ఒక్కటే అనే భావన కలుగుతుంది. ప్రాజెక్ట్ అమలుపై కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ లేదు. సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వశాఖ 2021-22 వార్షిక నివేదిక ప్రకారం, 2022 జనవరి 1 నాటికి దాదాపు 1,74,25,905 మంది వికలాంగులు వైకల్య ధృవీకరణ పత్రాలు కలిగి ఉంటే 6.80లక్షల యుడిఐడి కార్డులు పంపిణీ చేశారు. 2011 జనాభా లెక్కల ద్వారా గుర్తింపు పొందిన వికలాంగుల సంఖ్య 2.68కోట్లుగా అంచనా. ఇప్పటి వరకు వారికి ధృవపత్రాలుగానీ కార్డులుగానీ పంపిణీ చేయలేదు.

దేశ పౌరులుగా వికలాంగులకు ఉన్నటువంటి అన్ని హక్కులు, అర్హతలను కోల్పోయే ప్రమాదం నేడు ఏర్పడుతున్నది. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేండ్లుగా వికలాంగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందని, 2016 ఆర్‌పిడబ్ల్యుడి చట్టాన్ని తామే తెచ్చామని గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ 2013 డిసెంబర్‌లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం బిల్లులో వికలాంగులకు ఉపయోగపడే అనేక అంశాలను పొందుపరిస్తే... ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వం వాటిని తొలగించి 2016లో చట్టం ఆమోదించింది. 2008లో ఐక్యరాజ్య సమితి వికలాంగుల హక్కుల ఒప్పందంపై (యుఎన్‌సిఆర్‌పిడి) భారత్ సంతకం పెట్టింది. యుఎన్‌సిఆర్‌పిడి స్ఫూర్తికి విరుద్ధంగా చర్యలు చేపడుతోంది. ఆ చట్టం ఉపోద్ఘాతంలో చెప్పినట్లుగా వికలాంగుల పట్ల వివక్ష పాటించకుండా చట్టాలను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. ఇతర చట్టాలు మార్చినట్లే వికలాంగుల చట్టాలనూ మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే దానికి వ్యతిరేకంగా ఎన్‌పిఆర్‌డి దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించింది. వికలాంగుల కోసం ఉన్నటువంటి 9 జాతీయ సంస్థలను విలీనం చేయాలని నిర్ణయిస్తే దానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం జరిగింది. నేషనల్ ట్రస్ట్ ఛైర్మన్‌ను 2014 నుండి నియమించడం లేదు. రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, వికలాంగుల ప్రధాన కమిషనర్ కార్యాలయాలు కూడా నేటికీ కమిషనర్ లేకుండా ఖాళీగా ఉన్నాయి. ఈ మూడు ముఖ్యమైన సంస్థల స్వతంత్రతను దెబ్బతీసే విధంగా కమిషనర్లు, ఛైర్మన్‌ను నియమించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రభుత్వం మరొకటి లేదు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది. వికలాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైంది.

పెండ్లి తర్వాత ప్రేమ..?

ప్రేమంటే ఒకరిని ఒకరు గౌరవించుకోవడం. ఒకరి అభిప్రాయాలను ఒకరు పంచుకోవడం. ప్రేమించే వ్యక్తి కోసం ఎన్నో త్యాగాలు చేస్తాం. అలాంటి ప్రేమ తరగని నిధిలా ఉండాలి. కాలంతో పాటు కరిగి పోకూడదు. ఇక ప్రేమించి పెండ్లి చేసుకున్న వారి మధ్య ఆ ప్రేమ మరింత రెట్టింపు కావాలి. బాధ్యతలు పెరిగినా ప్రేమ తగ్గకుండా చూసుకోవాలి. అప్పుడే ఆ బాధ్యతలు ఎంతో హాయిగా ఉంటాయి. లేదంటే ఇబ్బందులు వస్తాయి. అలాంటి సమస్యతోనే రాధిక ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది.

రాధిక ఇంటర్‌లో వున్నప్పుడు రాఘవను ప్రేమించింది. రాధిక వాళ్ళ బంధువుల ఇంటి దగ్గర రాఘవ ఉండేవాడు. ఒక ఫంక్షన్‌లో ఇద్దరికీ పరిచయం. ఆ పరిచయమే తర్వాత ప్రేమగా మారింది. అప్పట్లో రాధిక అడక్కపోయినా తనకు ఏం కావాలో తెలుసుకొని మరీ చేసేవాడు. ఇలా ఐదేండ్లు గడిచాయి. రాధిక బంధువులకు వాళ్ళ ప్రేమ గురించి తెలిసింది. 'ఆ అబ్బాయికి తాగే అలవాటు ఉంది. ఎలాంటి ఉద్యోగం లేదు. వాళ్ళ కుటుంబం కూడా అంత మంచిది కాదు, గొడవలు చేస్తుంటారు, అతన్ని పెండ్లి చేసుకుంటే కష్టాలు తప్పవు' అని చెప్పారు. అప్పటి నుండి రాధిక అతనితో మాట్లాడటం మానేసింది. రాఘవ మాత్రం రోజూ ఆమె కాలేజీ చుట్టూ తిరిగేవాడు. 'ఎందుకు నాతో మాట్లాడటం మానేశావు. నీతో మాట్లాడకుండా, నిన్ను చూడకుండా నేను ఉండలేను. నువ్వు ఏం చేయమంటే అది చేస్తాను. నాతో మాట్లాడు' అని బతిమాలాడు.

'నీకు తాగే అలవాటు ఉంది. ఎప్పుడూ గొడవలు చేస్తావంట! అవి మానేసి నా దగ్గరకు రా. అప్పుడు నీతో మాట్లాడతా' అంది రాధిక. 'నాది నిజమైన ప్రేమని నిరూపించుకుంటాను. అప్పుడే నీకు నా ముఖం చూపిస్తాను. తాగడం మానేస్తాను' అంటూ వెళ్ళిపోయాడు. అలా ఆమెకు రెండేండ్లు దూరంగా ఉన్నాడు. రాఘవ అన్నట్టుగానే తాగడం పూర్తిగా మానేశాడు. 'గొడవలకు దూరంగా ఉంటున్నాడు. స్నేహితులతో తిరగడం లేదు. ఎలాంటి గొడవలు లేవు. మంచిగా ఉద్యోగం చేస్తున్నాడు. చాలా మారిపోయాడు' అంటూ రాధిక బంధువులే ఆమెకు చెప్పారు.

రాఘవలో వచ్చిన మార్పుతో వారి ప్రేమ మళ్ళీ మొదలైంది. ఇద్దరూ తమ ప్రేమ గురించి పెద్దవాళ్ళకు చెప్పారు. వాళ్ళు ఒప్పుకోలేదు. స్నేహితుల సహాయంతో గుళ్ళో పెండ్లి చేసుకున్నారు. కూతురు ఇష్టం లేని పెండ్లి చేసుకుందని కుటుంబ సభ్యులు రాధికతో మాట్లాడటం మానేశారు. రాఘవ తల్లిదండ్రులు మాత్రం ఆరు నెలల తర్వాత మాట్లాడటం మొదలుపెట్టారు. రాఘవ లేనప్పుడు వాళ్ళ అత్త 'పెండ్లయి ఇన్ని రోజులైనా ఇంకా పిల్లలు లేరు, నీకింక పిల్లలు కారు' అంటూ రాధికను ఏదో ఒకటి అంటుండేది. 'వంట బాగోలేదు, బట్టలు ఉతకడం రాదు' అంటూ ఇలా ప్రతి విషయంలో ఏదో ఒకటి అంటూనే ఉండేది. ఏడాది తర్వాత రాధిక గర్భవతి అని తెలిసింది. రాఘవ తల్లి 'పిల్లలు పుడితే ఎవరు చూస్తారు, మీ అమ్మ వాళ్ళు నీతో మాట్లాడటం లేదు. వచ్చి మాతో ఉండండి' అన్నది. కానీ రాఘవకి అక్కడికి వెళ్ళడం ఇష్టంలేదు. 'మా ఇంట్లో అందరూ తాగేవాళ్ళే. నేను అక్కడికి వెళితే పాత స్నేహితులు కలుస్తారు. బలవంతంగానైనా తాగిస్తారు' అన్నాడు.

కానీ రాధిక 'మనకు పిల్లలు పుడతారు. వాళ్ళను చూసుకోవడానికి ఎవరో ఒకరు ఉండాలి. మీ అమ్మ మనకు సాయంగా ఉంటుంది. తనే రమ్మని అడుగుతుంది. మనం పోకపోతే బాధపడుతుంది. తల్లీ కొడుకులను విడదీసిన పాపం నాకెందుకు' అంటూ ఎలాగో రాఘవను ఒప్పించింది. రాధికకు బాబు పుట్టాడు. తర్వాత రాధిక తల్లిదండ్రులు కూడా ఆమెకు దగ్గరయ్యారు. అంతా బాగుంది అనుకుంటున్న సమయంలో రాఘవ మళ్ళీ తాగడం మొదలుపెట్టాడు. రాధిక వారిస్తే తాగేవాడు కాదు. కానీ ఆ మధ్య వాళ్ళ అమ్మ చనిపోయింది. అప్పటి నుండి తాగడం ఎక్కువైంది. 'ఎందుకు ఇలా తాగుతున్నావు' అంటే 'అమ్మ చనిపోయిన బాధ, తమ్ముడి పెండ్లి' అంటూ ఏదో వంకతో తాగుతూనే ఉండేవాడు.

కొన్నాండ్లకు పాప పుట్టింది. రాఘవ స్నేహితులతో తిరగడం ఎక్కువైంది. అర్ధరాత్రి వరకు బయటే వుండేవాడు. ఎందుకు ఇలా చేస్తున్నావు అంటే రాధికను కొట్టేవాడు. రెండు మూడు సార్లు అర్ధరాత్రి ఇంట్లో నుండి బయటకు నెట్టేశాడు. మీ ఇంటికి వెళ్ళిపో అనేవాడు. రాధిక గుమ్మం బయటనే కూర్చునేది. మత్తు దిగిన తర్వాత సారీ చెప్పేవాడు. ఇంట్లో వాళ్ళను కాదనుకుని చేసుకుంది. దాంతో తన బాధలు తల్లిదండ్రులకు చెప్పుకోలేకపోయింది. ఎలాగైనా భర్తను మార్చుకోవాలనుకుంది. కానీ లాభం లేదు. రాధిక ఏదైనా అంటే 'నీకు ఇష్టం లేకపోతే నన్ను వదిలేసి వెళ్ళిపో, నీకు దిక్కున్న చోట చెప్పుకో. నాకు నచ్చినట్టుగానే నేను ఉంటాను' అనేవాడు. అప్పటికి వాళ్ళ పెండ్లి జరిగి 18ఏండ్లు. రాఘవ, రాధికతో మాట్లాడటం మానేశాడు. ఆమె ఏమైనా చెప్పినా వినిపించుకోడు. ప్రతి దానికి చికాకు పడతాడు. లేదా గట్టిగా అరుస్తాడు. 'పిల్లల ముందు అలా చేస్తే వాళ్ళు ఏం నేర్చుకుంటారు' అని రాధిక ఏం మాట్లాడకుండా ఉండేది. ఇలాంటి పరిస్థితుల్లోనే తెలిసిన వారి ద్వారా ఐద్వా లీగల్‌సెల్‌కి వచ్చి...



'నా జీవితం ఎందుకు ఇలా తయారైంది. నేనూ మనిషినే కదా! నాకూ కోరికలు ఉంటాయి కదా! వాటిని మాత్రం పట్టించుకోడు. నాకు చనిపోవాలనిపిస్తుంది. కానీ నేను చనిపోతే నా ఇద్దరు పిల్లలను ఎవరు చూస్తారు' అంటూ కన్నీళ్లు పెట్టుకుంది. తన సమస్యకు ఓ పరిష్కారం చెప్పమంటూ లీగల్‌సెల్ సభ్యులను వేడుకుంది. 'గతంలో నాతో గంటలు గంటలు మాట్లాడేవాడు, నిన్ను చూడ కుండా ఉండలేను అన్నాడు. ఇప్పుడు నావైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదు. పెండ్లి తర్వాత ప్రేమ తగ్గి పోతుందా? పెండ్లి తర్వాత ప్రేమ పెరగాలి. కానీ ఇదేంటీ నా జీవితంలో ఇలా జరుగుతుంది. నాకేం అర్థం కావడం లేదు. ఇంట్లో ఉంటే ఇలాంటి ఆలోచనలతో పిచ్చెక్కు తుంది. అందుకే ఈ మధ్య ఉద్యోగానికి వెళు తున్నాను. రాఘవ నాతో కనీసం రెండు నిమిషాలు మాట్లాడినా చాలు అనిపిస్తుంది. ఆయనకు ఈ విషయం అర్థం కావడం లేదు' అంటూ బాధపడింది.

లీగల్‌సెల్ సభ్యులు రాఘవని పిలించి మాట్లాడితే 'రాధిక అంటే నాకు చాలా ఇష్టం, ప్రేమ. ఆమె లేకుండా నేను ఒక్క క్షణం ఉండలేను. అయినా నేను ఆమెకు ముందే చెప్పాను. మా వాళ్ళతో కలిసి ఉంటే తాగుడు అలవాటు అవుతుందని. నా మాట వినిపించుకోకుండా అందరితో కలిసి ఉంటే బాగుం టుందంటూ తీసుకువచ్చింది. నా స్నేహి తులు, బంధువులు నేను తాగను అంటే ఎగతాళి చేసే వారు. అందుకే మళ్ళీ తాగడం మొదలుపెట్టా' అన్నాడు.

దానికి సభ్యులు 'నువ్వేమి చిన్న పిల్లాడివి కాదు. ఎవరో ఏదో అంటున్నా రని తాగుతూ నీ భార్యా, పిల్లల్ని ఇబ్బంది పెడతావా? పైగా రాధికను కొడుతున్నావు. మాట్లాడడం మానేశావు. నిన్ను నమ్మి నీతో వచ్చింది. అలాంటి రాధికకు అన్యాయం చేస్తావా? బంధులు ఎగతాళి చేస్తే కొన్ని రోజులు చేస్తారు. తర్వాత వాళ్ళే మానేస్తారు. ఇప్పుడు చూడు నీ జీవితం ఎలాంటి స్థితికి వచ్చిందో. రాధిక నీకోసం ఎంతగా బాధపడుతుందో అర్థం చేసుకో. మీరు ప్రేమించిన రోజులు ఒకసారి గుర్తు చేసుకో. ఆమెతో కలిసి ఉండటానికి ఎంతగా ప్రయత్నించావు. నీ అలవాట్లు మానుకున్నావు. నీ ప్రేమ కోసం మళ్ళీ ఇప్పుడు అలా చేయలేవా? కావాలంటే ఇప్పుడు మళ్ళీ ఎక్కడైనా దూరంగా వెళ్ళి వుండండి. మీకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. నీ ఆరోగ్య పరిస్థితి కూడా అంతగా బాగున్నట్టు లేదు. నిన్ను భరించలేక రాధిక నిన్ను వదిలి వెళ్ళిపోతే ఏం చేస్తావు. ఒకసారి ఆలోచించి నిర్ణయం తీసుకో' అన్నారు.

లీగల్‌సెల్ వారు చెప్పింది విన్న అతను కాస్త ఆలోచనలో పడ్డాడు. 'మీరు చెప్పింది నిజమే. నా వల్ల రాధిక, పిల్లలు చాలా బాధపడుతున్నారు. మీరు చెప్పినట్టు ఇక తాగడం మానేస్తా. నా స్నేహితులకు, బంధువులకు దూరంగా ఇల్లు చూసుకుంటాం. ఇకపై రాధికకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటా' అని చెప్పి రాధికకు సారీ చెప్పి ఆమెను తీసుకుని ఇంటికి వెళ్ళాడు.

రాఘవని పిలించి మాట్లాడితే 'రాధిక అంటే నాకు చాలా ఇష్టం, ప్రేమ. ఆమె లేకుండా నేను ఒక్క క్షణం ఉండలేను. అయినా నేను ఆమెకు ముందే చెప్పాను. మా వాళ్ళతో కలిసి ఉంటే తాగుడు అలవాటు అవుతుందని. నా మాట వినిపించుకోకుండా అందరితో కలిసి ఉంటే బాగుంటుందంటూ తీసుకువచ్చింది. నా స్నేహితులు, బంధువులు నేను తాగను అంటే ఎగతాళి చేసేవారు. అందుకే మళ్ళీ తాగడం మొదలుపెట్టా' అన్నాడు.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

- వరలక్ష్మి, 9948794051

జిడ్డు తొలగిపోవాలంటే...



ఏదైనా పని మీద కొంచెం సేపు బయటకు వెళ్ళి వచ్చినా.. ఎండల వేడికి చెమట పట్టేస్తుంది. ముఖమంతా జిడ్డుగా అయిపో తుంది. ఫలితంగా ముఖం కళ తప్పి నల్లగా టాన్ ఏర్పడుతుంది. సున్నితత్వాన్ని కోల్పోతుంది. చర్మం కూడా ఫ్రెష్‌నెస్‌ను కోల్పోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో చర్మాన్ని ఫ్రెష్‌గా, సున్నితంగా, కాంతివంతంగా చేయాలనుకుంటే కొన్ని చిట్కాలు పాటిస్తే సరి..

- ○ టీస్పూన్ కొబ్బరినూనెలో ఒక టీస్పూన్ బేకింగ్ సోడా వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి చేతివేళ్లతో సున్నితంగా మర్దనా చేయాలి. పది నిమిషాల తర్వాత ముఖాన్ని శుభ్రంగా కడిగివేయాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై ఉన్న జిడ్డు తొలగిపోతుంది.
- ○ చర్మం సున్నితంగా ఉండాలంటే కొద్దిగా టమోటో గుజ్జులో నిమ్మరసం వేసి బాగా మిక్స్ చేసి ముఖానికి పట్టించి అరగంట తర్వాత శుభ్రం చేసుకుంటే వేడితాపాన్ని తగ్గించి చర్మాన్ని దృఢంగా ఉంచుతుంది.
- ○ టమాటాను తీసుకొని బాగా గుజ్జులా తయారుచేసి అందులో కొద్దిగా ఓట్ మీల్, ఒక చెంచా పెరుగు కలిపి, ఈ మిశ్రమాన్ని ముఖానికి మెడకు అప్లై చేయాలి. అరగంట తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల సన్ టాన్ తొలగించి చర్మం మెరిసేలా చేస్తుంది.
- ○ ఒక క్యారెట్‌ని తురుముకుని కొంచెం నీరు పోసి ఉడకపెట్టాలి. చల్లారిన తర్వాత కొంచెం పాలు కలిపి మిశ్రమంలా తయారుచేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి అరగంట తరువాత చల్లని నీటితో కడిగివేయాలి. ఇలా చేయడం వల్ల మీ ముఖం కాంతివంతంగా, మృదువుగా తయారవుతుంది.
- ○ వెల్లుల్లిని చిదిమి, దాని నుండి రసాన్ని వేరు చేయండి. దీనిని శుభ్రమైన గిన్నెలోకి తీసుకుని అందులో తాజా కలబంద గుజ్జును జోడించి కలపండి మొటిమలు మీద రాసి 10 నుండి 15 నిమిషాల తర్వాత సాధారణ నీటితో శుభ్రపరచాలి. ఇలా చేయడం వల్ల మొటిమల సమస్య తగ్గుతుంది.

ఆరోగ్యానికి మొక్కల పెంపకం...

ఇంట్లో మొక్కలు పెంచుకోవడం చాలా మందికి ఇష్టం. అవి ఇంటికి సహజ సౌందర్యాన్ని తీసుకువస్తాయి. ఇంట్లో మొక్కలు పెంచు కోవడం ఆకర్షణ మాత్రమేకాదు, కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇండోర్ ప్లాంట్స్ వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం...



మానసిక ఆరోగ్యం : ఇండోర్ మొక్కల పెంచుకోవడం వల్ల ఒత్తిడిని తగ్గించు కోవచ్చు. ప్రశాంతతను ఫీల్ అవుతారు. జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందట.

ఒత్తిడి, ఆందోళన తగ్గుముఖం : మొక్కల్లో ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ తక్కువ స్థాయిలో ఉంటుంది. అందువల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. ఈ మధ్య చాలా ఆస్పత్రులు తమ డిజైన్‌లలో మార్పులు చేసి మరీ మొక్కల పెంపకంపై దృష్టి పెడుతున్నారు.

రోగనిరోధక శక్తిని పెరుగుదల : ఇంట్లో మొక్కలు ఉండడం వల్ల రోగనిరోధక వ్యవస్థను పెంచుకోవచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మొక్కలు ఫైటో సైడ్లను విడుదల చేస్తాయి. ఇవి హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడడానికి సహాయపడే సహజ రసాయనాలు. అందువల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశాలను తక్కువ.

హాయి నిద్ర : లావెండర్ సహా జాస్మిన్‌తో సహా కొన్ని మొక్కలు మంచి నిద్రకు సహాయపడతాయి. ఇంట్లో, ఇంటి ఆవరణలో వీలైనంత ఎక్కువగా మొక్కలను పెంచుకుంటే మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని బాగు చేసుకోవచ్చు.

లైంగిక వాంఛ తీర్చాలి

(మొదటిపేజీ తరువాయి)

మహిళా రెజ్లర్లను అనుచితంగా ముట్టుకున్నారని, వారి ఛాతీపై చేతులు వేశారని, ఛాతీ నుంచి వీపువైపు తన చేతితో తడిమారని, వారిని వెంటాడారని ఈ ఫిర్యాదుల్లో ఆరోపించారు. ఈ ఫిర్యాదులు ఏప్రిల్ 21న నమోదయ్యాయనీ, రెండు ఎఫ్ఐఆర్‌లు ఏప్రిల్ 28న నమోదయ్యాయని పోలీసులు చెప్పారు. ఈ ఆరోపణలు రుజువైతే దోషికి సుమారు మూడేండ్ల వరకూ జైలు శిక్ష విధించవచ్చు.

ఆరుగురు ఒలింపియన్ల ఆరోపణల ఆధారంగా మొదటి ఎఫ్ఐఆర్‌ను, ఓ మైనర్ తండ్రి ఫిర్యాదు మేరకు మరొక ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. తనను బ్రిజ్ భూషణ్ అనుచితంగా ముట్టుకున్నారని, తన భుజాలను గట్టిగా నొక్కారని ఈ మైనర్ ఆరోపించింది. ఫొటో తీసుకోవాలనే సాకుతో ఆయన తనను గట్టిగా పట్టుకున్నారని తెలిపింది. తనను ఫాలో అవ్వొద్దని తాను బ్రిజ్ భూషణ్‌ను స్పష్టంగా కోరానని చెప్పింది.


తన భుజాలు, మోకాళ్లు, అరచేతులను సింగ్ అనుచితంగా ముట్టుకున్నారని ఓ రెజ్లర్ ఆరోపించారు. ఓరోజు ఆయన నన్ను పిలిచి టీషర్ట్ లాగారని, తన శ్వాస తీరును తెలుసుకునే నెపంతో తన ఛాతీని, పొట్టను అనుచితంగా ముట్టుకున్నట్టు తెలిపారు. ఓసారి నాకు తెలియని ఓ పదార్థాన్ని తీసుకొచ్చి తినమని చెప్పారని మరో ఫిర్యాదుదారు ఆరోపించారు. తనను ఆయన వైపునకు బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు. తనను కౌగిలించుకుని, తనకు లంచం ఇవ్వజూపారని మరో రెజ్లర్ ఆరోపించారు. తాను వరుసలో నిల్చున్నపుడు తనను అనుచితంగా ముట్టుకున్నారని మరో బాధితురాలు ఆరోపించింది. కోచ్ లేని సమయంలో తమ వద్దకు వచ్చి ఇలాగే అభ్యంతరకరంగా ప్రవర్తించేవారని అవార్డు గెలుచుకున్న ఓ రెజ్లర్ ఆరోపణలు చేశారు.

బ్రిజ్ భూషణ్ తమతో దారుణమైన రీతిలో బెదిరింపులు, అనుచితమైన, దారుణమైన రీతిలో బెదిరింపులు, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని రెజ్లర్లు పేర్కొన్నారు. 'ఆయనకు భయపడి మహిళా అథ్లెట్లు ఎప్పుడు బయటకు వచ్చినా బృందాలుగానే ఉండేవారం. అయినప్పటికీ.. ఆయన మా బృందంలో నుంచి ఒకరిని వేరుగా తీసుకెళ్లి అభ్యంతరకర ప్రశ్నలు అడిగేవారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయేవాళ్లం" అని ఓ బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది.

"విదేశాల్లో జరిగిన పోటీల్లో నేను గాయపడ్డాను. అప్పుడు ఆయన (బ్రిజ్ భూషణ్) నా వద్దకు వచ్చి.. తనతో సాన్నిహిత్యంగా ఉంటే ట్రీట్మెంట్ ఖర్చులన్నీ ఫెడరేషనే భరిస్తుందని చెప్పారు' అని మరో బాధితురాలు తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేసింది. ఫొటో తీసుకుందామంటూ తనను బలవంతంగా గట్టిగా హగ్ చేసుకున్నారని మరో రెజ్లర్ ఆరోపించింది.

ఇక, రెజ్లింగ్ సమాఖ్య సెక్రటరీ వినోద్ తోమర్ పైన ఓ రెజ్లర్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. ఓసారి తాను ఢిల్లీలోని డబ్ల్యూఎఫ్ఎస్ఐ కార్యాలయానికి వెళ్లినప్పుడు.. తోమర్ తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు. గదిలో అందర్నీ బయటకు పంపించి, తనను బలవంతంగా ఆయనవైపు లాక్కొన్నారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు, బ్రిజ్ భూషణ్ పై వచ్చిన ఆరోపణలపై త్వరలోనే తుది నివేదకను కోర్టులో సమర్పించేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధమయ్యారు.

ఎన్నికల కసరత్తు



(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించింది. కీలక స్థానాల్లో వున్న పోలీస్, రెవెన్యూ అధికారులను బదిలీ చేయాలని సూచించింది. ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వొద్దని సీఈసీ ఆదేశించింది. జూలై 31 లోపు బదిలీల ప్రక్రియ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సూచించింది.

స్థానికంగా పోటీచేస్తున్న అభ్యర్థులతో అధికారులకు బంధుత్వాలు లేవని డిక్లరేషన్ తీసుకోవాలని.. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న ఉద్యోగులను ఎన్నికల విధులకు దూరంగా వుంచాలని ఈసీ ఆదేశించింది. గతంలో ఈసీ చర్యలు తీసుకున్న వ్యక్తులను కూడా విధులకు దూరంగా వుంచాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి వుంది.

వెలుగు జిలుగుల తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

రూ.38,070 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

మరో మూడేండ్లలో అదనంగా 12,677 మెగావాట్లు..

తెలంగాణలో పెరిగే విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని 28 వేల మెగావాట్లకు తీసుకుపోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రకటించారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు రామగుండంలోని ఎన్‌టీపీసీ ద్వారా 4 వేల మెగావాట్లకు కేంద్రం నుంచి ఆమోదం తీసుకున్నదని తెలిపారు. ఇప్పటికే మొదటి దశలలో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. 4వేల మెగావాట్ల యాదాద్రి ప్లాంటు నిర్మాణ పనులు త్వరలోనే పూర్తవుతాయన్నారు. ఛతీస్‌గఢ్ నుంచి రెండో దశలో మరో 1000 మెగావాట్లు, సింగరేణి నుంచి మరో 800 మెగావాట్లు, సీఎస్‌జీ ద్వారా 90 మెగావాట్లు, సోలార్ ద్వారా 1,584 మెగావాట్లు, హైడెల్ ద్వారా 90 మెగావాట్లు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వీటన్నింటి ద్వారా వచ్చే మూడేండ్లలో 12,677 మెగావాట్లు అదనంగా వచ్చి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

2,126 యూనిట్లకు పెరిగిన తలసరి విద్యుత్ వినియోగం..

తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని జగదీశ్‌రెడ్డి అన్నారు. 2014లో రాష్ట్ర తలసరి విద్యుత్ వినియోగం 1,356 యూనిట్లు మాత్రమే ఉండేదని అది 2021-22 నాటికి 2,126 యూనిట్లకు పెరిగిందని తెలిపారు. ఈ ఏడాది మరిన్ని యూనిట్ల వరకు తలసరి వినియోగం పెరిగే అవకాశం ఉందన్నారు.

యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల నిర్మాణం..

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి అన్నారు. గతంలో కరెంటు కోతల నుంచి ఇప్పుడు మిగులు విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణ ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పుడు కొత్తగా రెండు పవర్‌ప్రాజెక్టులను ప్రభుత్వం నిర్మిస్తోందని చెప్పారు. భద్రాద్రిలో 1080 మెగావాట్ల సామర్థ్యంతో 4 యూనిట్లలో ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. 800 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన కొత్తగూడెం ప్లాంట్‌లోనూ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 1200 మెగావాట్ల సామర్థ్యంతో సింగరేణి నిర్మించిన ప్లాంటు కూడా ప్రారంభమైందని తెలిపారు. దీనికి అదనంగా 8,085 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నల్గొండ జిల్లా దామరచర్లలో టీఎస్ జెన్‌కో నిర్మిస్తున్న 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల యాదాద్రి పవర్ ప్లాంట్ పనులు చివరి దశకు చేరుకున్నాయని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు.

5,741 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి..

రాష్ట్రం ఏర్పడే నాటికి సోలార్ పవర్‌లో కేవలం 74 మెగావాట్ల ఉత్పత్తి మాత్రమే ఉండేదని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల వల్ల ఇప్పుడు రాష్ట్రంలో 5,741 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి జరుగుతున్నదన్నారు.

కేంద్రం కుట్రల నుండి విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించాం...

తెలంగాణలో కరెంట్ లేకుండా చేయాలని కేంద్రం చేసిన కుట్రలను, విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించామని మంత్రి జగదీశ్‌రెడ్డి తెలిపారు. సింగరేణి సంక్షోభంలోకి వెళితే దక్షిణ భారతదేశ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ కుప్పకూలుతుందనే సంగతి ప్రధానికి తెలియదా అని ప్రశ్నించారు. సింగరేణి ప్రైవేటీకరణ అనేది కేవలం ఆరు జిల్లాల సమస్య కాదని, సమస్త తెలంగాణ అంశమని, రాష్ట్ర ఆర్థిక ప్రగతిని దెబ్బతీసే భారీ కుట్రలో భాగంగానే ఇది జరుగుతోందని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న సీఎం కేసీఆర్ సంకల్పాన్ని ఎలాగైనా దెబ్బ తీయాలన్న కేంద్రం కుట్ర ఇందులో దాగి ఉందన్నారు.

రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గుర్తింపు, గౌరవాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం ఓర్వలేక పోతోందన్నారు. విద్యుత్ ఉత్పత్తిని దెబ్బతీసి.. తద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కరెంట్ లేకుండా చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను తెలంగాణ బలంగా అడ్డుకోవడం, మోటర్లకు మీటర్లు పెట్టమని తెగేసి చెప్పడంతో కేంద్రం దొడ్డిదారిలో సింగరేణిపై కన్నేసిందన్నారు. రాష్ట్ర అవతరణ తరువాత విద్యుత్ రంగంలో తెలంగాణకు పెద్ద దెబ్బ తగులుతుందన్న వాళ్లే.. ఇప్పుడు కరెంట్ కోతలు లేని తెలంగాణను చూసి ఆశ్చర్యపోతున్నారని అన్నారు. తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న 16 ప్రధాన రాష్ట్రాల్లో సగానికి పైగా బీజేపీ పాలిత రాష్ట్రాలే ఉన్నాయన్నారు. తెలంగాణలో అప్పుడప్పుడు ట్రిప్పింగ్, ట్రాన్స్‌మిషన్ తో చిన్నపాటి అంతరాయాలు మినహా పెద్దగా కరెంట్ సమస్య లేదన్నారు.

ఉత్సవాలు సరే.. హామీల మాటేమిటి...?

(మొదటిపేజీ తరువాయి)

సీఎం కేసీఆర్‌ను తిడుతూ ఊకదంపుడు ఉపన్యాసం దంచారు తప్పితే... ఇతమిద్ధంగా తెలంగాణకు ఇప్పటి వరకూ ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేయబోతున్నారనే విషయాలను కనీసం ప్రస్తావించకపోవటం గమనార్హం. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్... విభజన హామీలు, రాష్ట్రానికి నిధులు, విధులు, అధికారాలు, ప్రత్యేక గ్రాంట్లు, ఆర్థిక సాయాల విషయంలో తీవ్ర అన్యాయం చేసింది. ఈ క్రమంలో వీటన్నింటినీ మరుగు పరుస్తూ బీజేపీ ఉత్సవాలను నిర్వహించిందే తప్ప... కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా తన బాధ్యతను సక్రమంగా నిర్వహించలేకపోయింది.

రాష్ట్ర విభజన హామీల్లో హైదరాబాద్‌కు ట్రిబుల్ ఐటీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ తదితరాలు ముఖ్యమైనవి. వీటి గురించి కిషన్‌రెడ్డి తన ప్రసంగంలో ఒక్క ముక్కా చెప్పలేదు. కేంద్రంలో బీజేపీ గద్దెనెక్కిన తర్వాత ఈ తొమ్మిదేండ్ల కాలంలో వీటిని ఎందుకు ఏర్పాటు చేయలేదో.. అసలు ముస్ముందు ఏర్పాటు చేస్తారా..? లేదా..? అనే విషయాన్ని కూడా బీజేపీ నేతలు స్పష్టం చేయలేదు. రాష్ట్రంలో ఆ పార్టీకి నలుగురు ఎంపీలున్నారు. వారు గత నాలుగేండ్ల నుంచి తెలంగాణకు ఎంత మేర నిధులు తెచ్చారు..? ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారనే దానిపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. తాను స్వయానా కేంద్ర మంత్రిగా ఉన్న నేపథ్యంలో తెలంగాణకు రావాల్సిన జీఎస్టీ బకాయిలు, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులను ఆయన తెప్పించలేకపోయారు. ఈ విషయాన్ని కూడా మంత్రి ఒప్పుకోలేదు.

జనాభా ప్రాతిపదికన ఎంపీ సీట్ల సంఖ్య పెంపునకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పుడు ఆందోళన మొదలైంది. దీనిపై రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఇప్పటికే స్పందించారు. కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కొన్నేండ్ల నుంచి కుటుంబ నియంత్రణను పాటిస్తూ జనాభాను నియంత్రించిన దక్షిణాదికి ఇప్పుడు కేంద్రం తీసుకొచ్చిన కొత్త రూల్స్ తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాంతం నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి... ఆ అంశం గురించి మాట మాత్రం కూడా ప్రస్తావించకపోవటం శోచనీయమని పలువురు విమర్శిస్తున్నారు.

మరోవైపు సామాన్యుడి బతుకులో కుంపట్లు రాజేస్తోన్న పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల తగ్గింపుపై కమలం పార్టీ పెద్దలు నోరు మెదరపలేదు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఊసెత్తలేదు. విదేశాల నుంచి నల్లధనం తెప్పించి ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న మాటను మరిచారు. పెద్ద నోట్ల రద్దు పర్యవసానాలను వారు విస్మరించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి పోటీగా ఉత్సవాలను నిర్వహించాలనే ఆతృత బీజేపీ నేతల్లో కనిపించింది తప్ప ఆ సభ వల్ల ఇటు రాష్ట్రానికి, అటు ప్రజలకు ఒరిగిందేమీ లేదని ప్రజలు, మేధావులు వాపోతున్నారు.

ఎన్ఈపీకి కర్నాటక చెల్లుచీటీ?

(మొదటిపేజీ తరువాయి)

అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. దీనిపై విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించానని, వారికి కూడా దాని సారాంశం బోధపడలేదని చెప్పారు. ఉన్నత విద్యలో ఎన్ఈపీని అమలు చేస్తామని దేశంలో తొలిసారిగా 2021లో కర్నాటక రాష్ట్రమే ప్రకటించింది. విద్యార్థుల ప్రయోజనాల కోసం బాగా ఆలోచించి ఈ విధానాన్ని కేంద్రం తీసుకొచ్చిందని అప్పటి బీజేపీ ప్రభుత్వం చెప్పుకొచ్చింది. కాగా రాష్ట్ర నూతన విద్యా విధానంలో కర్నాటక సంస్కృతి గురించి, ప్రముఖుల గురించి పాఠాలు చేరుస్తామని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఎన్ఈపీని రద్దు చేయాలంటూ పలువురు మేధావులు, విద్యావేత్తలు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి విజ్ఞప్తి చేశారు. కన్నడ రచయితలు, మేధావుల సంఘం కూడా ఇదే విషయంపై ముఖ్యమంత్రికి లేఖ రాసింది. పాఠ్యపుస్తకాల సిలబస్‌లో బీజేపీ ప్రభుత్వం చేసిన మార్పులను పరిశీలించాలని, అవసరమైతే వాటిని తొలగించాలని డిమాండ్ చేసింది. కాగా ఎన్ఈపీ పేరిట విద్యా రంగాన్ని కలుషితం చేయడాన్ని తాము అనుమతించబోమని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైనందున విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా ఏం చేయాలన్న దానిపై సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

రాజద్రోహం కొనసాగాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

జైలు శిక్ష లేదా జీవిత ఖైదు విధించాలని ప్రస్తుత నిబంధనలు చెప్తున్నాయనీ, మూడేండ్ల శిక్షను ఏడేళ్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి 22వ లా కమిషన్ సిఫారసు చేసింది. భారత దేశ ఐక్యత, సార్వభౌమాధికారాలను పరిరక్షించడం కోసం ఇటువంటి చట్టం అవసరమని తెలిపింది. రాడికలైజేషన్‌ను ఎదుర్కొనడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. రాజద్రోహం అనేది వలస పాలకుల నుంచి వచ్చిన చట్టమని చెప్పడం దానిని రద్దు చేయడానికి తగిన కారణం కాదని పేర్కొంది. రాజద్రోహాన్ని నేరంగా పరిగణించే నిబంధనలు బ్రిటిష్ పాలనా కాలంలో వచ్చాయని, భారత దేశ స్వాతంత్ర్య సమర యోధులపై ఈ చట్టాన్ని ప్రయోగించారని చెప్తూ, దీనిని రద్దు చేయాలని కోరడం సరికాదని, దీనిని రద్దు చేయడానికి అవి సరైన కారణాలు కాదని అంది. ఆ మాటకు వస్తే మొత్తం భారతీయ న్యాయ వ్యవస్థకు వలస పాలన వారసత్వం ఉందని వివరించింది. సెక్షన్ 124ఏ దుర్వినియోగమవుతోందనే అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు కమిషన్ చైర్‌పర్సన్ జస్టిస్ రితు రాజ్ అవస్థి న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌కు రాసిన కవరింగ్ లెటర్‌లో తెలిపారు. రాజద్రోహం నిబంధన దుర్వినియోగం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఐపీసీ సెక్షన్ 124ఏ చాలా విస్తృతమైనదని, దీని పరిధిలోకి వచ్చే నేరాలు ఇతర చట్టాల పరిధిలోకి రావని తెలిపింది. ఉదాహరణకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ), జాతీయ భద్రతా చట్టం వంటి చట్టాల ద్వారా ఐపిసి సెక్షన్ 124ఏ క్రిందకు వచ్చే నేరాలపై విచారణ చేయడం సాధ్యం కాదని తెలిపింది. సుప్రీంకోర్టు ఐపీసీ సెక్షన్ 124ఏ చెల్లుబాటుపై నిర్ణయం తీసుకోవడానికి బదులు దాని అమలును నిలిపివేసింది. 2022 మే 11న అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ సెక్షన్ అమలును నిలిపేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఐపీసీ సెక్షన్ 124ఏను కొనసాగించాలా? వద్దా? అనే అంశాన్ని పున్ణపరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం అంతకుముందు సుప్రీంకోర్టుకు చెప్పింది. రాజద్రోహం చట్టాన్ని సమీక్షించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో ఈ నివేదిక వచ్చింది.

ఒకే రోజు రూ.1, 180 కోట్లు రైతులకు చెల్లింపు

- మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు శుక్రవారం ఒకే రోజు రూ.1,180 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోళ్లకు ఎలాంటి నిధుల ఇబ్బంది లేదని తెలిపారు. 7,030 పైగా కేంద్రాల ద్వారా సేకరిస్తున్న ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

ఆత్మగౌరవం.. స్వయం అస్తిత్వంతో..

ఐశ్వర్యవంతంగా తెలంగాణ

- కాళేశ్వరం జలాలతో బీడుభూములకు జీవం..
- విద్య, వైద్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు
- సంక్షేమ పథకాలతో ప్రజలకు భరోసా
- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి గంగుల కమలాకర్


జెండా వందనం చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / కరీంనగర్

'ఆత్మగౌరవం.. స్వయం అస్తిత్వంతో తెలంగాణ రాష్ట్రం ఐశ్వర్యవంతంగా మారింది. కాళేశ్వరం జలాలతో గోదావరి జలాలను ఎగువకు పారించి రాష్ట్ర బీడుభూములన్నీ పచ్చగా మారాయి. 24గంటల విద్యుత్‌తో సాగు, పరిశ్రమ రంగాలకు బాసట కలిగింది. విద్య,వైద్య రంగాల్లో విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చి దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచింది. సంక్షేమ పథకాలతో ప్రజలకు భరోసా కల్పిస్తూ అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధిస్తూ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ మోడల్ మన్ననలు పొందుతోంది' అని రాష్ట్ర బీసీసంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణం సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో శుక్రవారం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ శాఖల ప్రగతిని శకటాల ద్వారా ప్రదర్శించారు. కళాకారుల ఆటపాటలతో రాష్ట్ర అభివృద్ధిని ప్రదర్శించారు. తెలంగాణ ఉద్యమంలో అసువులుబాసిన అమరుల కుటుంబాలను సన్మానించారు. వారి ప్రాణత్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. తెలంగాణ సిద్ధించి తొమ్మిదేళ్లుదాటి పదోఏడులో అడుగుపెట్టామని, అందుకే ఇది దశాబ్ది ఉత్సవ ఆవిర్భావ పండుగని స్పష్టం చేశారు. జూన్ 2 నుండి 22 వరకు వరుసగా ఆయా రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు చాటిచెప్పేలా ఉత్సవాలను ఉంటాయని తెలిపారు. ప్రజాసంక్షేమంలోనూ అభివద్ధిలోనూ యావత్ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. 'తెలంగాణ ఆచరిస్తుంది..దేశం అనుసరిస్తుంది' అని చెప్పుకునే స్థాయికి రాష్ట్ర ప్రగతి చేరుకుందన్నారు. 2014-15 సంవత్సరం వానాకాలం, యాసంగికి కరీంనగర్ జిల్లాలో మొత్తం 1,67,483 ఎకరాలు సాగు కాగా, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న వ్యవసాయ అభివృద్ధి చర్యల వల్ల సాగు విస్తీర్ణం 2022-23 నాటికి 6,37,885 ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆహార ధాన్యాల ఉత్పత్తులు మూడింతలు పెరిగిందన్నారు. అదే విధంగా జిల్లాలో విత్తనోత్పత్తుల విలువ రూ.123.18 కోట్ల నుండి రూ.539.53 కోట్లకు పెరిగిందన్నారు. రైతుబంధు, రైతుబీమా పథకాలతో రైతులకు అండగా నిలుస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, నగర మేయర్ సునిల్‌రావు, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, సీపీ సుబ్బారాయుడు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ.రామకృష్ణారావు, జిల్లా అధికారులు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

వేతనాలు నిర్ణయించాలి

అంబేద్కర్ విగ్రహానికి పశు మిత్రల వినతి


అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న పశు మిత్రలు

నవతెలంగాణ - శంకరపట్నం

భారత రాజ్యాంగం ప్రకారం మాకు వేతనాలు నిర్ణయించాలని శంకరపట్నం మండలకేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రమానికి పశుమిత్రలు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యురాలు బూమ అనూష మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని.. తెలంగాణ ఆవిర్భవించి దశబ్ద కాలం అవుతున్న సందర్భంగా ఉత్సవాలు జరుపుకుంటున్నారని అన్నారు. కానీ పశు మిత్రలకు ఎలాంటి వేతనం లేకుండా ఈ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్నాం కాబట్టి, రాజ్యాంగం ప్రకారం వేతనాలు నిర్ణయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నమని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో లలిత, వెన్నెల, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే రెండో అదిపెద్ద నగరంగా కరీంనగర్

సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో స్మార్ట్‌సిటీ సొబగులు

కరీంనగర్ నగర మేయర్ వై.సునిల్‌రావు



నవతెలంగాణ - కరీంనగర్

రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేండ్లలో కరీంనగర్ విప్లవాత్మక అభివృద్ధి సాధించిందని, సీఎం కేసీఆర్‌కు ఈ నగరంపై ఉన్న ప్రేమ, అభిమానంతో ఆయన ఇచ్చిన ప్రత్యేక నిధులకు తోడు స్మార్ట్‌సిటీ నిధులతో అత్యాధునిక సొబగులను సొంతం చేసుకుందని మేయర్ వై.సునిల్‌రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ సునిల్‌రావు కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా ప్రజలకు నగర ప్రగతి నివేదికను వివరించారు. నగరంలోని 10 ప్రకటన డిస్‌ప్లే బోర్డులు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ట్రయల్ రన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరానికి సీఎం కేసీఆర్ రూ.342 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించడంతో అభివృద్ధి పరుగులు పెడుదు రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద నగరంగా మారుతుందన్నారు.కరీంనగర్ నగరాన్ని సేఫెస్ట్ నగరంగా మార్చేందుకు మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ సూచనలు ఆలోచనల మేరకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అనంతరం తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్‌రావు, జెడ్పి చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, బీఆర్‌ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మానేరులో : కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో వేడుకలు నిర్వహించి జాతీయ పతాకాన్ని విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ఆవిష్కరించారు. విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డితో పాటు ఏవో, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయపరిశోధనా కేంద్రంలో : వ్యవసాయ పరిశోధన స్థానం పద్మనగర్‌లో వేడుకలు నిర్వహించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.మంజులత మాట్లా, తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, దశాబ్ది ఉత్సవాలకు నగర శివారులోని అల్ఫోర్స్ విద్యాసంస్థలో ఘనంగా స్వాగతం పలికారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యాసంస్థ చైర్మెన్ వి.నరేందర్‌రెడ్డి మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అచీవర్స్‌లో : కరీంనగర్ నగరంలోని అచీవర్స్ పాఠశాలలో ప్రిన్సిపాల్ పల్లవి జ్యోతి ప్రజ్వలన చేశారు. వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కరీంనగర్‌లో మేమ్‌ఫేమస్ చిత్ర బృందం సందడి



నవతెలంగాణ - కరీంనగర్

కొత్త నటీనటులతో తెరకెక్కిన మేమ్‌ఫేమస్ చిత్ర బృందం కరీంనగర్‌లో శుక్రవారం సందడి చేసింది. యూత్ ఆఫ్ తెలంగాణ పేరుతో చేపట్టిన సినిమా యాత్రలో భాగంగా నగరంలోని శ్వేత హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం తాడిజెర్రి గ్రామంలో ఈ చిత్రాన్ని తీసినట్లు తెలిపారు. అ గ్రామ ప్రజలు తమకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారని ప్రత్యేకంగా రామిడి సతీష్, రామిడి సురేందర్ ఎంతో సహకరించారని తెలిపారు. అలాగే ఉప్పర మల్యాల గ్రామంలో సైతం సినిమా షూటింగ్ చేసినట్లు తెలిపారు. తర్వాత చిత్రం ప్రదర్శిస్తున్న ముక్త శ్రీనివాస్ థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి సినిమా తిలకించారు. దర్శక నటుడు సుమంత్ ప్రభాస్, నటులు లక్ష్మణ్, మణి, కిరణ్, సంగీత దర్శకుడు కల్యాణ్ నాయక్, అంజి మామ, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - తిమ్మాపూర్ : మానకొండూరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మానకొండూరు నియోజక వర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే కేడిఆర్ యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి శాలువాతో సత్కరించారు. ఎంపీపీ కేతిరెడ్డి వనితదేవేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, మహాత్మానగర్ సర్పంచ్ జక్కని శ్రీవాణి రవీందర్, ఎంపిటిసిలు పాశం తిలక్ ప్రియ, పద్మ, ఉపసర్పంచ్ మడుపు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దుంద్ర రాజయ్య యాదవ్, మెంగని రమేష్, నాయిని వెంకట్‌రెడ్డి, ఎడ్ల ప్రభాకర్‌రెడ్డి, వావిలాల విజయ్‌రెడ్డి, తుమ్మేటి రాజిరెడ్డి, గాజ సాగర్, బరిగెల నవీన్, పైడిపెల్లి అంజి, మాతంగి రాజు, పారునంది జలపతి పాల్గొన్నారు.


తీగల వంతెన ప్రారంభోత్సవానికి మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ జిల్లా కేంద్రంలో మానేరు రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన తీగెల వంతెన ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను స్థానిక మంత్రి గంగుల కమలాకర్ ఆహ్వానించారు. శుక్రవారం రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఆయన ఈ నెల 17న తీగల వంతెన ప్రారంభానికి రావాల్సిందిగా కోరారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవి శంకర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, నగర మేయర్ సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణిహరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ ఉన్నారు.

5న ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాసభ

నవతెలంగాణ - సైదాపూర్ : ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధనకై ఈ నెల 5న నిర్వహించే ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జి రుద్రారపు రాంచందర్ కోరారు. శుక్రవారం సైదాపూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. జూన్ 5న సాయంత్రం 5గంటలకు కరీంనగర్ కలెక్టరేట్ ముందు రెవెన్యూ గార్డెన్ నిర్వహించే మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ హాజరు అవుతారని తెలిపారు. మండలం నుంచి అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన బండ శ్రీనివాస్



నవతెలంగాణ - హుజూరాబాద్ : తన జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆశీర్వాదాన్ని పొందారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ శుభాకాంక్షలు సీఎం కేసీఆర్‌కు ఆయన తెలిపారు. అనంతరం ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావును బండ శ్రీనివాస్ కలివారు. శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


తిమ్మాపూర్: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ - తిమ్మాపూర్

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మహాత్మానగర్ గ్రామంలోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జాతీయ జెండా ఎగరవేశారు. ఆయా కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కనకయ్య, ఎంపీపీ కేతిరెడ్డి వనితదేవేందర్‌రెడ్డి, ఎస్సై ప్రమోద్‌రెడ్డి, ఇన్‌చార్జి సబ్ రిజిస్టర్ జావిద్, ఆర్టిఏ కార్యాలయంలో మామిండ్ల చంద్రశేఖర్, ఎంఈఓ కార్యాలయంలో కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి, ఈఎస్సీ శంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎల్‌ఎండి కాలనీలో టీఎస్జీవో ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద నివాళు లర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ల్యాగల వీరారెడ్డి, సర్పంచ్ జక్కని శ్రీవాణి రవీందర్, ఉపసర్పంచ్ మడుపు శ్రీనివాస్‌రెడ్డి, నాయిని వెంకట్ రెడ్డి, ఎంపిడివో రవీందర్‌రెడ్డి, ఎస్ఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిష్మతి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో

జ్యోతిష్మతి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ జెండాను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు ఎగురవేశారు. కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. డీన్ అకాడమిక్స్ కె.వైశాలి, హెడ్ అఫ్ ద డిపార్ట్మెంట్స్, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


హుజురాబాద్ : జాతీయ జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - హుజురాబాద్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల వేడుకలు హుజురాబాద్‌లో ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాలను ఎగురవేశారు. హుజురాబాద్ కేసీ క్యాంపులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే ఆర్డిఓ హరిసింగ్, ఏసీపీ కోట్ల వెంకటరెడ్డి, న్యాయమూర్తి, సిఐ బొల్లం రమేష్, తహసీల్దార్ సిహెచ్ కోమల్‌రెడ్డి, ఏడిఏ గుండా సునీత, ఎంఈఓ కెవి నరసింహారెడ్డి, ఎంపీపీ రాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, సింగిల్ విండో చైర్మన్ కొండల్‌రెడ్డి, ఇన్చార్జ్ సిడిపిఓ భాగ్యలక్ష్మి ఆయా కార్యాలయాల్లో, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. అమరవీరుల స్తూపం వద్ద అన్ని పార్టీల నాయకులు నివాళులర్పించారు.


కొత్తపల్లి : మున్సిపల్ ఆధ్వర్యంలో..

నవతెలంగాణ - కొత్తపల్లి

కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కౌన్సిలర్లు వాసాల రమేష్, జేరిపోతుల మొండయ్య, మాన్నాట్ వేణుగోపాల్, గుణాల విజయరమేష్, స్వర్ణం నరసయ్య, గండు రాంబాబు, చింతల సత్యనారాయణరెడ్డి, వేముల కవితా శేఖర్, జేరిపోతుల శ్రీకాంత్, కో ఆప్షన్ మెంబర్లు కట్ల మమతాసుధాకర్, శెట్టిపల్లి ప్రభాకర్, ఎం.డి. ఫక్రుద్దీన్, ఎస్.కే. మునవార్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పిల్లి శ్రీలతమహేష్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్, శాలిని, మల్లేశం, లక్ష్మయ్య, దేవిక తదితరులు పాల్గొన్నారు.


మానకొండూరు : జెండా ఆవిష్కరిస్తున్న ఏఈ ఫసి అహ్మద్

నవతెలంగాణ - మానకొండూర్

మండల వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, ఆయా పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ ముద్దసాని సులోచన, జెడ్పీటీసీ శేఖర్, ఎంపీడీఓ దివ్యదర్శన్‌రావు, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, సీఐ మాదాసు రాజ్‌కుమార్, ఎంపిడీసీఎల్ ఏఈ ఫసి అహ్మద్, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం నాగరాజు, నిషాని రామచంద్రం, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - శంకరపట్నం

శంకరపట్నం మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు గ్రామ పంచాయతీల్లో,పోలీస్ స్టేషన్, ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. తహసీల్దార్ గూడూరి శ్రీనివాసరావు, ఎంపీపీ ఉమెత్తల సరోజన, జెడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కొత్తపల్లి రవి, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


జమ్మికుంట : అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు

శంకరపట్నంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, ఎలుకపల్లి సంపత్, జానపద రాజిరెడ్డి, పెసర అర్జున్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం దగ్గర చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్‌రావు జాతీయ జండా ఆవిష్కరించుకొని అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాస్ వైస్ చైర్మన్ దేశినీ స్వప్నకోటి, కౌన్సిలర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ పొన్నగంటి సంపత్ జెండా ఆవిష్కరణ చేశారు. సీఈఓ రవి, తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయంలో స్థానిక కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కుమార్, జెడ్పిటిసి శ్రీరాం శ్యామ్, హమాలీ సంఘం అధ్యక్షుడు వొళ్ళలశ్రీనివాస్ పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో

బీజేపీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరించారు. కార్యక్రమంలో మల్లేష్ పల్లపు రవి, స్వామి, సరూప, అప్పం మధు, తదితరులు పాల్గొన్నారు.


సైదాపూర్ : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ - సైదాపూర్

సైదాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ బావుసింగ్, ఎంఈఓ వెంకటనర్సింహారెడ్డి, ఏఓ వైదేహి, ఏపిఎం కుమారస్వామి, ఎస్ఐ ఆరోగ్యం, సహకార సంఘం బ్యాంకు మేనేజర్ అర్చన వారి కార్యాలయాల్లో గ్రామాల్లో ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఎగురవేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లెని రవిందర్ రావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు జాతీయ జెండాలను ఎగురవేశారు.

సమ్మర్ క్రికెట్ క్యాంప్ ముగింపు



నవతెలంగాణ - కొత్తపల్లి : కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సీబీఎస్ఈ)లో గత నెల నుండి నరేన్ క్రికెట్ కోచ్ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ క్యాంప్ నిర్వహించారు. శుక్రవారం ముగింపు కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు పాఠశాల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి, నరేన్ సర్టిఫికెట్స్, మెమోంటులో అందజేశారు.

దశాబ్ది ఉత్సవాల పోస్టర్ అవిష్కరణ



నవతెలంగాణ - మానకొండూర్ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీస్ సేవలకు సంబంధించి ముద్రించిన వాల్ పోస్టర్‌లను శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ మాదాసు రాజ్ కుమార్‌తో పాటు తహసీల్దార్ లక్మారెడ్డి, ఇరిగేషన్ డీఈ వేణు గోపాల్, ఎంపీవో రాజేశ్వర్‌రావు ఆవిష్కరించారు. ముందుగా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

అందుబాటులో సబ్సిడీపై జీలుగ విత్తనాలు

నవతెలంగాణ - జమ్మికుంట : డీసీఎంఎస్ జమ్మికుంటలో అందుబాటులో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఈఓ లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకము, ఆధార్ కార్డ్‌తో సబ్సిడీపైన విత్తనాలు పొందాలని, వివరాలకు 9505004785 నెంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

కాంగ్రెస్ పాలనతోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యం

కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ



నవతెలంగాణ - కరీంనగర్ : కాంగ్రెస్ పాలనలోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం రాష్ట్ర నాయకులు వైద్యుల అంజన్‌కుమార్, రహెమత్ హుస్సేన్, స్థానిక నాయకుడు మేనేని రోహిత్‌రావు ఆధ్వర్యంలో నగరంలో బైక్‌ర్యాలీ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, పద్మాకర్‌రెడ్డి, పులి ఆంజనేయులుగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం


గన్నేరువరంలో..

నవతెలంగాణ - గన్నేరువరం

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, చింతల శ్రీధర్‌రెడ్డి, కొలుపుల రవి, మాతంగి అనిల్, జానీ, మల్లికార్జున్, పరశురాం, గూడ రవీందర్‌రెడ్డి, బొడ్డు భూపతి, నరసయ్యగౌడ్, రాపోలు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మానకొండూర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. సోనియాగాంధీ చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ చలిగంటి సంపత్, నాయకులు మీస సత్యనారాయణ, రామిడి తిరుపతి, గసిగంటి సంపత్, కానుగంటి మల్లికార్జున్, మర్రి ఓదెలు, కొమురయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.


మానకొండూరు : సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


జమ్మికుంట : సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ - జమ్మికుంట

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పట్టణంలో వేడుకలు నిర్వహించి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, నాయకులు కసుబోజుల వెంకన్న, ఎరబెల్లి రాజేశ్వర్‌రావు, సతీష్‌రెడ్డి, సలీం పాషా, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి రోల్ మోడల్‌గా తెలంగాణ

• బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాతపల్లి ఎల్లయ్య యాదవ్

నవతెలంగాణ-గోదావరిఖని:
9 ఏళ్ల అనతి కాలంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధికి రోల్ మోడల్‌గా తెలంగాణ మారి దేశాన్ని ఆకర్షిస్తుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి అన్నారు. 46వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ మహిళా భవన్ వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి, అనంతరం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎక్కిరాల శ్రీలత, గణపురం శ్రీధర్, మండిపల్లి తిరుపతి, ఎక్కిరాల జలపతి, రాయమల్లు, చిప్పకుర్తి తిరుపతి, దాసరి రాజయ్య, రత్నం వాణి, సరిత, రమ, సరోజన, పొన్నం కిషన్, బత్తుల ఓదేలు తదితరులున్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న ఎల్లయ్య

ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు


కథలాపూర్ మండల కేంద్రంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-కథలాపూర్
కథలాపూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో జాతీయ జెండాను ఎంపీపీ చెవ్వాజి రేవతి గణేశ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బొడ్డు బాలు, ఎంపీడీవో జనార్దన్, ఎంపీటీసీలు మ్యాదరి గంగరాజం, దుప్పల హైమావతి జలంధర్, కొండ ఆంజనేయులు, గంగం దేవేంద్ర గంగారెడ్డి, ఎంపీఓ గంగాధర్ పాల్గొన్నారు.


మంథని మండల కేంద్రంలో...

మంథని: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు, గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వీరబ్రహ్మాచారి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీలో ఎక్కేటి అనంతరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొండ శంకర్, తహసీల్దార్ కార్యాలయంలో బండి ప్రకాష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సతీష్, కేడీసీసీ బ్యాంకులో మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అలాగే నాగారం గ్రామంలో సర్పంచ్ బూడిద మల్లేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

ఓదెల: ఓదెల మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో, పోలీసు స్టేషన్లల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎస్ఐరామకృష్ణ, ఎంపీపీ రేణుకాదేవి, ఎంపీడీవో సత్తయ్య, ఎంపిఓ వాజిద్, అధికారులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు 13 గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండాలను అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, వైస్ ఎంపీపీ మొగురం రమేష్, జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, దూళికట్ట పీఏసీఎస్ చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, తహసీల్దార్ జయశ్రీ డిప్యూటీ తహసీల్దార్ అబుబాకర్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపిఓ కిరణ్, ఏఎస్ఐ రామ చంద్రం, ఉప సర్పంచ్ కొప్పుల మహేష్, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు లాల్ మొహమ్మద్, నాయకులు పాల్గొన్నారు.

గోదావరిఖని:
పట్టణంతో పాటు రామగుండంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.

ఎన్టీపీసీలో...
ఎన్టీపీసీలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుల ఇడి సునీల్‌కుమార్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ముందుగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది నుంచరి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రసెన్ జిత్ పాల్, జిఎంలు టి.మోహన్ రెడ్డి, అనిల్ కుమార్ వేముల, ఠాకూర్, హరేరామ్‌సింగ్, తపస్ సాహా, ఎజిఎం బిజోయ్ కుమార్ సిక్దర్, ఎన్‌బిసి మెంబర్ బాబర్ సలీం పాషా తదితరులున్నారు.


సింగరేణిలో..

సింగరేణిలో...
ఆర్జీ -1 ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జీఎం చింతల శ్రీనివాస్ హాజరై జాతీయ ఎండాను ఆవిష్కరించారు. అనంతరం జీఎంతోపాటు టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, సీఐటీయూ అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు ప్రొఫెసర్ జయశంకర్, అమరవీరుల చిత్రపటాలకు, స్థూపానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పోనోగోటి శ్రీనివాస్,రామ్ మోహన్, రామ్ మూర్తి, బానోతు సైదులు, సిహెచ్. లక్ష్మి నారాయణ తదితరులున్నారు.


ఆర్ఎఫ్‌సిఎల్‌లో..

ఆర్ఎఫ్‌సిఎల్‌లో...
రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో సీజీఎం సుధీర్ కుమార్ ఝూ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఉన్నత అధికారులు, అధికారులు, ఉద్యోగులు, కార్మికులున్నారు.

రామగుండం కార్పొరేషన్‌లో...
రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పతాకాన్ని మేయర్‌డాక్టర్ బంగి అనిల్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్‌రావు, కమిషనర్ బి.సుమన్ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కన్నూరి సతీష్ కుమార్, బాల రాజ్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ నాయకులు తానిపర్తి గోపాల రావు, సలీం, పీచర శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ నారాయణ రావు, ఎస్ఇ చిన్నారావు, ఈఈ సుచరణ్, సూపరింటెండెంట్ మనోహర్, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రామగుండం దశాబ్ది ప్రగతి యాత్రలో భాగంగా స్థానిక రామగుండం పట్టణ అంబేద్కర్ (మజీద్)చౌరస్తా వద్ద రామగుండం పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బంధరపు బుగ్గ రాములు, ఇసంపల్లి తిరుపతి, ఎండి సాజిద్, అల్లి గణేష్, నాయకులు ఉప్పరి లక్ష్మణ్, శివరాత్రి గంగాధర్, మాడిశెట్టి రవి, ఎండి.అతారుద్దీన్, ఆశాది వేణుగోపాల్, దుర్గం రాజు, ఆరుముళ్ళ కనకపాల్, పెరక శంకర్, గూడూరు వెంకన్న, పల్లికొండ నరేష్ తదితరులున్నారు.

బిజెపి ఆధ్వర్యంలో...
బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ ఆధ్వర్యంలో శివాజీనగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రధాన చౌరస్తాలో అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు. సోమారపు లావణ్య అరుణ్‌కుమార్, వడ్డేపల్లి రామచందర్, దుబాసి లలిత మల్లేష్, రాపోలు కుసుమ కుమారి, బందారపు మల్లికార్జున గౌడ్, మామిడి రాజేష్, మంచికట్ల బిక్షపతి, మిట్టపల్లి సతీష్ కుమార్, సాగిని కిషన్ రావు, సితకారి చంద్రశేఖర్ తదితరులున్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...
గోదావరిఖనిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ హాజరై శివాజీనగర్‌లోని కాంగ్రెస్ జెండా గద్దె వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పించి, సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, ఎండి.ముస్తాఫా, గాదం నందు, తిప్పారపు శ్రీనివాస్ తదితరులున్నారు.

ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో...
గోదావరిఖని చౌరస్తాలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయం వద్ద యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు సదానందం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. యూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ హాజరై జెండా ఆవిష్కరించి, సోనియా గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. నాయకులు ధర్మపురి, లక్ష్మీపతి గౌడ్, వికాస్ కుమార్ యాదవ్, శ్రీనివాస్, పోచయ్య, పోలు మహేష్ బాబు, సమ్మయ్య యాదవ్, రాజయ్య, సాగర్, జగన్మోహన్, శ్రీనివాస్, ఆంజనేయులు, అల్లావుద్దీన్, గణపతి దామోదర్, చారి తదితరులున్నారు.

టిఎల్‌పి ఆధ్వర్యంలో...
గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళి అర్పించారు. అక్కడి నుంచి మేదరబస్తీలోని పార్టీ కార్యాలయం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గొర్రె లక్ష్మి, కొయ్యడ శివరాం, అల్లెపు తిరుపతి, గాజుల రమేష్, జక్కం కవిత, పొన్నం రజిత, పెండ్లి కుమారి, కన్నం భాను చందర్, జి.అఖిల్ వర్మ, చెరుకు పైడి, కాదాసి సాయితేజ తదితరులున్నారు.

సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో...
సీనియర్ సిటిజన్స్ సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ కార్యాలయం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు పిటి.స్వామి ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంట సత్తయ్య, ఏ.రామచంద్రరావు, జాక సత్తయ్య, కే.సత్యనారాయణ రెడ్డి, పి.జైహింద్, వి.వెంకటేష్ రావు, బి.మోహన్‌రావు, బట్టల వెంకయ్య, ఆర్ లక్ష్మారెడ్డి, నల్ల ఆగమారెడ్డి తదితరులున్నారు.

గౌతమీరూరల్ ట్రస్ట్‌లో...
స్థానిక గౌతమీనగర్ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆఫీస్‌లో వేడుకలను నిర్వహించారు. ట్రస్ట్ నిర్వహకురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రైనర్ శిరీష, ట్రస్ట్ మహిళలున్నారు.


రాయికల్ మున్సిపాలిటీలో...

రాయికల్ : తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని ఎంపీపీ లౌవుడియా సంధ్యారాణి, మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లౌవుడియా సంధ్యారాణి, పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఖయ్యూం ,పోలీస్టేషన్ లో ఎస్సై అజయ్ కుమార్,మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో గంగాధర్,వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి ,మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్‌కుమార్,కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు,తురగ శ్రీధర్ రెడ్డి,మ్యాకల అనురాధ రమేష్,వల్లకొండ మహేష్, సాయి కుమార్,మహేందర్,శ్రీరాముల సువర్ణ సత్య నారాయ,కల్లెడ సునీత,సర్పంచులు అనుపురం శ్రీనివాస్,జక్కుల చంద్రశేఖర్, బెక్కెం తిరుపతి,సామల్ల లావణ్య వేణు, బత్తిని రాజేశం, అత్తినేని గంగరెడ్డి,రాగి సాగరిక శ్రీనివాస్, పాదం లత రాజు, ఆకుల రాజ్యలక్ష్మి లక్ష్మినారాయణ,ఐ,అన్వరి బేగం,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో
తెలంగాణ ప్రజల పోరాటం చూసి కాంగ్రెస్ త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షుడు మ్యాకల రమేష్, రవీందర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి,తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్‌రెడ్డి, నాయకులు ఎద్దండి దివాకర్, బాపురపు నర్సయ్య,మున్నా,బొంగోని భూమాగౌడ్, బత్తిని భూమయ్య,షాకీర్,కడకుంట్ల నరేష్,మండ రమేష్,రాజారెడ్డి, దిలీప్, రవి, రాకేష్, అశోక్, ఖలీల్, మసూద్, నరసింహారెడ్డి, గోపాల్,కిరణ్, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


మల్లాపూర్ మండల కేంద్రంలో...

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాటి పెల్లి సరోజన, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో రాజ శ్రీనివాస్, ఎంపీ ఓ జగదీష్, ఎస్సై నవీన్, తదితరులు పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరణ చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల : జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో జాతీయ జెండాను మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ యాస్మిన్ భాషతో కలిసి అమరుల వీరుల శంకుస్థాపన్ని ప్రారంభించారు. తెలంగాణ ఏర్పాటు తరువాత జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, విద్యాసాగర్‌రావు, జిల్లా ఎస్పీ భాస్కర్ ,అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, మంద మకరంద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా వివిధ శాఖలకు సంబం ధించిన అధికారులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో...

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేశ్వర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఉమాసాగర్. ఇబ్రహీంపట్నం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నేమూరిలత. గ్రామ పరిధిలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు వివిధ కార్యాలయాల్లో అధికారులు జెండాలను ఆవిష్కరించారు


అమరుల చిత్ర పటాలకు వందనం చేస్తున్న ఎస్పీ భాస్కర్

జగిత్యాల : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రకాష్, రవీంద్ర కుమార్, ఆర్ఐలు వామనమూర్తి, నవీన్, ఏఓ అమర్నాథ్, ఐటీ ఇన్స్పెక్టర్ సరిలాల్, పోలిసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: జగిత్యాల నియోజకవర్గ బీజేపీ పార్టీ కార్యాలయంలో నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణహరి, జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, నియోజకవర్గ నాయ కులు శైలేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు తమ జగిత్యాల ఆఫీస్ ఎదుట తెలంగాణ జెండాను ఆవిష్కరించారు.


ముత్తారం మండల కేంద్రంలో...

ముత్తారం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్, ఎంపీడీవో కలికోట శ్రీనివాస్, ముత్తారం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.వరంధన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బేతి రాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్, గ్రామ పంచాయతీలలో ఆయా సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించి, వేడుకలను నిర్వహించారు.

మల్యాల: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మల్యాల మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పోతారంలో సంఘ అధ్యక్షుడు అయిల్నేని సాగర్ రావు జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాసమల్ల హరీష్, సంఘ పాలక వర్గ సభ్యులు, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




యైటింక్లైన్ కాలనీ: ఆర్జీ2లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జీఎం ఏ మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యైటింక్లైన్ కాలనీలోని షిర్కే బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహనికి పూలమాలలు సమర్పించిన అనంతరం జీఎం కార్యాలయంలో తెలంగాణతల్లి, జయశంకర్‌సారు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. జాతీయ జెండాను ఎగురవేసి సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఓసిపి-3 (పాజెక్ట్ అధికారి సీఎంఓఏఐ ఏరియా అధ్యక్షులు మధుసూదన్, ఎస్ఓటు జీఎం అబ్దుల్ సలీం, ఏరియా సేఫ్టీ అధికారి బచ్చు రవీందర్, డిజిఎం సివిల్ ధనుంజయ, డీజీఎం ఐఈ మురళికృష్ణ, డీజీఎం పర్సనెల్ ,అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, వర్క్ షాప్, డీజీఎం ఎర్రన్న, క్వాలిటి మేనేజర్ వెంకట మోహన్, పర్సనల్ మేనేజర్ అనిల్ కుమార్, డిప్యూటి పర్సనల్ మేనేజర్లు వేణు గోపాల్, వంశీధర్, ఎన్విరాన్మెంట్ అధికారి సురేష్ బాబు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

• శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భానుప్రసాద్‌రావు
• పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- పెద్దపల్లి
అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్ర అగ్రగామిగా నిలుస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ తానిపర్తి భానుప్రసాద్‌రావు అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాకు ముఖ్య అతిథిగా వచ్చారు. ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళలర్పించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్ని వర్గాల ప్రజలను తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం చేయడంలో కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలో మానవీయ దృక్పథం, నిర్మాణా త్మకమైన ఆలోచనతో పారదర్శకంగా ప్రభుత్వ పాలన కొనసాగు తున్నదని, ఇలాంటి చారిత్రక సందర్భంలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల పాటు ప్రభుత్వం పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, చెరువుల పునరుద్ధరణ, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి , భారీ ప్రాజెక్టుల నిర్మాణం, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ వంటి అనేక అద్భుతమైన పథకాలను, సంస్కరణలను అమలులోకి తీసుకొని వచ్చారన్నారు. పెద్దపల్లి జిల్లాలో లక్షా 41 వేల 265 మంది రైతులకు రూ.1197.48 కోట్ల రైతుబంధు, మరణించిన 1831 రైతు కుటుంబాలకు రూ.91.75 కోట్ల సహాయాన్ని అందించామని అన్నారు. జిల్లాలోని 11 వేల 244 మంది రైతులకు 18.97 కోట్లతో వ్యవసాయ యాంత్రీకరణ, 3 వేల 394 మంది రైతులకు 18.02 కోట్లతో బిందు తుంపరి సేద్యం సాగుప్రోత్సాహకాలు అందించామని అన్నారు. జిల్లాలో 219 కోట్లతో 650 చెరువుల పునరుద్ధరణ, 382 కోట్లతో 22 చెక్ డ్యామ్‌ల నిర్మాణం, కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, లింక్ కెనాల్ ఏర్పాటు చేయడం వల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం 30 శాతం పెరిగిందని అన్నారు.

జిల్లాలో ఆసరా పించన్ల క్రింద 97 వేల 752 మందికి ప్రతి నెలా గతంలో వచ్చే 200 నుంచి రూ.2016 కు, 500 నుంచి రూ.3016కు పెంచి మొత్తం రూ.1272 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ క్రింద జిల్లాలో ఉన్న 24 వేల 779 మంది ఆడపిల్లల పెళ్ళిలకు ప్రభుత్వ సహాయం క్రింద 245 కోట్ల 31 లక్షల సహాయం చేసామన్నారు. 24 వేల 161 మంది గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ కిట్లు అందించామని పేర్కొన్నారు.

రైతుల తరహాలో నేత, గీత కార్మికులకు ప్రత్యేక భీమా పథకాన్ని అమలుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రమాదాలకు గురైన 53 గీత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల చొప్పున పరిహారం అందించామని, గీత కార్మికులకు చెట్ల పన్ను రద్దు చేశామని తెలిపారు. దళితులకు, గిరిజనులకు, గీత కార్మికులకు ప్రభుత్వం అందించే వైన్ షాపులలో రిజర్వేషన్ కల్పించామని అన్నారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వైద్య శాఖ, డి.ఆర్.డి. ఓ., జిల్లా సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్, జెడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.జి. రమేష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. వైభవ్ గైక్వాడ్, రామగుండం మేయర్ డాక్టర్ బి.అనిల్ కుమార్, ఆర్.డి.ఓ. లు వెంకట మాధవరావు, కె వీరబ్రహ్మాచారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి, కలెక్టరేట్ ఏ. ఓ. కె.వై. ప్రసాద్ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దేశానికే మార్గదర్శిగా మారిన తెలంగాణ

• రాష్ట్రాన్ని ఎవరెస్టు ఎత్తున నిలిపిన సీఎం కేసీఆర్
• మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టనున్న బిఆర్ఎస్
• బిఆర్ఎస్ పెద్దపలి జిల్లా అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి


జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గోదావరిఖని:
ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన అనతి కాలంలోనే దేశానికే తెలంగాణ మార్గదర్శిగా నిలిచిందని బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి అన్నారు. 9 ఏళ్లలోనే తెలంగాణను అభివృద్ధిలో రోల్ మోడల్‌గా చేసి, రాష్ట్రాన్ని ఎవరెస్టు ఎత్తున నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని చెప్పారు. దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే చందర్ రామగుండం నియోజ కవర్గంలో దశాబ్ది ప్రగతి యాత్రను ఓసిపి-5 ఆవరణలోని ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాలను ఎగురవేసారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి, అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేకరావు, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లు, నాయకులు తదితరులున్నారు.

ఈనెల 17న కొండగట్టులో కేటీఆర్ పర్యటన


సభ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మల్యాల
మల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి పనుల్లో భాగంగా ఈనెల 17న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి రానున్నారు. శుక్రవారం బహిరంగ సభా స్థలిని చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ పరిశీలించారు. వీరి వెంట జెడ్పీ టీసీ కొండ పల్కుల రాం మోహన్ రావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మిట్టపెల్లి సుదర్శన్, సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, కృష్ణారావు, మల్లేశం, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్‌రావు, రాజనర్సింగారావు తదితరులున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ
రామగుండం మండలం అల్లూరు గ్రామానికి చెందిన ఇల్లందుల శ్రీనివాస్ (29) అనుమానస్పద స్థితిలో అల్లూరు గ్రామ చెరువులో మునిగి మృతి చెందాడు. గోదావరిఖని టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లూరు గ్రామంలో నివాసం ఉండే ఇల్లందుల శ్రీనివాస్ జైపూర్‌లోని పవర్ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ పద్దతిలో ఉద్యోగం చేస్తున్నాడు. కొద్ది రోజులుగా వ్యక్తి గత కారణాలతో విధులకు వెళ్ళడం లేదు. 2 రోజుల క్రితం ఊరికి వెళ్తున్నాని ఇంట్లో చెప్పిన అతడు శుక్రవారం ఉదయం అల్లూరు గ్రామ చెరువులో శవమై కనిపించాడు. మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన గోదావరిఖని టూ టౌన్ పోలీసులు మృతుడి తండ్రి ఇల్లందుల రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నిలువెత్తు నిర్లక్ష్యం..

- ఎండిపోయిన వర్టికల్ గార్డెన్స్
- సుమారు రూ.ఐదు లక్షల ప్రజాధనం ఆవిరి
- గార్డియన్స్ లేక నిరుపయోగంగా వర్టికల్ గార్డెన్స్
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు, పాలకులు


మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఎండిపోయిన వర్టికల్ గార్డెన్


అధునాతన యాంత్రికత ధోభీఘాట్ ఆవరణలో ఎండిపోయి అంద హీనంగా తయారైన వర్టికల్ గార్డెన్

నవతెలంగాణ - సిరిసిల్ల క్రైం

ఓ వైపున అందాలను పంచుతూ.. మరో వైపున పచ్చదనాన్ని పరుచుకుంటూ ఆకట్టుకునే విధంగా సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన వర్టికల్ గార్డెన్స్ ఇప్పుడు నిర్జీవంగా మారిపోయాయి. లక్షణంగా లక్షలు వెచ్చించినా.. నిత్యం పర్యవేక్షించే వారు కరువు కావడంతో నిధులు వృథా అయ్యాయ. దీంతో వర్టికల్ గార్డెన్స్ కాస్తా వరెస్ట్ గార్డెన్స్‌గా మారిపోయి. సిరిసిల్ల అధికార యంత్రాంగ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గాల్లో సిరిసిల్ల ఒకటిగా చెప్పవచ్చు. ఇక్కడి నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి కేటీఆర్ తన ఆలోచనలకు అనుగుణంగా జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. నిధుల వరద పారిస్తూ అభివృద్ధి విషయంలో యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తుండడంతో సిరిసిల్ల సిరుల ఖిల్లాగా మారిపోయిందన్నది వాస్తవం. అయితే మంత్రి నిర్దేశించుకున్న లక్ష్యాలను అనుగుణంగా నిరంతరం పర్యవేక్షించాల్సిన అధికారులు, పాలకులు నిర్లక్ష్యం ప్రదర్శించడంలో ఆ లక్ష్యాలు నీరుగారుతున్నాయి.

గార్డియన్స్ లేకపోవడంతో...

సిరిసిల్ల పట్టణ కేంద్రాన్ని ముస్తాబు చేయడంలో భాగంగా ఐదు చోట్ల వర్టికల్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులు భావించారు. ఇందు కోసం రూ.10.50 లక్షలు నిధులు అవసరమని అంచనాలు సిద్ధం చేశారు. ఇందులో రెండింటిని మాత్రమే పూర్తి చేసి మిగతా వాటిని ఇంకా ఏర్పాటు చేయలేదు. అయితే పూర్తయిన రెండు వర్టికల్ గార్డెన్స్ కూడా ప్రస్తుతం నిర్జీవంగా మారిపోయి. సుమారు రూ.5లక్షలు వెచ్చించి మున్సిపల్ కార్యాలయం, అధునాతన యాంత్రీకృత ధోబీఘాట్ ఆవరణలో అధికారులు వర్టికల్ గార్డెన్స్ ఏర్పాటు చేశారు. ఈ గార్డెన్స్‌కు భవిష్యత్తులో నీటి సమస్య రాకూడదన్న యోచనతో ప్రత్యేకంగా వాటర్ ట్యాంకులు కూడా ఏర్పాటు చేశారు. ట్యాంకుల నుండి నిరంతరం నీటి సరఫరా అయ్యేందుకు డ్రిప్పింగ్ సిస్టమ్ అమర్చారు. పచ్చని మొక్కల మీదుగా నీరు పిచికారి అవుతుంటుంటే ఆయా చోట్లకు వచ్చిన వారిని వర్టికల్ గార్డెన్స్ ఆకట్టుకుంటాయని భావించారు.

అయితే... వర్టికల్ గార్డెన్స్ నిరుపయోగమని అధికారులు భావించారో లేక వీటిని మెయింటెన్ చేసే బాధ్యతలు అప్పగించిన సిబ్బంది పట్టించుకో లేదో తెలియదు కానీ ఏడాది వరకు బాగానే ఉన్నా ఆ తరువాత వాటి గురించి పట్టించుకున్న వారే లేకుండా పోయారు. పచ్చదనంతో సరికొత్త శోభను అందించిన వర్టికల్ గార్డెన్స్ ప్రస్తుతం రెండు చోట్ల కూడా గార్డియన్ లేనివిగా మిగిలిపోవడంతో నిధులు నిష్ఫలమయ్యాయి.

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం...

వర్టికల్ గార్డెన్స్ కుండీల్లోని మొక్కలు ఎండిపోవడంతో రెండు చోట్ల కూడా అందాలను పంచడానికి బదులు అంద హీనంగా తయారయ్యాయి. వివిధ పనుల నిమిత్తం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిపోయే ప్రజలు వీటిని చూసి నివ్వరపోతున్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న సామెతను మరిచి మున్సిపల్ అధికారులు వారి కార్యాలయానికి ఉన్న వర్టికల్ గార్డెన్‌ను కాపాడలేదు కానీ పట్టణంలో ఎటు చూసినా పచ్చదనం-పరిశుభ్రత ఉండాలని ప్రగల్భాలకు పోవడం ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. మున్సిపల్ అధికారులు వర్టికల్ గార్డెన్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించినట్టయితే ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదని స్థానికులు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు వీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్న అభ్యర్థనలు వెల్లు వెత్తుతున్నాయి.

ఇక ఈ అంశంపై వివరణ కోరేందుకు మున్సిపల్ కమిషనర్‌ను నవతెలంగాణ సంప్రదించగా ఆయన స్పందించలేదు. ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ డీఈని, ఆయన కింది స్థాయి అధికారులైన ఏఈలు కూడా సమాధానం చెప్పకుండా దాటవేసే ప్రయత్నం చేశారు.

కొనుగోలు కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలి

ఎగ్లాస్పూర్ రైతుల రాస్తారోకో


రైతులతో మాట్లాడుతున్న తాసిల్దార్ రవికాంత్

నవతెలంగాణ - కొనరావుపేట

గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటినుంచి లారీలు రావడంలేదంటూ మండంలోని ఎగ్లాస్పూర్ గ్రామ రైతులు రోడ్డెక్కారు. కోనరావుపేట క్రాసింగ్ వద్ద రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగ్లాస్పూర్లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటినుంచి సమస్యలే ఎదురవుతున్నాయన్నారు. లారీలు రాకపోవడంతో రైతులే తమ సొంత ట్రాక్టర్లలో ధాన్యాన్ని తరలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిందన్నారు. లారీలు రాకపోవడంతో కొనుగోళ్లు సాగడంలేదన్నారు వెంటనే లారీలతో ధాన్యం తరలించాలని లేనిపక్షంలో ఆందోళన విరమించమని వారు రోడ్డుపై సుమారు గంట పాటు బైఠాయించారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ రవికాంత్ చేరుకుని ఆందోళన చేస్తున్న రైతులతో ' మాట్లాడారు. ప్రతి రోజుకో లారీ పంపిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆ ఆందోళనలో. మండల కాంగ్రెస్ నాయకులు పీరోజు పాషా మండల్ నాయకులు రాస రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ పిట్టల లచ్చయ్య పశువుల పోచయ్య రైతులు కనుకయ్య శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్ తాళ్లపల్లి తిరుపతి , నర్సయ్య శ్రీశైలం, దండు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల కరపత్రాలు ఆవిష్కరించిన డీఐఈవో



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఉచిత విద్య అందిస్తున్నామని విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మోహన్ కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రచార కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన ఉచిత విద్యను అందిస్తుందన్నారు.జూనియర్ కళాశాలలో ఉచిత విద్యను అందిస్తున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ చేస్తున్నామని, స్కాలర్‌షిప్ సౌకర్యం కలదని, కార్పోరేట్ కళాశాలకు ధీటుగా విద్యాబోధన చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు స్టడి అవర్స్ నిర్వహిస్తున్నామని, మానసిక ఉల్లాసానికి విద్యార్థులకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు పదో తరగతి ఉత్తీర్ణులైన తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పరుశరాములు, మాదాసు చంద్రమౌళి, సిహెచ్ భూమక్క, బట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్‌లు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదు

కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

రాష్ట్రం ఏర్పాడ్డక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మి అధికారం ఇస్తే రాష్ట్ర ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టుతూ ప్రజలకు ఏమి చేయకుండా ప్రచారాలు చేసుకుంటు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి ఆరోపించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ సంబరాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పేద ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. గ్రామ గ్రామాన తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రజలకు ఎండగట్టడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బైక్ ర్యాలీకి జెండా ఊపి కేకే మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యకర్తలతో కలిసి కేకే మహేందర్‌రెడ్డి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శులు గిరిధర్‌రెడ్డి, లింగంగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవల పేరుతో తెలంగాణలో శతాబ్ది దోపిడీ

కొంకటి శేఖర్ బీఎస్పీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి



నవతెలంగాణ - బోయినిపల్లి

మండలం కేంద్రంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు అలువాల అజయ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ కొంకటి శేఖర్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డకా నీళ్ల, నిధులు, నియమాకాల లో సరైన న్యాయం జరగడం లేదని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి బీసీ ఎస్సి, ఎస్టీ, మైనార్టీల బతుకులు మారలేదన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు, కమిషన్లకు, ఇసుక దందాలను పెంచి పోషిస్తూ పేదోళ్ల బతుకుల మీద భారం మోపి, ప్రజా ధనంతో, కోట్లు ఖర్చు చేస్తూ దశాబ్ది ఉత్సవల పేరుతో సంబురాల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం రాజభోగాలు అనుభవిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కమిటీ సభ్యులు అక్కినపెల్లి శేఖర్, మండల అధ్యక్షులు అలువాల అజయ్, ఉపాధ్యక్షులు ఇల్లందుల అరుణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి, కన్నం అనిల్,బోయిన్ పల్లి సెక్టార్ అధ్యక్షులు బొడ్డు రాజలింగం, సీనియర్, వెంకట్రావ్ పల్లి సెక్టార్ ప్రధాన కార్యదర్శి మనిదీప్, కొత్తపేట బూత్ అధ్యక్షులు, శేఖర్, నాయకులు పెగ్గర్ల మహేందర్,కన్నం అభి,బొడ్డు లడ్డు,పెగ్గర్ల గంగరాజు లు పాల్గొన్నారు.

దేశానికే రోల్ మోడల్ తెలంగాణ..

- ప్రజా భాగస్వామ్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపాం
- దశాబ్ది ఉత్సవ ప్రసంగంలో రాష్ట మంత్రి కేటీఆర్
- సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలు





నవతెలంగాణ - సిరిసిల్ల

తొమ్మిదేండ్ల అతి తక్కువ సమయంలోనే సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని రాష్ట్ర మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన వేడుకలకు మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ, రాజన్న సిరిసిల్లలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా భాగస్వామ్యం, ప్రజా ప్రతినిధుల అధికారుల సహకారంతోనే రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపామన్నారు. పోరాటాలు, త్యాగాలతో, ప్రజాస్వామ్య పంథాలో సాగిన స్వరాష్ట్ర సాధనోద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ శుభాభివందనాలు తెలుపుతూ ఈ సందర్భంగా ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమరవీరులందరికీ ఘన నివాళులు అర్పించారు. రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ ముందుకు సాగుతున్నామని, తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా తనకంటూ ప్రత్యేకత నిలుపుకుంటూ అన్ని రంగాలలో అంతకుముందెన్నడూ లేనివిధంగా గణనీయమైన అభివృద్ధి సాధిస్తున్నదన్నారు.

పండుగలా వ్యవసాయం :

ప్రాథమిక రంగమైన వ్యవసాయ అభివృద్ధియే ఇతర రంగాల అభివృద్ధికి ఆధారభూతంగా నిలుస్తున్నదన్నారు. సుసంపన్నమైన వ్యవసాయానికి ప్రతీకగా తెలంగాణ నేడు దేశానికి దిశా నిర్దేశనం చేస్తున్నదని తెలంగాణలో అమలవుతున్న విధంగా రైతు సంక్షేమ విధానాలు తమ రాష్ట్రాలలోనూ అమలు చేయాలని రైతులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధాల రంగాలకు రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి 2023 జనవరి వరకు తెలంగాణ ప్రభుత్వం అంతకుముందు కంటే 20రెట్లు నిధులు అధికంగా ఖర్చు చేసిందని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో రైతుల కండ్లల్లో దీనత్వం తొలిగి, ధీరత్వం తొణికిసలాడుతున్నదన్నారు.

గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ, చెరువుల పునరుద్ధరణ, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం, భారీ ప్రాజెక్టుల నిర్మాణం, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ, కల్తీ విత్తనాల నియంత్రణ, వ్యవసాయ విస్తరణ అధికారుల నియామకం, రైతు వేదికలు, పంట కల్లాల నిర్మాణం, రైతు బంధు సమితుల ఏర్పాటు.. ఇలా లెక్కకు మించిన అద్భుతమైన పథకాలను, సంస్కరణలను అమలులోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. దుక్కి దున్నింది మొదలుకొని పండిన ప్రతిగింజా కొనుగోలు చేసేదాకా అడుగడుగునా రైతన్నకు కొండంత అండగా ప్రభుత్వాన్ని నిలిపారన్నారు.

సాగుజలాలు, భూగర్భ జలాల లభ్యత పెరగడం వల్ల రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2016లో ఉన్న 1లక్షా 77వేల 960ఎకరాలలో నికర సాగుభూమి కాస్త 2023నాటికి 2లక్షల 40వేల 430ఎకరాలకు పెరిగిందన్నారు. రైతుబంధు పథకం ద్వారా ఒక్క రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే ఇప్పటివరకూ 10విడతల్లో సుమారు 1లక్షా 33వేల 658మంది రైతులకు 1వేయి 139కోట్ల రూపాయలను ముందస్తు పంట పెట్టుబడి కింద రైతుల ఖాతాలలో నేరుగా జమ చేశామన్నారు. ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1వేయి కోట్లను కేటాయించామని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు 973ఎకరాలలో 292మంది రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కేవలం 4వేల 200మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 10గోడౌన్లు ఉండగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 33 కోట్లతో 55 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 14 ఆధునిక వ్యవసాయ గోదాములను నిర్మించామన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు జిల్లాలో 3 వ్యవసాయ మార్కెట్ కమిటీలు మాత్రమే ఉండగా, రైతుల సౌలభ్యం కోసం కొత్తగా 5వ్యవసాయ మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేశామని, సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని సర్దాపూర్ గ్రామంలో 20 కోట్ల రూపాయలతో 25 ఎకరాలలో సువిశాల అధునాతన మార్కెట్ యార్డును నిర్మించామన్నారు. అంతే కాకుండా రైతులు తాము పండించిన ఉత్పత్తులను నేరుగా విక్రయించేందుకు వీలుగా 5 కోట్ల 15 లక్షల రూపాయలతో సిరిసిల్లలో రైతుబజార్‌ను నిర్మించినట్టు తెలిపారు. రైతుభీమా పథకం ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు వివిధ కారణాలతో అకాల మరణం చెందిన 1వేయి 803మంది రైతుల కుటుంబాలకు 90 కోట్ల 15 లక్షల రూపాయల బీమా పరిహారం చెల్లించినట్టు తెలిపారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 57 క్లస్టర్‌ల పరిధిలో రైతువేదికలను నిర్మించామని, సాగు విస్తీర్ణం పెరగడంతో నర్మాలలో 309 ఎకరాలలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని,. ఈ పార్క్ లో 150 కోట్ల రూపాయలతో 3 పరిశ్రమలు నిర్మిస్తున్నామని, ఈ పరిశ్రమల నిర్మాణం పూర్తయితే సుమారు 800 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నలుదిక్కులా వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ధార్మికక్షేత్రం వేములవాడను ఆధ్యాత్మిక టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయనున్నామన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు సాగునీటి రంగంలో తీరని అన్యాయం జరిగిందని అన్నారు. నేడు జలసిరులు కళకళలాడుతున్నాయన్నారు. జిల్లాలో మధ్య మానేరులో అతిపెద్ద ఆక్వాహబ్ నిర్మిస్తున్నామని తద్వారా పదివేల మందికి ఉపాధినిచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. సమక్య రాష్ట్ర పాలనలో ఛిద్రమైన చెరువులను సీఎం కేసీఆర్ పాలనలో మిషన్ కాకతీయ పథకంతో తిరిగి జీవం పోశామన్నారు.

మిషన్ భగీరథ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, తెలంగాణకు హరితహారం, ఆసరా పెన్షన్లు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వైద్య ఆరోగ్య రంగంలో కేసీఆర్ కిట్లు, కంటి వెలుగు ఆరోగ్య మహిళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతం రోడ్లు భవనాలు, మౌలిక వసతుల కల్పన, ఆరోగ్య లక్ష్మి, వృద్ధులకు ఆశ్రమాలు, ధాన్యం సేకరణ, అట్టడుగున ఉన్న పేద దళితుల కోసం దళితబంధు పథకం, గిరిజనులకు పోడు భూములకు పట్టాల పంపిణీ, మైనారిటీ సంక్షేమం, టిఎస్ ఐపాస్, మన ఊరు మనబడి మనబడి ఎడ్యుకేషన్ హబ్‌గా రాజన్న సిరిసిల్ల జిల్లా వెలుగొందిందన్నారు. కేజీ టు పీజీ కళాశాల విద్యా సంస్థలు సిరిసిల్ల జిల్లాలోని మొట్టమొదటిసారిగా నెలకొల్పడం జరిగిందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి సాధించిందని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవార్డులే దీనికి నిదర్శనమని అన్నారు. ధార్మిక క్షేత్రం వేములవాడ అభివృద్ధి జిల్లా కేంద్రంతో సమానంగా దూసుకుపోతుందన్నారు.

ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రైతులకు సమస్యలు తొలగాయన్నారు. సిరిసిల్ల అంటేనే నేతన్న బతుకులు గుర్తుకు వస్తుంటాయని, ఆ నేత అన్నకు చేయూతనిస్తూ చేనేత రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చామని, వారికి ఎన్నో పథకాలు రూపకల్పన చేశామన్నారు. నేతన్నకు బీమా లాంటి పథకాలతో వారి కుటుంబాలకు భరోసానింపామన్నారు.

సమీకృత కలెక్టర్ కార్యాలయం సముదాయంలో నిర్వహించిన దశాబ్ది వేడుకలలో జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు, రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, , రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం నర్సయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, అదనపు కలెక్టర్లు బి.సత్య ప్రసాద్, ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ టి.శ్రీనివాస రావు, మున్సిపల్ చైర్ పర్సన్లు జిందం కళా, రామతీర్థపు మాధవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిపేట : మండల పరిషత్ కార్యాలయంపై జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ

జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండల కేంద్రంతోపాటు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బి ఆర్ ఎస్, కాంగ్రెస్ బిజెపి నాయకులు పోటా పోటీగా ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో గ్రామపంచాయతీల వద్ద గ్రామ సర్పంచులు ప్రభుత్వ కార్యాలయాలపై ఆయా అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శరత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత నే రాష్ట్ర ప్రజలకు సరైన న్యాయం జరిగిందన్నారు.

నవతెలంగాణ - గంభీరావుపేట: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో నాఫ్స్ కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించారు. అలాగే మండల పరిధిలో గల పలు కార్యాలయాలు తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వంగకరుణ, మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పాపగారి వెంకట స్వామి గౌడ్, గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ.మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయగీతంను ఆలపించారు.

నవతెలంగాణ - కొనరావుపేట : కొనరావుపేటలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రవికాంత్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్ సెస్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ తిరుపతి పోలీస్ స్టేషన్లో ఎస్సై రమాకాంత్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఈరోజు పాషా భాజపా కార్యాలయంలో గొట్టి రామచంద్రం తదితరులు జెండా ఆవిష్కరించారు.


కొనరావుపేట : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - రుద్రంగి : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీయేనని రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఇందిరా చౌక్‌లో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా జాతీయ జెండాను. గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యదర్శి చెలుకల తిరుపతి మాట్లాడారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకుంటున్నారని, అనేక మంది విద్యార్థులు బలిదానాలు చేసుకుంటున్నారని ఆలోచించి అప్పటి ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది కాబట్టే నేడు దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు .రాష్ట్ర ప్రజలు సోనియా గాంధీకి రుణపడి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, పల్లి గంగాధర్, గండి నారాయణ, మడిశెట్టి అభిలాష్, గంధం మనోజ్, తర్రె లింగం, సుర యాదయ్య, అక్కినపెల్లి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, కట్కూరి దాసు, చెలుకల శ్రీనివాస్, అట్టపెల్లి మల్లేశం, ఇప్ప నరేష్, స్వర్గం పరందములు, పుదారి మహిపాల్, భూక్య గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - రుద్రంగి :రుద్రంగి మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో, వ్యవసాయ అధికారి కార్యాలయంలో, ఐకెపి కార్యాలయంలో, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను గుర్తు చేసుకున్నారు.

వ్యవసాయ సహకార సంఘంలో దశాబ్ది ఉత్సవాలు...

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎల్లారెడ్డిపేట సంఘ భవన ఆవరణలో సంఘ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ వరుస సంపూర్ణ, సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు నేవూరి వెంకట నరసింహరెడ్డి, గోగురి ప్రభాకర్‌రెడ్డి, ల్యాగల సతీష్, కనకట్ల సుధాకర్, సంఘ సభ్యులు, లంబ సత్తయ్య, గొట్టే సురేందర్, ఎగదండి శ్రీనివాస్, సంఘ కార్యదర్శి కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అమరుల ప్రాణ త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ పోరాటాలు అమరుల త్యాగం ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావించిందని ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షురాలు పిల్లి రేణుక కిషన్, జెడ్పీటీసీ సభ్యులు చీటి లక్ష్మణ్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ పిల్లి రేణుక జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట ఎంపిపి పిల్లి రేణుక కిషన్, జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోటి ఆశలు, కొత్త చిగుర్లు తొడిగిన రోజు తెలంగాణ రాష్ట్రం జూన్ 2న ఆవిర్భవించిందన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుందామన్నారు. మండలంలోని ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అధికారులకు, సిఎం కేసీఆర్‌కు, రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కేటీఆర్‌కు తెలంగాణ ఆవిర్భావం దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఎల్లారెడ్డిపేట మండల తహశీల్దార్ కార్యాలయంలో పోలీసులు తహశీల్దార్‌కు వందన సమర్పణ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ జయంత్ కుమార్, సెస్ సేవకేంద్రం వద్ద సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, మండల వ్యవసాయశాఖ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ అధికారి భూంరెడ్డి, మండల ఎంఆర్‌సి కార్యాలయం ఆవరణ మండల విద్యాశాఖ అధికారి రఘుపతి, సిఐ కార్యాలయంలో సిఐ మొగిలి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శేఖర్, బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు వర్దవెల్లి స్వామిగౌడ్, మండల అధ్యక్షుడు నీరటి భానులు జాతీయ జెండాను ఎగరవేశారు. రాజన్నపేట గ్రామంలో సర్పంచ్ ముక్క శంకర్, మండలంలో వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణలో సర్పంచ్‌లు, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ఆవరణలో కరస్పాండెంట్ లతీఫ్, ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ అందె సుభాష్, ఎంపిటిసి సభ్యులు మధు, పందిళ్ళ నాగరాణి పర్శరాములు గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు జబ్బార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉదయ్, మెండే శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొన్నారు.



PUBLIC NOTICE

It is informed to the general public that my Client Sri. Gadipelli Sathish, S/o. Ramulu had informed that he had misplaced the Original Registered Agreement of Sale cum GPA (Link Doc) No. 5392/ 2007, Dt. 01-11-2007 executed by Bonagiri Radhakrishna in favour of Sri. Kasam Srinivasareddy at SRO Mahabubabad, pertaining to the below mentioned Schedule of Property. If anybody found the above Document same may be intimated / hand over the same to the below mentioned office. My Clients further states that they wants to avail loan by mortgaging the schedule mentioned property. If any person has any claim / interest / dispute over the said transaction, the same may be intimated to the undersigned within 7 (seven) days from the date of this publication, failing which, no further claims / objections will be entertained and my clients will proceed with the same.

SCHEDULE OF PROPERTY

House with open place bearing municipality H. No. 4-1-14/8A (Survey No. 307/2), to an extent of 464-00 Sq. Yards, situated at Mahabubabad Municipality & Mandal, present Mahabubabad District (formerly Warangal Dist) bounded by: East : Place of Arundatai, West : Place of P.Amruthaiah, North : Place of S.C. Railway, South : Municipality Road (20 Fts F/8C)

Sd/- P. Santosh Kumar, Advocate
#1-8-506/2/A/1, Adnan Chambers,
Prakashnagar, Begumpet,
Secunderabad,-16. Ph:09440067560

ప్రకటన

తేది: 18.04.2023, మంగళవారం రోజున, సిరిసిల్లలో దురదృష్టవశాత్తు నేను సంతకం చేసిన రెండు చెక్కులు పోగొట్టుకున్నాను. HDFC Bank cheque No.s 000091, 000092. దొరికిన వారు దయచేసి ఈ సెల్ నంబర్‌కి ఫోన్ చేసి అందజేయగలరని విన్నపం.

- మందాడి భాస్కర్ రెడ్డి, సిరిసిల్ల
Cell no. 9492556738

బట్టుపల్లిలో రోడ్డెక్కిన రైతన్నలు

• రహదారిపై ధర్నా నిలిచిపోయిన ట్రాఫిక్

నవతెలంగాణ-మంథని : మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లల్లో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మంథని కాటారం రహదారిపై రైతులు ఆందోళన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ మేరకు ప్రధాన రహదారిపై వరి ధాన్యం బస్తాల ఉంచి ధర్నా చేపట్టారు. దీంతో రహదారికి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు, ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. సంఘటన స్థలానికి రెవెన్యూ అధికారులు,పోలీసులు చేరుకొని ధర్నాను విరమింప చేసే ప్రయత్నం చేశారు .ఆరుగాలం శమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయక రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం :

ఇబ్రహీంపట్నం మండలంలోని గోధురు గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణానికి ఎంపీపీ జాజాల భీమేశ్వరి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సోమ ప్రభాకర్, ఉప సర్పంచ్ నల్ల తిరుపతిరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు కట్ట లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ చెట్ల చంద్రశేఖర్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు జాజాల జగన్ రావు, గౌడ సంఘ సభ్యులు బోనగాని సత్తన్న, కట్ట రవి గౌడ్, కట్ట రమణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ రైతు దినోత్సవ సంబరాలు అడ్డుకుంటాం

నవతెలంగాణ-రాయికల్



మాట్లాడుతున్న రైతులు

పంట నష్టపోయిన రైతులను ఆదుకొని, నాలుగు సంవత్సరాలుగా ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చి రైతు దినోత్సవ సంబరాలు జరుపుకోవాలని లేకుంటే అడ్డుకుంటామని రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ రైతులు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 3. రైతు ఐక్యవేదిక దగ్గర రైతు దినోత్సవం పేరుతో రాష్ట్ర వ్యవసాయ రంగంలో సాధించిన విజయాల కార్యక్రమాల పేరుతో రైతు ఐక్య వేదిక దగ్గర చేస్తున్నటువంటి సంబరాలను అడ్డుకుం టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి, ఏలేటి జలంధర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గంగారెడ్డి,రాజారెడ్డి, నరేష్, రమేష్, మహేందర్, నరసింహ రెడ్డి,అంజి లింగారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మంథని :

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఈనెల 5న కరీంనగర్‌లో నిర్వహించే మహాసభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని ఎమ్మెస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి మంథని సామ్యూల్ మాదిగ పిలుపు నిచ్చారు.మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో మహాసభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక న్యాయ సూత్రానికి కట్టుబడి 29ఏండ్లుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన అనేక సామాజిక ఉద్యమాలు,అనేక విజయాలు సాధించి పెట్టడం జరిగిందన్నారు. అందులో ప్రధానంగా మాదిగలకు గుర్తింపు, గౌరవం సాధించడం, గతంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారా 25వేల ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. మహాసభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ నియోజకవర్గకో-ఆర్డినేటర్ మంథని చందు మాదిగ, ఆవునూరి లింగమూర్తి, మండల అధికార ప్రతినిధి మంథని, లింగయ్య, టౌన్ అధ్యక్షులు సింగారపుఅశోక్,నాయకులు సింగారపు సుధాకర్, చిప్పకుర్తి చందు, ప్రసాద్, విద్యార్థి నాయకులు మంథని రామకృష్ణ, అన్విత్, సుమంత్ పాల్గొన్నారు.

అధికార పార్టీ నేతలను అడ్డుకున్న అన్నదాతలు



తెలుపుతున్న రైతులకు నచ్చచెప్పుతున్న మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరెడ్డి.

నవతెలంగాణ-మంథని :

ఓ వైపున మంథని డివిజన్ కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలు జరుపు కుంటూ సంబరాల్లో మునిగి తేలుతుంటుంటే ఇక్కడ మాత్రం అధికార పార్టీ నాయకులకు అన్నదాతల నుండి నిరసన సెగ తగిలింది. రైతులు ధాన్యం కొనుగోళ్ల తీరుపై చేపట్టిన ఆందోళన దశాబ్ది ఉత్సవాల రోజు గందరగోళంగా మారింది. మంథని మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులు, నాయకులు వచ్చారు. దీంతో రైతులు వారిని అడ్డుకున్నారు. అయినా నాయకులు బలవంతంగా లోపలకు వెళ్లారు. జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న తరుణంలో మార్కెట్ యార్డు గేటు వేసి రైతులు నిరసన వ్యక్తం చేశారు. సకాలంలో ధాన్యం కొనక పోవడంతో తాము ఇబ్బంది పడుతు న్నామని, వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నిలిచి పోయిన ధాన్యం కొనుగోళ్లను వెంటనే జరిపించాలని రైతులు డిమాండ్ చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరెడ్డి రైతులతో మాట్లాడి వారికి నచ్చజెప్పడంతో రైతులు శాంతించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



సహాయం చేస్తున్న పాలకవర్గం

నవతెలంగాణ-మల్లాపూర్ :

మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన మోతిలాల్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం దహన సంస్కరాల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజనర్సయ్య, వార్డు మెంబెర్ జహీందర్, గుగ్లావత్ బుజ్జి పాల్గొన్నారు.

రెవెన్యూ జిల్లా కార్యవర్గానికి సన్మానం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ :

ఇటీవల తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యవర్గాని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెవెన్యూ నాయకులను తెలంగాణ పెన్షనర్స్, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ల సంఘాల ప్రతి నిధులు ఘనంగా సన్మానించారు. జిల్లా రెవెన్యూ భవన్‌లో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం ట్రెసా జిల్లా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్ ను, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌లను, కోశాధికారి చెలుకల కృష్ణ, తిరుమల రావులను, టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్‌లను టీ పెన్షనర్స్, సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం,ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, టీ ఎన్జీవో, పెన్షనర్స్, సీనియర్ సిటీజన్స్,రెవెన్యూ ఉద్యోగు లు,వీ ఆర్.ఏ.లు తదితరులు పాల్గొన్నారు.

చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించాలి

• నల్ల జెండాలతో నిరసన తెలిపిన రైతులు, నాయకులు

నవతెలంగాణ-మల్లాపూర్ :

రైతుల ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమమైన చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరణ చేపట్టి రైతులు కార్మికుల ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని ముత్యంపేట చక్కెర కర్మాగారం ఎదుట రైతులు నాయకులతో నల్లజెండాలతోని నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి దశాబ్ది ఉత్సవాలు కావు ఇవి కేవలం అధికార పార్టీకి మాత్రమే ఉత్సవాలు అన్నారు. ముత్యంపేటలో నడుస్తున్న చక్కెర ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుదే అని విమర్శించారు. దశాబ్ది ఉత్సవాలు అనేవి అధికార పార్టీ నేతలకు ప్రజా ప్రతినిదులకే పరిమితం అయిందని అన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి మాత్రం అసమర్థ పాలనకు బలి అవుతున్నారని అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే అసమర్థతకు మెతక పనితీరుకు నిదర్శనం అని అన్నారు.నాలుగు సార్లు ఎమ్మెల్యే అయినా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆయన వ్యక్తిగత అభివృద్ధి, పనుల మీద కమీషన్లు దండుకోవడం మీద ఉన్న దృష్టి చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ మీద లేదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణ రెడ్డి, గోరుమంతుల ప్రవీణ్, కొమి రెడ్డి లింగా రెడ్డి, కొత్తపల్లి రాజీ రెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, అడ్వకేట్ అబ్దుల్ హఫీజ్, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మెట్‌పల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి సురేందర్ రెడ్డి, నాయకులు కొత్త పల్లి రాజీ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు తుపాకుల భాజన్న. రాం ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మ్యాకల నర్సయ్య, కంభ సురేష్ రైతులు పాల్గొన్నారు.



నల్లజెండాలతో నిరసన తెలుపుతున్న రైతులు నాయకులు

వైద్య బందాన్ని అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ- పెద్దపల్లి :

కాయ కల్ప అవార్డులు సాధించిన నేపథ్యంలో వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ అభినందించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లోనితన చాంబర్ లో కలిసిన వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ కాయకల్ప అవార్డులు సాధించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తు ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 150 పడకల జిల్లా ఆసుపత్రి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు కాయకల్ప అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఆసుపత్రి పారిశుద్యం, ఇన్ ఫెక్షన్ కంట్రోల్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, హైజిన్ , ఆస్పత్రి ప్రాంగణంలో పరిసరాల పరిశుభ్రత మొదలగు అంశాలను పరిశీలించి ప్రతి సంవత్సరం మంచి ప్రదర్శన కనబరిచిన ఆస్పత్రులకు కాయకల్ప అవార్డులు ప్రభుత్వం ప్రకటిస్తుందని, 2022-23 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి కాయకల్ప అవార్డు క్రింద మూడు లక్షల ప్రోత్సాహం, సుల్తానాబాద్ ఆసుపత్రికి లక్ష రూపాయల ప్రోత్సాహం ప్రకటించి కాయకల్ప అవార్డులను ప్రకటించారని అధికారులు తెలిపారు.



అభినందిస్తున్న కలెక్టర్ సంగీత సత్యనారాయణ

తెలంగాణ వచ్చిన పేదల బతుకులు మారలేదు

• సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జేవీ చలపతిరావు

నవతెలంగాణ-గోదావరిఖని:

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల పోరాటాలు త్యాగాలు ఆత్మ బలిదానాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో ప్రజల బతుకులు మారలేదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జేవీ చలపతిరావు అన్నారు. సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో శుక్రవారం కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఏర్పాటు చేసిన నిరసన సదస్సులో జేవీ చలపతిరావు మాట్లాడారు. ఈ నిరసన సభకు పార్టీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి ఈ నరేష్ అధ్యక్షత వహించగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె రాజన్న, నాయకులు ఐ కృష్ణ, ఎ వెంకన్న, బి అశోక్, చిలుక శంకర్,ఎం దుర్గయ్య, కె జ్యోతి, డి బుచ్చమ్మ, కె మల్లేశం, మేరుగు చంద్రయ్య, పైడిపెల్లి రమేష్, తొట్ల రాయమల్లు, లింగమూర్తి, ఎస్.మనోజ్, ధర్మేందర్, సాంబయ్య, బొట్టు రవి, పి రమేష్, యాదగిరి, ఓ సుధాకర్, వి.మల్లేశ్, రాంకీ, శ్రావన్, శ్రీకాంత్, మదుకర్, కళ్యాణీ, పద్మ, రావుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెవి చలపతిరావు

దశాబ్ది ఉత్సవాల్లో జర్నలిస్టులను గౌరవించాలి

• మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వినతి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ :

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించి గౌరవించాలని జగిత్యాల జిల్లా జర్నలిస్ట్ సంఘాల నాయకులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా జర్నలిస్ట్ నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్న లిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. అలాంటి జర్నలిస్టులను ఈ ఉత్సవాల్లో చిన్నచూపు చూస్తున్నట్టుగా భావిస్తున్నామని విచారం వ్యక్తం చేశారు. జూన్ 2 నుండి 22 వరకు జరిగే తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో అన్ని శాఖల అధికారులను, సిబ్బందిని, కవులు, కళాకారులను కూడా ప్రభుత్వం గౌరవిస్తుందని, అలాగే జర్నలిస్టులను కూడా ఈ ఉత్సవాలలో ఒక రోజు గౌరవించే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో జర్నలిస్టు సంఘాల నాయకులు బండ స్వామి, ఎన్నం కిషన్ రెడ్డి, ముక్క వేణు, ఎల్లాల రాజేందర్ రెడ్డి, కందుకూరి శశిధర్, బెజ్జంకి సంపూర్ణ చారి, బొడ్డుపెల్లి అంజయ్య తో పాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎస్. జయపాల్ తదితరులు ఉన్నారు.



గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

• ముత్తారం ఎస్సై బేతి రాములు

నవతెలంగాణ-ముత్తారం:

గ్రామాల్లో ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ముత్తారం ఎస్సై బేతి రాములు హెచ్చరించారు. మైదబండ గ్రామంలో ఇటీవల ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తగా ఒకరిపై ఒకరు స్వల్పంగా దాడి చేసుకున్నారు. ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై గ్రామంలో శుక్రవారం సమావేశం నిర్వహించి, గ్రామస్తుల సమక్షంలోనే విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉందని, కొంతమంది స్వార్థంకోసం చిన్నచిన్న గొడవలను సృష్టించి, వాటిని పెద్దగా చూపే ప్రయత్నం చేస్తున్నారని వారి ప్రవర్తన మార్చుకోకపోతే చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్రతలను అనుక్షణం భంగం కలగకుండా చూస్తామన్నారు. గ్రామాల్లో ఎలాంటి చిన్న ఘటన జరిగిన గ్రామ ప్రజలు వందకు గాని ముత్తారం పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని ఎస్ఐ గ్రామస్తులను కోరారు. అదేవిధంగా ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, అప్పుడు మోసాల భారీనకుండా ఉండవచ్చని తెలిపారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటిపిలు అడిగితే చెప్పకూడదని, ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని స్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ రవీందర్, సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ బేతి రాములు

స్వరాష్ట్ర కలను నిజం చేసిన సోనియా

సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మంథని : 70 ఏండ్ల స్వరాష్ట్రకలను నిజం చేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు,తల్లి సోనియాగాంధీ అని ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు.మొదట మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఓదెల :

ఓదెల మండలంలోని కొలనూర్‌కు చెందిన సీనియర్ విలేకరి సామ లింగమూర్తి ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులకు ప్రజాహిత నిర్వహిస్తున్న సి.సత్యనారాయణరెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపి, రూ.25వేల ఆర్థిక సాయం అందించారు. రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మరణించిన నూనె రాకేష్ కుటుంబ సభ్యులకు ప్రజాహిత ఆధ్వర్యంలో రూ.25 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజాహిత ద్వారా ఇటీవల మరణించిన సామ లింగమూర్తి పిల్లల చదువుల విషయంలోనే కాక , ఇరువురు కుటుంబ సభ్యులకు ప్రజాహిత అన్నివేళలా అండదండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు, జడ్పిటిసి గంట రాములు యాదవ్, పెద్దపెల్లి మాజీ ఎంపీ వేముల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ద సంబరాలు సరే.. ఆకాంక్షల మాటేమిటి?

• సిపిఐఎంఎల్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్

నవతెలంగాణ-గోదావరిఖని:

దశాబ్ద సంబరాలు సరే... ఆకాంక్షల మాటేమిటి అని సిపిఐఎంఎల్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ ప్రశ్నించారు. గోదావరిఖని చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిధులు, నీళ్ళు, నియామకాలు, ఆత్మ గౌరవం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కోసమే కదా తెలంగాణా ప్రజలు పోరాడారని పేర్కొన్నారు. త్యాగాలు చేసిం దని, ఆ ఆశలు నిరాశలుగా మిగిలాయని అన్నారు. కార్యక్రమంలో గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్, అడేపు శంకర్, కోడిపుంజుల లక్ష్మి, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, పెండ్యాల రమేష్, కట్ట తేజేశ్వర్, ఇను గాల రాజేశ్వర్, కలువల రాయమల్లు, మాట్ల సమ్మయ్య, గుండ్ల పోషము, జే.మధు, బత్తుల రాజయ్య, వెల్కటూరి తిరుపతి తదితరులున్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన కోలేటి

నవతెలంగాణ-గోదావరిఖని :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ హైదరాబాద్‌లో శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాభినందనలు తెలియజేసి, తిరుపతి నుంచి తెప్పించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను, ప్రసాదాన్ని అందజేశారు.

ఏర్పాట్లను పరిశీలించిన జిఎం

నవతెలంగాణ-గోదావరిఖని:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో చేపడుతున్న ఏర్పాట్లను వివిధ డిపార్ట్‌మెంట్‌ల అధికారులతో కలిసి జిఎం చింతల శ్రీనివాస్ శుక్రవారం సందర్శించి, పరిశీలించారు. ఆయన వెంట ఏరియా ఇంజనీర్ రామ్ మూర్తి, డిజియం పర్సనల్ సిహెచ్ లక్ష్మీనారాయణ, డిజియం సివిల్ నవీన్, ప్రభాకర్, డిజియం ఏరియా వర్క్స్ షాప్ మదన్ మోహన్, వెంకట రమణ, అంజనేయ ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, శ్రావణ్, వసంత్ కుమార్, యుగెంధర్ రెడ్డి తదితరులున్నారు.

సోనియా గాంధీ వల్లనే ప్రత్యేక రాష్ట్రం

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

సోనియా గాంధీ వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. కమాన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రంగు సత్యనారాయణ గౌడ్ ,సయ్యద్ ఇక్బాల్, కొంతం శ్రీనివాస్, సాగి శ్రీధర్ రావు, శ్రీ మూర్తి సాయి, పిడుగు శంకర్, అద్వాల చంద్రయ్య, ముస్తక్, పిడుగు నర్సయ్య చొప్పరి శేకర్, పిట్టల శంకర్, పెండ్యాల రాజు, కుక్క రవి, యూసుఫ్ లల్లు, శంకర్,రవి, కనుకయ్య, వడ్లకొండ మల్లయ్య గౌడ్, కాడిపెల్లి సుమన్, తుండ్ల కనుకయ్యా, అజయ్, శ్రీను, మామిడి రాజు తదితరులున్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవు

పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవు పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ హెచ్చరించారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్‌కు గురువారం రాత్రి ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. వారి జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబం స్థితిగతులను గురించి అడిగి తెలుసుకుని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని, తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బైండొవర్ కాలంలో ఏదైనా నేరం కు పాల్పడినట్లు అయితే జరిమానా తో పాటు గా జైలు శిక్ష కూడా పడడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలి, చట్టవి రుద్ధంగా పని చేసే వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని, సమాజానికి హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

నవతెలంగాణ-మంథని :

పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మంథనిలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జి ధరించి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. టీయూడబ్ల్యూజే యూనియన్ పిలుపుమేరకు స్థానిక ఆర్డీవో కార్యాలయ ఆవరణలో జరిగిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భా వేడుకలకు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరై తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొమరోజు చంద్రమోహన్, పోతరాజు సమ్మయ్య, పెండ్యాల రామ్ కుమార్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరికుమార్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యాశాఖ వినూత్న ఆవిష్కరణల స్టాల్

నవతెలంగాణ -పెద్దపల్లి :

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలలో ఏర్పాటు చేసిన విద్యాశాఖ వినూత్న ఆవిష్కరణల స్టాల్ అందర్నీ ఆకట్టుకుందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా పెద్దపల్లి సమీకత జిల్లా కలెక్టరేట్ పరేడ్ మైదానంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "వినూత్న ఆవిష్కరణల స్టాల్ " చూపరులను విశేషంగా ఆకట్టుకున్నదని తెలిపారు. ఇందులో పలు ఉన్నత పాఠశాలల విద్యార్థుల ఎగ్జిబిట్స్ తో పాటుగా యువ ఆవిష్కర్తలు పాల్గొని తాము రూపొందించిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. అనంతరం ఆవిష్కరణ స్టాల్‌లో పాల్గొన్న ఆవిష్కర్తలను డిఈఓ. జిల్లా కలెక్టరేట్ లో సన్మానించారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE FAMILY COURT CUM IV ADDL. DISTRICT JUDGE AT KARIMNAGAR
O.S. No. 194 of 2014

Between:
Smt. Noorjahan and others ....Plaintiffs
AND
Hussain Bin Awaz and others ....Defendants

To
Proposed Defendant No.25)
Eda Suvarna W/o. Late Jithender Reddy, age 67 years, Occ; Household R/o. Gangaram village of Kalvasrirampur mandal of erstwhile Karimnagar district.

Whereas the above named plaintiffs have filed suit O.S. No. 194 of 2014 against you the defendant no.25 and other defendants for partition and separate possession by metes and bounds and to declare Regd. Sale and Gift Deeds as null and void and not binding on the plaintiffs of suit schedule A and B properties in the above court against you the defendant no.25 and other defendants. Whereas the notices sent to you the defendant no.25 by the court several times, are returned un-served.

Take notice that, the above case stands posted **on 05.06.2023 at 10:30a.m.** before the above court for your appearance and counter if any. In default of your appearance on the above date and time, the matter will be heard and decided in your absence as per law.

//By Order of the Court//
Sd/-
M. Sudhakar
Advocate, Karimnagar,
Cell: 9440508844.


సిరిసిల్ల జిల్లాలో మంత్రి కేటీఆర్


సిద్దిపేట జిల్లాలో మంత్రి హరీశ్ రావు


కామారెడ్డి జిల్లాలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి


రంగారెడ్డి జిల్లాలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి


మేడ్చల్ జిల్లాలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి


కరీంనగర్ జిల్లాలో మంత్రి గంగుల కమలాకర్


జనగామ జిల్లాలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


నిర్మల్ జిల్లాలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



భూపాలపల్లి జిల్లాలో పల్లా రాజేశ్వర్ రెడ్డి


మహబూబాబాద్ జిల్లాలో మంత్రి సత్యవతి రాథోడ్


సూర్యాపేట జిల్లాలో మంత్రి జగదీశ్ రెడ్డి


జగిత్యాల జిల్లాలో మంత్రి కొప్పుల ఈశ్వర్


ఉన్నత విద్యామండలి కార్యాలయంలో..


వనపర్తి జిల్లాలో మంత్రి నిరంజన్‌రెడ్డి


నిజామాబాద్ జిల్లాలో
మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి


రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైకోర్టులో జాతీయ జెండాను ఎగురవేసిన సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు.


టీఎన్‌జీవో కార్యాలయంలో...

ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు

నవతెలంగాణ-విలేకరులు

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు జిల్లాల్లో మంత్రులు పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పించారు. పదేండ్ల కాలంలో జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. రాబోయే రోజుల్లో జిల్లాల్లో మరింత అభివృద్ధి చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.


మెదక్ జిల్లాలో
మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్


మహబూబ్‌నగర్ జిల్లాలో
మంత్రి శ్రీనివాస్ గౌడ్


అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో..


ఖమ్మం జిల్లాలో
మంత్రి పువ్వాడ అజయ్ కుమార్


గాంధీ భవన్ వద్ద లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్


నిఖిల్


స్వయంభూ..

హీరో నిఖిల్ తాజాగా భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న విషయం విదితమే. ఇది నిఖిల్ నటిస్తున్న 20వ చిత్రం. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి 'స్వయంభూ' అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారు మేకర్స్. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు. ఈ ఫస్ట్-లుక్ పోస్టర్‌లో నిఖిల్ యుద్ధభూమిలో పోరాట యోధుడిలా కనిపించారు. ఈ ఏడాది ఆగస్టు నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రాజెక్ట్ ఫస్ట్‌లుక్‌తో క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. నిఖిల్ కెరీర్‌లోనే అత్యంత భారీగా, అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో రూపొందనుంది. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, డీవోపీ : మనోజ్ పరమహంస, సహ నిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జీటీ ఆనంద్.

రెయిన్ బో చివరే.. ఒక వర్ణం చేరెలే

'నువ్వొస్తానంటే నేనొద్దంటానా', 'బొమ్మరిల్లు' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' అనే సినిమాతో సరికొత్తగా అలరించనున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ జి. క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాలో దివ్యాంశ కౌశిక్ కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 9న తెలుగు, తమిళ భాషల్లో భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.

ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సరికొత్త మేకోవర్‌తో కనిపిస్తున్న సిద్ధార్థ్ ఈ చిత్రంతో మరో భారీ విజయాన్ని అందుకోవడం ఖాయమనే అంచనాలున్నాయి. అలాగే ఈ సినిమా నుంచి విడుదలైన 'కయ్యాలే', 'పెదవులు వీడి మౌనం', 'ఊపిరే' పాటలు విశేష ఆదరణ పొందాయి. లేటెస్ట్‌గా ఈ చిత్రం నుంచి 'రెయిన్ బో' అనే పాట విడుదలైంది.


దివ్యాంశ కౌశిక్, సిద్ధార్థ్


'టక్కర్' నుంచి 'రెయిన్ బో' అనే నాలుగో పాటను శుక్రవారం రిలీజ్ చేసింది చిత్ర బృందం. ఈ చిత్రానికి నివాస్ కె ప్రసన్న సంగీతం అందించగా, కృష్ణకాంత్ అన్ని పాటలకు సాహిత్యం అందించారు. 'కయ్యాలే' ఫుల్ వీడియో సాంగ్‌ని విడుదల చేసి సరికొత్త ట్రెండ్‌కి శ్రీకారం చుట్టిన మేకర్స్, 'రెయిన్ బో' సాంగ్‌ని కూడా ఫుల్ వీడియో విడుదల చేసి ఆ ట్రెండ్‌ని కొనసాగించారు. నాయకానాయికలు కారులో వెళ్తూ, దారిలో కలిసిన వారితో సరదాగా గడుపుతున్నట్లుగా పాట చిత్రీకరణ సాగింది. నివాస్ కె ప్రసన్న మరోసారి తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేశారు. సంగీతానికి తగ్గట్లుగా సిద్దార్థ్ తన ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో ఆకట్టుకున్నారు. 'రెయిన్ బో చివరే ఒక వర్ణం చేరెలే' అంటూ కృష్ణకాంత్ పాటను ఎత్తుకోవడమే కొత్తగా ఎత్తుకున్నారు. ఆయన సాహిత్యం ఎప్పటిలాగే కట్టిపడేసేలా ఉంది. సంగీతానికి, సాహిత్యానికి తగ్గట్లుగా బెన్నీ దయాల్, వృష బాబు ఎంతో ఉత్సాహంగా పాటను ఆలపించారు. మొత్తానికి 'టక్కర్' నుంచి విడుదలవుతున్న ప్రతి పాట ఎంతగానో ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలను పెంచేస్తున్నాయి అని చిత్ర బృందం తెలిపింది. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకుని, ఘన విజయం సాధిస్తుందని మేకర్స్ ఎంతో నమ్మకంగా ఉన్నారు.

అభిమన్యు సింగ్, యోగి బాబు, మునీశ్ కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: వాంచినాథన్ మురుగేశన్, ఎడిటర్: జీఏ గౌతమ్, ఆర్ట్ డైరెక్టర్: ఉదయ కుమార్ కె, స్టంట్స్ కొరియోగ్రఫీ: దినేష్ కాశి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మయాంక్.

నవచిత్రం

ఆదిపురుష్ రిలీజ్‌కి రెడీ


ప్రభాస్, కృతి సనన్ సీతా రాములుగా నటిస్తున్న చిత్రం 'ఆదిపురుష్'. ఈ నెల16న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. రిలీజ్ తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్ కార్యక్రమాలను విస్తృతం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం ఈ సినిమా నుంచి ఒక కొత్త పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఎంతో కోపంగా, చేతిలో గధ పట్టుకొని కనిపిస్తున్న హనుమంతుడి పోస్టర్ అందర్నీ అలరిస్తోంది. అలాగే చూడగానే ఒళ్ళు గగుర్పొడిచే ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను టీ సిరీస్, యూ వీ క్రియేషన్స్ నిర్మిస్తుండగా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తుంది.


సన్నీసింగ్

ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఈనెల 6వ తేదీన తిరుపతిలో ఘనంగా నిర్వహించనున్నారు.

సైఫ్ అలీఖాన్, సన్నీ సింగ్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. పాన్ ఇండియా సినిమాగా వస్తున్న ఈ సినిమా విడుదల కోసం భారీగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చిత్రానికి ఎడిటర్ : అపూర్వ మోతీవాలే సాహై, ఆశిష్ మాత్రే, డివోపి : కార్తీక్ పల్నాని, సాహిత్యం : రామ జోగయ్య శాస్త్రి, సంగీతం : సచేత్-పరంపర , నిర్మాతలు : టి సిరీస్ భూషణ్ కుమార్, క్రిష్ణకుమార్, ఓమ్ రౌత్, ప్రసాద్ సుతారియా, రెట్రోఫిల్స్ రాజేష్ నాయర్, వంశీ, ప్రమోద్, సమర్పకులు : పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ టీజీ విశ్వ ప్రసాద్.

ఓ సామాన్యుడి సంతకం


విరాట్ కర్ణ

శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో ద్వారకా క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి ఓ సినిమాని నిర్మిస్తున్నారు. విరాట్ కర్ణను హీరోగా పరిచయం చేస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్‌ని మేకర్స్ శుక్రవారం ప్రకటించారు.

ఈ సినిమా కోసం పవర్ ఫుల్, మాస్-అప్పీలింగ్ టైటిల్ 'పెద కాపు-1'ని దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల లాక్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విరాట్ కర్ణని ఇంటెన్స్, రగ్గడ్‌గా ప్రెజెంట్ చేశారు. భారీ జనసమూహంలో విజయానికి సంకేతంగా అభివాదం చేస్తూ కనిపించారు కర్ణ. 'ఓ సామాన్యుడి సంతకం' అనేది సినిమా ట్యాగ్‌లైన్. ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. మిర్యాల సత్యనారాయణ రెడ్డి సమర్పిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. సరికొత్త కాన్సెప్ట్‌తో భిన్న కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ సినిమా అందరినీ కచ్చితంగా మెప్పిస్తుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. ఈ చిత్రానికి సంగీతం - మిక్కీ జె మేయర్, డీవోపీ - చోటా కె నాయుడు, ఎడిటర్ - మార్తాండ్ కె వెంకటేష్, ఫైట్స్: పీటర్ హెయిన్స్, కొరియోగ్రాఫర్ - రాజు సుందరం.

నయా క్రైమ్ థ్రిల్లర్

బిఎన్‌కె ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ప్రొడక్షన్ నెం1గా రూపుదిద్దుకుంటున్న చిత్రం గురువారం ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. మనోజ్ ఎల్లుమహంతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంతో ప్రదీప్ విరాజ్ హీరోగా పరిచయం అవుతుండగా, ఆయన సరసన దివ్య ఖుష్వా హీరోయిన్‌గా నటించనుంది. లవ్ అండ్ క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రాన్ని బిఎన్‌కె (బంగారు నవీన్ కుమార్) భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఈ చిత్ర ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా క్లాప్ కొట్టగా, దర్శకుడు వి.సముద్ర కెమెరా స్విచ్చాన్ చేశారు. వ్యాపాం 'వేత్త రామ్ ఎర్రమ్ స్క్రిప్ట్‌ని చిత్ర యూనిట్‌కు అందించారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న ఈ చిత్రం గురించి నిర్మాత బిఎన్‌కె మాట్లాడుతూ,' దర్శకుడు మనోజ్ చెప్పిన మంచి కథతో ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఆయన కథ చెప్పిన విధానం ఎంతగానో నచ్చింది. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి. అందుకే బడ్జెట్ విషయంలో రాజీ పడకుండా నిర్మించనున్నాం. మంచి క్యాస్ట్ అండ్ క్రూని దర్శకుడు సెలక్ట్ చేస్తున్నారు. మా బ్యానర్ నుంచి వస్తున్న ఈ మొట్టమొదటి చిత్రం ఘన విజయం సాధిస్తుందని నమ్ముతున్నాం' అని అన్నారు.


ప్రదీప్ విరాజ్, దివ్య ఖుష్వా

'క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో ప్రతీ సీన్ ఉత్కంఠతను కలిగించేలా ఈ సినిమా ఉంటుంది. నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత బిఎన్‌కెకి ధన్యవాదాలు. ఆయన నమ్మకాన్ని ఖచ్చితంగా నిలబెట్టుకుంటాను. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తాం' అని దర్శకుడు మనోజ్ తెలిపారు.

ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: పంకజ్ తట్టోడ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ప్రసన్న ఆంజనేయులు, స్టోరీ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: మనోజ్ ఎల్లుమహంతి.

వెడ్డింగ్ డైరీస్

'సుందరి' ఫేమ్ అర్జున్ అంబటి, 'బుజ్జి ఇలా రా' ఫేమ్ చాందిని తమిళరసన్ జంటగా నటిస్తున్న చిత్రం 'వెడ్డింగ్ డైరీస్'. రీసెట్ అండ్ రీస్టార్ట్ అనే డిఫరెంట్ ట్యాగ్‌లైన్‌తో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురా బోతున్నారు. పెళ్లి తర్వాత ప్రేమ తగ్గిపోతుందా..? అనే కాన్సెప్ట్ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. డాక్టర్ మిద్దె విజయవా జీసమర్పిస్తున్న ఈ చిత్రంలో చమ్మక్ చంద్ర, జయలలిత, మేక రామకృష్ణ, రవితేజ పైల్ల నటిసు_న్నారు. అతి త్వరలో ఈ సినిమాకుసంబంధి ంచిన మ రిన్ని వివరాలు ప్రకటించ నున్నారు.



Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.